ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

29-2-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 29 పేజీలు: 10+4 వెల: 6.50


అమెరికన్లు ఇష్టపడే మహిళ మిచెల్ ఒబామా 5లో

రష్యాకు ఉత్తర కొరియా ఆయుధాలు



## పెళ్లి ప్రతిపాదన కార్యరూపం దాల్చకపోవడం మోసంకాదు: సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 28:** పెళ్లి ప్రతిపాదన మొదలై.. అది కార్యరూపం దాల్చకపోవడానికి అనేక కారణాలుండవచ్చని సుప్రీం కోర్టు పేర్కొంది. ఓ పెళ్లి ప్రతిపాదనకు సంబంధించి కర్ణాటకు చెందిన వ్యక్తిపై నమోదైన చీటింగ్ కేసును భారత సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. వివాహ ప్రతిపాదన మొదలై అది కార్యరూపం దాల్చక పోవడడానికి అనేక కారణాలు ఉండొచ్చని అభిప్రాయపడింది. చీటింగ్ కింద నేరం రుజువు చేయాలంటే .. మోసం చేయాలనే ఉద్దేశం మొదటి నుంచీ ఉండాలనే విషయాన్ని ఉన్నత న్యాయస్థానం పదే పదే చెబుతోందని గుర్తు చేసింది.తనను పెళ్లి చేసుకోకుండా రాజు కృష్ణ షెద్బాల్కర్ అనే వ్యక్తి మోసం చేశాడని పేర్కొంటూ కర్ణాటకకు చెందిన మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివాహం నిశ్చయం అయినాక తామిద్దరం ఫోన్‌లో మాట్లాడుకున్నామని, కల్యాణ మంటపం కోసం 75 వేలు అడ్వాన్సుగా ఇచ్చారని..చివరకు రాజు మరో అమ్మాయిని వివాహం చేసుకున్నట్లు తెలిసిందని వెల్లడించింది. రాజుతో సహా ఆయన సోదరు, తల్లి మోసం చేశారని ఫిర్యాదులో పేర్కొంది. సెక్షన్ 417 కింద నమోదైన ఈ కేసును విచారించిన కర్ణాటక హైకోర్టు కేవలం రాజును దోషిగా తేల్చింది.వివాహ వేదికను బుక్ చేయాలని మహిళా తండ్రిని ప్రేరేపించినట్లు ప్రాథమికంగా తెలుస్తోందని పేర్కొంటూ తీర్పు వెలువరించింది.హైకోర్టు తీర్పును సవాలుచేస్తూ రాజు కృష్ణ 2021లో సుప్రీం కోర్టును ఆశ్రయించాడు. విచారించిన జస్టిస్ సుధాన్షు ధులియా,జస్టిస్ ప్రసన్న బీ వరాలేతో కూడిన సుప్రీంధర్మాసనం ..గతంలో హైకోర్టు నిర్ణయాన్ని తోసిపుచ్చింది. ఒక నిర్దిష్ట సందర్భంలో మోసం ఉండవచ్చని.. ఇటువంటి కేసుల్లో నేరాన్ని నిరూపించడానికి విశ్వసనీయ సాక్ష్యాలు ఉండాలని పేర్కొంది. ఈ కేసులో మహిళ మోసం చేసే ఉద్దేశం ఆ వ్యక్తికి ఉన్నట్లు కనిపించడం లేదని తెలిపింది.

# పెట్టుబడి సాయంతో రైతుకు స్వయం సమృద్ధి



బుధవారం రైతుభరోసా -పిఎం కిసాన్ పెట్టుబడి సాయం మొత్తానికి భారీ చెక్కు ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

### వైఎస్సార్ రైతు భరోసా- పిఎం కిసాన్ కింద ఒక్కోరైతుకు రూ.2000చొప్పున 53.58 లక్షల మంది ఖాతాల్లో రూ.1,078.36 కోట్లు జమ

### 10,78,615 మంది రైతులకు రూ.215,98 కోట్ల వైఎస్సార్ సున్నావడ్డీ రాయితీ సొమ్ము

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** రైతులు అన్ని విధాలు పరిపుష్టంగా ఉన్నప్పుడే ఆ రాష్ట్రం ఆర్థికంగా శక్తివంతమవుతుందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు.రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్నారు.వరుసగా ఐదో ఏడాది రైతు భరోసా అందిస్తున్నామన్నారు.మన ప్రభుత్వం వేసిన ప్రతి అడుగు కుడా రైతులు,వ్యవసాయ కూలీలు, కౌలురైతులు బాగుండాలని వేసామన్నారు.క్రమం తప్పకుండా వైఎస్సార్ రైతు భరోసా,ప్రధానమంత్రి కిసాన్ కార్యక్రమం కింద అందించామన్నారు.రాష్ట్రంలో దాదాపు 50శాతం లోపు రైతన్నలకు భూమి అర హెక్టారులోపలే,హెకార్డు లోపల ఉన్న రైతులు 70శాతం ఉన్నారన్నారు.ఈ పెట్టుబడి సహాయం వారికి ఎంతో మేలు చేసింది. వంద శాతం రైతులకు 80శాతం ఖర్చు రైతు భరోసా కవర్ అయ్యింది.

రైతుల పక్షపాత ప్రభుత్వం మనదన్నారు. దీనికి తాను గర్వపడుతున్నానన్నారు.సున్నా వడ్డీ కింద కుడా రూ.215.98 కోట్లు విడుదల చేస్తున్నామన్నారు.రుణాలు తీసుకుని క్రమం తప్పకుండా కట్టే రైతులకు మేలు చేస్తున్నామన్నారు.ఇప్పటి వరకు 84.66లక్షల మంది రైతన్నలకు ఇప్పటి వరకు అందించిన వడ్డీ రాయితీ రూ.2,050 కోట్లు అందించామన్నారు..వరుసగా ఐదోవ ఏడాది.ఈ సంవత్సరం మూడో విడుతగా వైఎస్సార్ రైతు భరోసా-పిఎం కిసాన్ కింద ఒక్కోరైతుకు రూ.2000 చొప్పున 53.58 లక్షల మంది రైతన్నల ఖాతాల్లో రూ.1,078.36 కోట్లు, రబీ 2021-22, ఖరీఫ్ 2022లొ రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించిన 10,78,615 మంది రైతన్నలకు రూ.215,98 కొట్ల వడ్డీ రాయితీ సొమ్ము బటన్ నొక్కి వారి ఖాతాల్లో నేరుగా బుధవారం సీఎం జగన్ తన మజిలీ కార్యాలయం నుంచి కంప్యూటర్ బటన్ నొక్కి నేరుగా జమచేసారు. ఇందుకు సంబంధించిన భారీ నకలు చెక్కులను ఆవిష్కరించారు.

బిసి,మైనార్టీ కౌలు రైతులు,ఆర్వోఎఫ్ఆర్వో(అటవీ) దేవదాయ భూములు సాగుచేసుకుంటున్న రైతున్నలకు కుడా వైఎస్సార్ రైతు భరోసా కింద ఏటా రూ.13,500ల రైతుభరోసా సాయం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మనదేనన్నారు. ఇప్పుడు అందిస్తున్న సాయం రూ.1,078,36 కోట్లుతో కలిపి ఈ 57 నెలల్లో రైతన్నలకు అందించిన మొత్తంలో కేవలం వైఎస్సార్ పిఎం కిసాన్ సాయంగా మాత్రమే రూ.34,288 కోట్లు అందిస్తామన్నారు.2014-15 నుండి 2018-19 వరకు పెండింగ్ పెట్టిన బకాయిలతో సహా నేడు అందిస్తున్న రూ.215.98కోట్లుతో కలిపి ఈ నెల 57 నెలల్లో వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు కింద 84.66లక్షల మంది రైతన్నలకు అందించిన వడ్డీ రాయితీ రూ.2,050.53 >>2



### తమిళనాడు తీరం నుంచి ఇస్రో రాకెట్ ప్రయోగం

# సక్సెస్

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ తొలి మినీ రాకెట్‌ను ఎగురవేసి ఆరు దశాబ్దాలు దాటింది. మళ్లీ మరో సరికొత్త రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి బుధవారం ఆర్‌హెచ్ 200 రాకెట్‌ను శాస్త్రవేత్తలు విజయవంతంగా ఎగురవేశారు. ప్రధాని నరేంద్రమోడీ దక్షిణావనిపై పార్లమెంటు ఎన్నికల ముందు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఎన్నో ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు ప్రారంభిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం తమిళనాడులోని తూత్తుకుడి జిల్లా కులశేఖరపట్టణంలో శ్రీహరికోటకు ప్రత్యామ్నాయంగా లాంచ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించారు. వర్చువల్ విధానంతో కులశేఖర పట్టణం రాకెట్ ప్రయోగ కేంద్రానికి శంకుస్థాపన చేసిన ప్రధానమంత్రి తమిళనాడుకు తాము ఇస్తున్న ప్రత్యేకగౌరవాన్ని ప్రస్తావించారు. మంగళవారం ఆయన ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి జిల్లా శ్రీహరికోటలో నిర్మితమైన పిఎస్ఎల్‌వి ఇంటిగ్రేషన్ ఫెసిలిటి భవనాన్ని, తమిళనాడుకు చెందిన మహేంద్రగిరిలో, కేరళకు చెందిన తిరువనంతపురంలో రెండు భారీ ప్రాజెక్టులు ప్రారంభించారు.

బుధవారం కులశేఖరపట్టణంలో రాకెట్ ప్రయోగ కేంద్రం ఏర్పాటుకు నిదర్శ >>2



ప్రధాని మోడీకి జ్ఞాపికను బహూకరిస్తున్న ఇస్రో చైర్మన్ సోమనాథ్

# వచ్చే ఎన్నికల్లో విజయం మాదే



తాడేపల్లిగూడెంలో బుధవారం టిడిపి, జనసేనల ఉమ్మడి జెండా బహిరంగసభలో పాల్గొన్న ఇరుపార్టీల నేతలు

### టిడిపి-జనసేన విన్నింగ్ టీం, వైఎస్సార్సీది చీటింగ్ టీం

### తాడేపల్లి గూడెంలో జెండా ఉమ్మడి సభలో చంద్రబాబు, పవన్ వెల్లడి

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం- జనసేన కూటమి విజయాన్ని ఆపడం ఎవ్వరి తరం కాదని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.కూటమిలో జనసేన ఎక్కువ, తెలుగుదేశం తక్కువ అనే తేడా లేదన్నార. జెండా పేరిట తెలుగుదేశం పార్టీ-జనసేన ఉమ్మడి ఎన్నికల ప్రచార సభలో చంద్రబాబు ఉద్వేగంగా మాట్లాడారు. తెలుగుదేశం.జనసేన దెబ్బకు ఫ్యాన్ ముక్కలైపోవాలి, పొత్తు గెలవాలన్నారు. రాష్ట్రం నిలబడాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ఇక అన్‌స్టాపబుల్, రాష్ట్రంలో విధ్వంసానికి ఫుల్‌స్టాప్ పడుతుందన్నారు. జనసేనత తెలుగుదేశం పార్టీది విన్నింగ్ టీమ్ వైకాంగ్రెస్‌ది చీటింగ్ టీమ్ అన్నారు.తెలుగుదేశం పార్టీ అగ్నికి వాయువులా పవన్ తోడయ్యారన్నారు.ఈ సభ చూసాక, మా గెలుపు ఎవరు >>2



బుధవారం విజయవాడలో మీడియాతో షర్మిల

### ఎపికి ప్రత్యేక హోదాపై తిరుపతిలో డిక్లరేషన్

### పిసిసి చీఫ్ షర్మిల

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో మార్చి1 జరగనున్న బహిరంగ సభ ద్వారా ఎపికి ప్రత్యేక హోదాపై డిక్లరేషన్ ఇస్తామని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు.అధికార వైఎస్సార్సీ ప్రత్యేక హోదాపై మాటలు మాత్రమే చెప్పిందన్నారు.విజయవాడలో కాంగ్రెస్ రాష్ట్ర కార్యాలయం ఆంధ్రరత్న భవనంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎపిని హార్డ్ వేర్ హబ్‌గా మారుస్తామని, చమురు రిఫైనరీలు ఇస్తా >>2

### ఆత్మ గౌరవంకోసమే

# పార్టీని వీడుతున్నా

### ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాస రెడ్డి



బుధవారం మీడియాతో మాట్లాడుతున్న మాగుంట

**ప్రభాతవార్త ప్రతినిధి, ఒంగోలు:** మాగుంట కుటుంబం 33సంవత్సరాలుగా ఒంగోలులో రాజకీయం చేస్తుందని, 1991లో కీ.శే మాగుంట సుబ్బరామిరెడ్డితో ప్రారంభమై ఆయన మరణానంతరం మాగుంట పార్వతమ్మ, తరువాత తాను ఎంపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నామని మొత్తం 8 సార్లు పార్లమెంట్ సభ్యులుగా, రెండు సార్లు ఎమ్మెల్యేలుగా, ఒకసారి ఎమ్మెల్సీగా మొత్తం 11 పర్యాయాలు పోటీ చేశామన్నారు.

బుధవారం ఒంగోలు రామ్‌నగర్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన భావోద్వేకంగా మాట్లాడారు. మాకు రాజకీయ జన్మనిచ్చింది ప్రకాశం జిల్లా అని, మాకున్న నివాసాల్లో ఒంగోలులో నివాసమే అత్యంత ముఖ్యమైందని మాగుంట చెప్పారు. మాగుంట సుబ్బరామిరెడ్డి నేర్పించిన అడుగుజాడల్లో తాము నడుస్తున్నామని అన్నారు. మాగుంట కుటుంబం అంటే ఒక బ్రాండ్ అని, ఆ >>2






తమిళనాడు తూత్తుకుడిలో బుధవారం గ్రీన్ హైడ్రోజన్ హబ్ ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న ప్రధాని మోడీ

# విజయం మాదే

>> ఆపరేషన్నారు. వచ్చే ఎన్నికలు రాష్ట్రానికి ఎంతో కీలకం, వైకాంగ్రెస్ దొంగలపై తెలుగుదేశం- జనసేన పోరాడనున్నారు. రాష్ట్రం పునర్నిర్మాణం కోసం ప్రజలు మాతో చేతులు కలపాలి. 2029 విజన్ డాక్యుమెంట్ తయారు చేశాం. హైదరాబాద్‌ను కంటే మిన్నగా రాజధాని ఉండాలని, అమరావతికి రూపకల్పన చేసామన్నారు. పోలవరం ద్వారా ప్రతి ఎకరాకు నీళ్లిచ్చే సంకల్పంతో ముందుకు వెళ్లామన్నారు. రాష్ట్రంలో ఇప్పుడు సైకో పాలన ఉందన్నారు. ఏ సిఎం అయినా అభివృద్ధి పనుతో పాలన సాగిస్తారు. ఈ సిఎం సంక్షేమంటూ, మాస్తే అది కన్పించదు.. జగన్ సిఎం అయ్యాక అరాచకాలతో పాలన సాగిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యాన్ని జగన్ అపహాస్యం చేశారు. వైకాంగ్రెస్ వేధింపులు తట్టుకోలేక క్రికెటర్ హనుమ విహారి పారిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. సొంత చెల్లి మరో పార్టీలో చేరితే సోషల్ మీడియాలో వేధించారు. జగన్ మానసిక స్థితికి ఈ ఘటనలే నిదర్శనం అన్నారు. అందుకే వైకాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించి సైకో నుంచి రాష్ట్రానికి విముక్తి కలిగించాలి. జగన్ 25 ఎంపీను ఇస్తే ప్రత్యేక హోదా తెస్తామన్నారు. కుప్పం ప్రాంతానికి నీళ్ల పేరిట జగన్ నాటకాలు వేశారు. వచ్చే ఎన్నికల్లో కుప్పంలో లక్ష ఓట్లు మెజార్టీ వస్తుంది. జగన్‌ది అట్టర్ ఫ్లాప్ సినిమా. అలాంటి సినిమాకు సీక్వెల్ ఉంటుందా? జనసేన- టిడిపిది విన్నింగ్ టీమ్, ఫైనల్ పులివెందుల అన్నది తమ నినాదం అన్నారు. జగన్ ప్రభుత్వానికి కాలం చెల్లిందన్నారు.

**అన్ని వర్గాలను జగన్ మోసం చేశాడు**

జెండా సభలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ పర్వతం ఎవ్వరికి వంగి సలాం చేయదు. గొంతు ఎత్తితే ఏ దేశపు జెండాకు ఉన్నంత పొగరు ఉంటుంది. మన విజయానికి స్ఫూర్తి జెండా అందుకే జెండా పేరుతో సభను ఏర్పాటు చేసామన్నారు. పొత్తులో భాగంగా 24 అసెంబ్లీ సీట్లు తీసుకున్నాను. ఇన్ని సీట్లేనా అని అవతలి పక్షం విమర్శించింది. జగన్‌ను అధఃపాతానికి తొక్కపోతే నా పేరు పవన్ కాదన్నారు. కార్యకర్తలారా వ్యూహం నాకు వదిలండి, నన్ను నమ్మండి మంత్రం కూడా 24 అక్షరాలే, అంకెల్లో సీట్లు లెక్కపెట్టవద్దని విమర్శకులకు చెప్పండి. ఒక్కో ఇటుక పేర్చి ఇల్లు కడుతున్నా, కోట కడదాం. జగన్ తాడేపల్లి కోట బద్దలు కొడదాం సలహాలు ఇచ్చే వాళ్లు అక్కర్లేదు, యుద్ధం చేసే వాళ్లు కావాలి. ఎపి రోడ్లపై వెళ్లాలంటే రోజులు గడిపోయే పరిస్థితి. ఐదుగురు రెడ్ల కోసం 5 కోట్ల ప్రజలు తిప్పలు పడుతున్నారని ఆరోపించారు. మనందరికైనా సిద్ధం, ఇక యుద్ధం మొదలైంది. జగన్ నువ్వు ఎన్నో దెబ్బతున్నావ్, ఇక నీకు చివరి రోజులొచ్చాయన్నారు. ఈ సభా వేదికగా యుద్ధానికి శంఖారావం పూరిస్తున్నా నన్నారు. తనకు ఓట్లు వేయకపోతే తనకేమీ నష్టం లేదన్నారు. అత్యంత గంభీర్యంగా పవన్ మాట్లాడుతూ నా మీద అనేక విమర్శలు చేస్తున్నారు. నేను బాధితులకు అండగా నిలవడానికి వచ్చాను. గత ఎన్నికల్లో అభిమానులు రెండు చోట్ల ఓడించారు. నేను అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడుతున్నాను. ఓటమి వెనుదిరిగే వాడిని కానన్నారు. అనుకున్నది సాధిస్తానన్నారు. జగన్ అక్రమాలతో బలియవుతున్న కక్షిగా ఎదుగుతా. అతన్ని అదుర్కోవాలన్న పొత్తు అవసరమన్నారు. జగన్ విముక్త ఆంధ్రప్రదేశ్ కావాలంటే టిడిపి, జనసేన పొత్తు అవసరమన్నారు. జగన్ సంక్షేమం పేరుతో వంచిస్తున్నారన్నారు. అతనిది ప్రచారం మాత్రమేనన్నారు. ఓట్లు కోసం కులాలను రెచ్చగొట్టే స్థితికి జగన్ దిగజారడన్నారు. జగన్ పతనానికి ఈ తాడేపల్లిగూడెం జెండా కార్యక్రమానికి వచ్చిన జనం నిదర్శనమన్నారు. వీర మహిళలు అవసరమైతే కత్తులు పట్టుకోవాలన్నారు. జగన్ సమూహం అతను ఎన్ని తప్పులు చేసినా అతన్ని క్షమిస్తుందన్నారు. అతనితో కలిసి ముందుకు సాగుతు న్నారు. నా సమూహం నా నిర్ణయాన్ని గౌరవించి ముందుకు సాగాలన్నారు. జగన్ తను ఎప్పుడు నలుగురు పెళ్లాలంటూ ఉంటాడన్నారు. నా నాలుగో పెళ్లాం జగన్‌నేనేమో అన్నారు. జనసేన నేతలు బొలిశెట్టి శ్రీనివాస్, నాదెండ్ల మనోహర్, వలవల బాబ్జీ, కొత్తపల్లి సుబ్బారాయుడు, కొవ్వలి రామకృష్ణ టిడిపి నేతలు అచ్చెన్నాయుడు, నందమూరి బాలకృష్ణ, నిమ్మల రామానాయుడు సభలో పాల్గొన్నారు.



బుధవారం తాడేపల్లిగూడెంలో జరిగిన జెండా సభలో దేశం, జనసేన జెండాలను ప్రదర్శిస్తున్న బాబు, పవన్

# రైతుకు స్వయం సమృద్ధి

>> కోట్లు అని సిఎం జగన్ తెలిపారు. పర్యావరణ పద్ధతుల్లో చిక్కుకొని అన్నదాతలను అప్పుల ఊబిలో పడిపోకుండా వారికి అండగా నిలుస్తూ, ఈ- క్రాప్ డేటా ఆధారంగా రూ.లక్ష లోపు పంట రుణాలు తీసుకుని ఏడాది లోపు సమయానికి తిరిగి చెల్లించిన రైతులకు సున్నావడ్డీ పంట రుణాల పథకం కింద వడ్డీ రాయితీని ప్రభుత్వం అందిస్తోం దన్నారు. మొత్తంగా వివిధ పథకాలు కింద రైతు తమ ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.1,84,567 కోట్లు అందించిందని వివరించారు. వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, అగ్రిమిషన్ వైస్ ఛైర్మన్ విజయ్ నాగిరెడ్డి, వ్యవసాయశాఖ సలహాదారులు ఐ.తిరుపాల్‌రెడ్డి, ఉద్యానవనశాఖ సలహాదారు పి.శివప్రసాద్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, వ్యవసాయశాఖ స్పెషల్ కమిషనర్ సి.హరికిరణ్, ఉద్యానవన శాఖ కమిషనర్ డాక్టర్ ఎస్ఎస్ శ్రీధర్ ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డిక్లరేషన్

>> మని మోడీ చెప్పారు. వాటిలో ఒక్క మాటా నిలబెట్టుకోలేదు. పదేళ్లుగా ఏపి ప్రజలను భారతీయ జనతా పార్టీ మోసం చేసింది, ప్రత్యేక హోదా వచ్చిన రాష్ట్రాలకు పరిశ్రమలు వస్తాయి, తద్వారా ఉద్యోగాలు వస్తాయి. మరి ఎపికి ఏం వచ్చాయి? కనీసం 10 పరిశ్రమలు కుడా రాలేదు. ఉద్యోగాలు దొరక్క యువత పొరుగు రాష్ట్రాలకు వస్తున్నారు. మెగా డీఎస్సీ అని దగా చేశారు. జాబ్ క్యాలెండర్ అని జగన్ అన్నారు. యువతను మోసం చేశారు. ప్రత్యేక హోదా పేరు చెప్పి ఓట్లు దండుకున్నారే తప్ప, ఎవరూ పోరాటం చేయలేదు. ప్రత్యేక హోదా పోలవరం, రాజధాని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలిపివేత వంటి నిర్ణయాలు అమలు కావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని షర్మిల అన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపడుతుందన్నారు.

# అక్రమ మైనింగ్‌పై నివేదిక ఇవ్వాలి: ఎపి హైకోర్టు

**విజయవాడ, ఫిబ్రవరి28, ప్రభాతవార్తప్రతినిధి:** గుంటూరు జిల్లాలోని వీరంకినాయుడు పాలెంలో అక్రమ మైనింగ్‌పై ఎం ప్రభుదాస్ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై బుధవార హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. మైనింగ్‌కు ఇక్కడ రెండెకరాలకే అనుమతి తీసుకున్నారని పిటిషన్‌లో అభియోగించారు. 60 ఎకరాలకు ఫెన్సింగ్ వేసి అక్రమ మైనింగ్ చేస్తున్నారని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకుని వెళ్లారు. డీకే పట్టా భూముల్లో మైనింగ్ ఎలా చేస్తారని, ఫిర్యాదులు వస్తున్నా ఎందుకు పట్టించుకోవట్లేదని ధర్మాసనం ప్రశ్నించింది. రెండు వారాల్లో స్టేటస్ రిపోర్టు ఇవ్వాలని గనులశాఖను ఆదేశించింది. మైనింగ్ శాఖ ఇచ్చే నివేదికలో తేడాలు ఉండొద్దని, అదే జరిగిత స్థానిక న్యాయాధికారితో విచారణ జరిపిస్తామని హెచ్చరించింది. అవసరమైతే గనుల శాఖ ముఖ్యకార్యదర్శి, జిల్లా అధికారిని కోర్టుకు పిలుస్తామని తెలిపింది. తప్పని తేలితే అధికా రులు బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది.

**రుషికొండ తవ్వకాలపై విచారణ వాయిదా**

విశాఖపట్టణంలోని రుషికొండపై అక్రమ తవ్వకాలు, భవన నిర్మాణాలు, గ్రావెల్ తరలింపుపై ఉన్నత న్యాయస్థానంలో విచారణ జరిపింది. జనసేన కార్పోరేటర్ పీతల మూర్తి యాదవ్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ చేపట్టింది. కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదికపై తీసుకునే నిర్ణయాన్ని కోర్టుకు సమర్పించేందుకు కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక తీసుకునే నిర్ణయాన్ని కోర్టుకు సమర్పించేందుకు కేంద్ర ప్రభుత్వం తరపు న్యాయవాది రెండు వారాల సమయంలో కోరారు. ఇప్పటికే పిటిషనర్ ఎన్జీటీకి వెళ్లగా డిస్మిస్ చేసారని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

**సీఆర్‌జెడ్‌లో నిర్మాణాలపై విచారణ**

భీమిలి కోస్టల్ రెగులేషన్ జోన్‌లో నిర్మాణాలపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. సీఆర్‌జెడ్‌లో అక్రమ నిర్మాణాలు చేపట్టారంటూ జనసేన కార్పోరేటర్ మూర్తి యాదవ్ దాఖలు చేసిన పిల్‌పై హైకోర్టు విచారణ చేసింది. బీచ్ వద్ద శాశ్వత నిర్మాణాలు చేపడుతున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు, విచారణ జరిపిన న్యాయస్థానం సీఆర్‌జెడ్‌లో నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని నిర్మాణ స్థలంలో ఉన్న యంత్రాలను సీజ్ చేయాలని సూచించింది. తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించింది.

### మార్చి 4,5 తేదీల్లో తెలంగాణలో

# ప్రధాని మోడి పర్యటన

**హైదరాబాద్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వచ్చే నెలలో ప్రధానమంత్రి నరేంద్రమోడి రెండు రోజులపాటు పర్యటించనున్నారు. దీనికి సంబంధించిన షెడ్యూల్ ఖరారు అయింది. మార్చి 4, 5 తేదీలలో పర్యటించనున్నారు. ఆదిలాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో పర్యటనలకు షెడ్యూలు ఖరారు అయింది. మార్చి 4వ తేదిన ఆదిలాబాద్ జిల్లాలో ప్రధాని పర్యటించనున్నారు. ఆదిలాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు అదే రోజున బహిరంగ సభలో పాల్గొననున్నారు. మార్చి 5వ తేదిన సంగారెడ్డి జిల్లాలో పర్యటించిన పలు అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేసి బహిరంగ సభలో పాల్గొననున్నారు.

# డ్రెడ్జింగ్ బోట్లతో ఇసుక అక్రమ తవ్వకాలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** ఉభయ గోదావరి జిల్లాలను సస్యశ్యామలం చేస్తున్న వరదాయిని కాటన్ బ్యారేజీ ప్రమాదంలో పడింది. బ్యారేజీకి అతి సమీపంలో ఇసుక దోపిడీ జరుగుతుంది. ఇసుక దోపిడీని అరికట్టాల్సిన ఇరిగేషన్ శాఖ అధికారులు, మైన్స్ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, సెబ్ లా అండ్ ఆర్డర్ పోలీసులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో ఇసుక దోపిడీదారులు రెచ్చిపోతున్నారు. ధవళేశ్వరం కాటన్ బ్యారేజీకి సమీపంలో ఉన్న గాయత్రి ర్యాంపులో డ్రెడ్జింగ్ బోట్లుతో ఇసుక తవ్వకాలు ఎధేచ్ఛగా సాగుతున్నాయి. రాత్రి పగలు అన్నది తేడా లేకుండా వందలాది డ్రెడ్జింగ్ బోట్లుతో తవ్వకాలు నిర్వహిస్తున్నారు. దీనితో మూడు వేల మంది బోటు కార్మికులు రోడ్ల పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. గాయత్రి ర్యాంపు వద్ద బోట్ కార్మికులు డ్రెడ్జింగ్ బోట్లుతో తవ్వకాలు నిలుపు వేయాలని కోరుతూ ఆందోళన నిర్వహించారు. ఆనకట్టకు మూడు కిలోమీటర్లు దూరం వరకు ఇసుక తవ్వకాలు నిర్వహించకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ నిబంధనలు తుంగలో తొక్కి ఇసుక తవ్వకాలు బ్యారేజీకి అతి సమీపంలో నిర్వహించడం వలన కాటన్ బ్యారేజీ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో వరదలు వస్తే బ్యారేజీ కొట్టుకుపోయే ప్రమాదం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి అధికారులు ఇసుక తవ్వకాలు నిలిపివేయాలని కోరుతున్నారు.

# పార్టీని వీడుతున్నా

>> బ్రాండ్‌ని తాము కాపాడుకుంటూ వస్తున్నామని, మాగుంట కుటుంబం కోరుకునేది కేవలం గౌరవం మాత్రమేనని, మాకు ఇగోలు లేవన్నారు. ఆత్మగౌరవమే ముఖ్యమన్నారు. అందుకోసమే వైఎస్సార్సీ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. మా కుమారుడు మాగుంట రాఘవరెడ్డిని పోటీలో ఉంచాలని తమ కుటుంబ సభ్యులు మొత్తం నిర్ణయించామన్నారు. ప్రస్తుత పరిణామాలు చాలా బాధాకరంగా ఉన్నాయన్నారు. ఇది ఆత్మగౌరవానికి సంబందించిన విషయం అన్నారు. ప్రకాశం జిల్లా ప్రజలు మాగుంట కుటుంబాన్ని హక్కున చేర్చుకున్నారని, రాజకీయంగా సంపూర్ణ మద్దతు ఇస్తున్నారని, అది మాగుంట కుటుంబానికి ప్రజల్లో ఉన్న నమ్మకం, భరోసా అని మన మనోగతాన్ని వ్యక్తం చేశారు. మాగుంట కుటుంబం ఎంతో గానో రుణపడి ఉంటుందన్నారు. వ్యాపార, పారిశ్రామిక వేత్తల కుటుంబాలుగా ఉండి ఈ ప్రాంత ప్రజలకు తమ వంతు సేవలు అందించే ఆలోచనతో మాగుంట కుటుంబం క్రియాశీల రాజకీయాల్లోకి వచ్చిందని, అప్పటి నుంచి ప్రజలు తమ కుటుంబంగా భావించి మద్దతుగా నిలుస్తున్నారని, ప్రజల ఆశీర్వాదాలు మా కుటుంబానికి ఎల్లవేళలా శ్రీరామ రక్షగా ఉంటాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. రాజకీయంగానే కాదు, సాధారణంగా కూడా గౌరవప్రధానంగా ఆత్మగౌరవం కాపాడుకుంటూ రాజకీయ క్షేత్రంలో సేవలు అందిస్తున్నామని, అయితే అనివార్య పరిస్థితుల్లో మనోవేదనతో ఇంతకాలం తనకు సహాయ సహకారాలు అందించిన సిఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటి వరకు సహకరించిన ఎమ్మెల్యేలకు, వైఎస్సార్సీ నాయకులకు, కార్యకర్తలకు, పార్టీ నేతలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. త్వరలో తమ కుటుంబ సభ్యులు తమ సన్నిహితులు, అనుచరులతో కలిసి చర్చించి తమ కుటుంబ రాజకీయ భవిష్యత్తు గురించి నిర్ణయం తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఎంతో బాధతో పార్టీకి రాజీనామ చేస్తున్న, త్వరలో రాజకీయ భవితవ్యంపై నిర్ణయం, అన్ని విషయాలు త్వరలో వెల్లడిస్తానని మాగుంట పేర్కొన్నారు.

# రాకెట్ ప్రయోగం సక్సెస్

>> నంగా ఇస్రో శాస్త్రవేత్తలు అక్కడ ఆర్‌హెచ్ 200 రాకెట్‌ను ఎగురవేశారు. మధ్యాహ్నం సరిగ్గా 1.40 గంటలకు ఈ రాకెట్ నింగి వైపు దూసుకెళ్లింది. ఇదిలావుంటే ఇస్రో ఛైర్మన్‌గా కె.శివన్ ఉన్నప్పుడే భారత్‌లో కొత్త రాకెట్ ప్రయోగ కేంద్రం వైపు మొగ్గు చూపారు. తమిళనాడుకు చెందిన శివన్ ఆ రాష్ట్రంలోని సముద్ర తీరానికి దగ్గర ఉన్న కులశేఖరపట్టణాన్ని అనుకూలమైనదిగా భావించారు. అయితే అప్పట్లో భారీ ఎత్తున స్థలాన్ని ఇవ్వడానికి స్థానికులు అడ్డుచెప్పారు. ఆ తర్వాత ఎన్నో ప్రత్యామ్నాయాలు పరిశీలించినప్పటికీ కులశేఖర పట్టణం మాత్రమే రాకెట్ ప్రయోగ కేంద్రానికి అన్నివిధాలా శ్రేయస్కరమని కేంద్రప్రభుత్వం కూడా అనుమతినిచ్చింది. ఎట్టకేలకు అక్కడ ఏకంగా 2,292 ఎకరాలను సేకరించింది. సుమారు 985 కోట్లను కేటాయించింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఏక్ భారత్, శ్రేష్ట భారత్ నినాదంతో ప్రజల్లోకి వెళుతున్న నేపథ్యాన ఈ భారీ ప్రాజెక్టును ప్రారంభించారు. ఇస్రో ఛైర్మన్‌గా ఎస్.సోమనాథ్ ఇప్పటికే అప్రతిహత విజయాలు సాధించారు. జాబిల్లి దక్షిణ ధ్రువంపై చంద్రయాన్‌ను పంపించి ప్రపంచ రికార్డు సాధించారు. ఆదిత్య ఎల్1, ఎల్‌విఎం3, ఎస్ఎస్ఎల్‌వి వంటి ప్రయోగాలను తొలిసారి చేపట్టి విజయవంతం చేశారు. శ్రీహరికోట నుంచి ఇప్పటికి రెండు స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్స్‌ను ఇస్రో ప్రయోగించింది. అటువంటి రాకెట్లే కొత్త రాకెట్ ప్రయోగ కేంద్రంనుంచి వచ్చే ఏడాది ఎగురవచ్చని శాస్త్రవేత్తలు అంటున్నారు. కులశేఖర పట్టణంలో 2025కు ఉపగ్రహాలను మోసుకెళ్లే సామర్థ్యం కలిగిన తొలి రాకెట్ ప్రయోగం జరగనుంది. ఆ తర్వాత అవసరాలను బట్టి, అక్కడ జరిగే అభివృద్ధిని బట్టి భారీ రాకెట్లు, పెద్దపెద్ద ఉపగ్రహాలను సైతం అంతరిక్షంలోకి మోసుకెళ్లే అవకాశం ఉంది. కులశేఖరపట్టణం నుంచి రాకెట్ ప్రయోగం జరిగితే కొన్ని ఉపయోగాలు ఉంటాయని సీనియర్ శాస్త్రవేత్తలు అంటున్నారు. ఈ కారణం చేతనే ఏడేళ్లకు ముందు శివన్ ఈ ప్రాంతాన్ని ఎంపిక చేసినట్లు చెబుతున్నారు. శ్రీహరికోట నుంచి రాకెట్‌ను ప్రయోగించినప్పుడు అది శ్రీలంక దేశం ఆకాశ మార్గంపై వెళ్లాల్సి ఉంది. ఈ కారణంగా శ్రీలంకను తప్పించి మన రాకెట్లు అంతరిక్షంలోకి వెళుతున్నాయి. కులశేఖరపట్టణం అయితే శ్రీలంక అడ్డంకి కాదని, నేరుగా నిర్ణీత కక్ష్యకు దూసుకెళ్లవచ్చని శాస్త్రవేత్తల నమ్మకం. ఈ కారణంగా రాకెట్లలో ఉపయోగించే ఇంధనం ఖర్చు తక్కువ అవుతుంది. దీనికి తోడు తమిళనాడులోని మహేంద్రగిరిలో ద్రవ ఇంధనం, క్రయోజనిక్ ఇంజన్ల అభివృద్ధి ఉన్న కారణంగా అవి రాకెట్ ప్రయోగ కేంద్రానికి తొందరగా చేరుకునే అవకాశం ఉంది.

**ఆరంభంలోనే రాజకీయాలు**

తూత్తుకుడి జిల్లా కులశేఖరపట్టణంలో బుధవారం ఉదయం ఒకవైపు నూతన రాకెట్ ప్రయోగ కేంద్రం ప్రారంభమైతే, అదేరోజు రాజకీయ వివాదం చోటుచేసుకుంది. తమిళనాడులోని ఒక రాష్ట్రమంత్రి, డిఎంకె పార్టీ నాయకుడు తాను ఇచ్చిన ప్రకటనలలో మన దేశీయ రాకెట్లు కాకుండా చైనా దేశం తయారు చేసే రాకెట్‌ను ముద్రించడం వివాదానికి దారితీసింది. డిఎంకె మంత్రి తిరుఅనితా రాధాకృష్ణన్ ఇచ్చిన ఈ ప్రకటన చైనా పట్ల డిఎంకె నిబద్ధత కలిగి ఉందని, భారతదేశ సార్వభౌమాధికారాన్ని విస్మరించిందని భారతీయ జనతా పార్టీ నాయకులు ధ్వజమెత్తారు. ముఖ్యంగా ఆ పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు అన్నామలై రాష్ట్రప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ సైతం ఒకేసారి వర్చువల్ విధానం ద్వారా 30కి పైగా ప్రాజెక్టులు ప్రారంభిస్తూ ప్రత్యేకించి ఈ విషయాన్ని ప్రస్తావించారు. ఇది క్షమించరాని నేరంగా, తమిళనాడుకు తాము ఎంతో చేస్తుంటే ఇక్కడి ప్రభుత్వం చైనా అడుగులకు మొక్కడం ఏమిటని బిజెపి నాయకులు ప్రశ్నించారు.

**వారం - వర్జ్యం**

తేది : 29-02-2024, గురువారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళపక్షం
పంచమి ఉ.6.23, చిత్త ఉ.10.21
వ.సా.4.31-6.17, దు.ఉ.10.31-11.18
2) మ.3.13-4.00, శతభిష కార్తె
శుభసమయం ఉ.7.40-8.30
రాహుకాలం-ఉ.1.30-3.00 వరకు

**వార్తాఫలం**

**మేషం:** వ్యాపారాభివృద్ధికై మీరు చేసే ప్రయత్నాలు సానుకూల ఫలితాలనిస్తాయి.

**వృషభం:** వాస్తవికత ప్రామాణికగా అడుగులు ముందుకు వేస్తారు. స్వల్ప ధనలాభ సూచన.

**మిథునం:** ఆహార ఆరోగ్య నియమాల పట్ల దృష్టిని సారించడం మంచిది.

**కర్కాటకం:** లాభనష్టాలను బేరీజు వేసుకుని నిర్ణయాలను తీసుకుంటారు. అధిక ధనవ్యయం.

**సింహం:** వత్తిడిని తగ్గించుకోవడానికి గాను బాధ్యతలను ఇతరులకు అప్పగిస్తారు. ఖర్చు అధికం.

**కన్య:** నిర్మాణాత్మక కార్యక్రమాలలో చురుకుదనాన్ని తీసుకువస్తారు. శుభకార్య చర్చలను సాగిస్తారు.

**తుల:** నూతన పంథాలో వినూత్న వ్యూహాలను అమలు పరుస్తారు. దైవదర్శనం చేసుకుంటారు.

**వృశ్చికం:** సంఘసేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. అగ్రిమెంట్స్ కలిసి వస్తాయి.

**ధనుస్సు:** సంగీ సాహిత్యాల పట్ల ఆసక్తిని కనబరుస్తారు. వస్తువుల కొనుగోలు అమ్మకాలు సాగిస్తారు.

**మకరం:** ఉన్నతాధికారుల మెప్పును అందుకోగలుగుతారు. ఋణాలు మంజూరు అవుతాయి.

**కుంభం:** దూరప్రాంతాల నుండి శుభవార్తలను అందుకుంటారు. నిశ్చింతగా వ్యవహరిస్తారు.

**మీనం:** లౌక్యంగా వ్యవహరించి కార్యక్రమాలను సానుకూల పరచుకుంటారు. వాహనయోగం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:28/02/24

DAY - SINGAM SERIES Dr No:228
1st Prize Rs.100000/- 937952
2nd Prize Rs.7000/- 90608
3rd Prize Rs.3500/-
01144 07091 13305 19717 22316
29762 42546 43276 69542 70513
4th Prize Rs.200/-
0587 0791 1722 2739 6386 6450 7793
8262 8482 9663
5th Prize Rs.100/-
1141 1541 1740 1776 2627 4011 5330
5538 6201 7453
6th Prize Rs.50/-
0070 1420 3084 4413 5715 7371 9004
0081 1439 3087 4461 5765 7498 9052
0193 1443 3128 4600 5881 7521 9085
0210 1446 3129 4767 5971 7608 9129
0238 1540 3192 4807 6046 7732 9259
0348 1627 3204 4948 6318 7869 9490
0377 1703 3296 4991 6544 8058 9744
0696 1978 3363 5040 6551 8186 9758
0725 2071 3545 5156 6618 8226 9761
0792 2139 3546 5248 6920 8227 9953
0840 2238 3704 5254 6955 8383
1350 2360 3985 5294 7070 8629
1357 2683 4070 5454 7082 8645
1371 2841 4138 5549 7148 8947
1392 3013 4289 5630 7189 8983

DAY - KUIL SERIES Dr No:228
1st Prize Rs.100000/- 786585
2nd Prize Rs.7000/- 52957
3rd Prize Rs.3500/-
10196 11226 23471 24325 33575
42326 80606 87348 88868 96896
4th Prize Rs.200/-
0776 2458 5029 5211 5764 7393 7737
8554 8592 8833
5th Prize Rs.100/-
0335 2564 2782 3114 5404 5569 6031
7534 8399 9403
6th Prize Rs.50/-
0315 1233 3020 5095 6581 7895 9192
0351 1236 3203 5137 6737 7907 9277
0477 1263 3532 5185 6765 8004 9294
0538 1459 3609 5270 6947 8041 9414
0564 1485 3631 5494 7016 8050 9416
0734 1508 3726 5659 7091 8097 9421
0758 1551 3863 5884 7292 8145 9610
0894 1643 4316 5917 7436 8238 9879
0913 1845 4323 5941 7482 8297 9920
0914 2265 4380 6229 7570 8324 9970
0937 2287 4865 6296 7573 8326
0944 2633 4970 6352 7610 8443
1014 2750 4993 6409 7698 8606
1086 2868 5059 6479 7742 8934
1120 2972 5086 6560 7767 9072

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:28/02/24

DAY - ROSA SERIES Dr No:228
1st Prize Rs.100000/- 336343
2nd Prize Rs.7000/- 79601
3rd Prize Rs.3500/-
00873 06318 12897 13495 49577
64031 86929 90509 97103 97443
4th Prize Rs.200/-
0588 0811 0812 1049 1168 1618 2107
5559 6523 7257
5th Prize Rs.100/-
1060 1542 1844 2475 6606 7004 7200
7838 8086 9995
6th Prize Rs.50/-
0008 0751 2318 3915 5824 7066 8742
0036 0754 2411 3969 5860 7268 8915
0091 0853 2414 4010 5895 7412 8950
0094 0878 2489 4075 6098 7512 9199
0100 0973 2535 4262 6180 7520 9280
0139 0985 2599 4438 6196 7601 9372
0149 1029 2759 4465 6358 7992 9504
0261 1184 3033 4627 6378 8149 9551
0274 1545 3337 4872 6460 8178 9740
0319 1616 3341 4959 6531 8202 9934
0383 1629 3402 5161 6647 8306
0459 1705 3727 5513 6675 8466
0607 1921 3752 5727 6733 8537
0656 1957 3777 5745 6795 8627
0666 1987 3901 5752 7064 8679

DAY - DEAR SERIES Dr No:228
1st Prize Rs.100000/- 146210
2nd Prize Rs.7000/- 33866
3rd Prize Rs.3500/-
19778 24114 24254 32353 47423
51332 66308 68088 91465 92083
4th Prize Rs.200/-
0006 1316 1714 2288 4054 5921 6264
7882 8305 9571
5th Prize Rs.100/-
0180 0774 0904 1754 3690 3911 5608
8078 8168 8969
6th Prize Rs.50/-
0236 1201 3052 4432 5831 7108 9051
0262 1433 3054 4537 5868 7618 9062
0312 1731 3078 4542 5914 7645 9113
0356 1764 3200 4581 5938 7848 9263
0364 1792 3511 4840 6039 7895 9392
0386 1942 3629 4923 6042 8089 9402
0640 1959 3684 4934 6120 8114 9649
0693 2099 3730 5003 6183 8300 9687
0706 2183 3937 5067 6265 8442 9840
0717 2218 4000 5075 6311 8501 9981
0737 2221 4104 5135 6351 8619
0788 2462 4167 5218 6837 8639
0971 2493 4332 5241 6876 8695
0978 2507 4341 5363 7050 8955
1117 2714 4358 5536 7061 9015

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:28/02/24

DAY - THANGAM SERIES Dr No:228
1st Prize Rs.100000/- 255306
2nd Prize Rs.7000/- 70932
3rd Prize Rs.3500/-
04831 07148 21069 25136 31697
36428 49811 67627 70368 70374
4th Prize Rs.200/-
1533 2178 3245 4017 4589 4699 6103
6544 7284 9448
5th Prize Rs.100/-
0893 0963 2711 3934 5182 5837 7172
8156 9702 9817
6th Prize Rs.50/-
0009 1600 2934 3765 4658 6038 8714
0138 1617 2943 3801 4686 6134 8863
0147 1927 3027 3869 4749 6151 8881
0154 1956 3087 4031 4932 6236 9330
0761 1987 3102 4081 5035 6452 9726
0889 2014 3121 4089 5158 6481 9735
1005 2069 3151 4160 5175 6663 9865
1062 2138 3215 4167 5317 6843 9913
1118 2164 3387 4186 5668 7137 9933
1156 2255 3402 4215 5733 7561 9963
1277 2470 3433 4224 5771 7574
1482 2624 3542 4237 5813 7835
1485 2789 3619 4345 5995 7867
1560 2826 3624 4496 6022 8316
1593 2855 3653 4503 6027 8319

DAY - VAIRAM SERIES Dr No:87
1st Prize Rs.50000/- 697652
2nd Prize Rs.7000/- 57422
3rd Prize Rs.3500/-
02752 05883 17899 26137 26450
35340 37255 59560 63242 80929
4th Prize Rs.200/-
0165 2298 2362 4029 5364 5528 5908
6196 7050 7535
5th Prize Rs.100/-
0678 0941 1940 2534 2724 4627 6854
7809 8820 9850
6th Prize Rs.50/-
0216 1908 3214 4292 5721 7184 8840
0251 2053 3230 4329 5790 7623 8843
0257 2111 3253 4396 6026 7681 8898
0408 2430 3328 4476 6052 7706 8965
0418 2507 3353 4515 6184 7725 9318
0569 2620 3382 4522 6342 7748 9447
0673 2623 3401 4808 6535 7757 9494
0860 2743 3437 5055 6538 7778 9598
1034 2798 3555 5109 6711 7780 9614
1431 2822 3644 5176 6736 8108 9671
1437 2856 3659 5237 6790 8153
1477 2933 3740 5291 6816 8446
1496 3068 3873 5471 6894 8486
1653 3136 3972 5613 6932 8565
1796 3174 4235 5692 6987 8685

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:28/02/24

DAY - NALLANERAM SERIES Dr No:228
1st Prize Rs.50000/- 518194
2nd Prize Rs.7000/- 83741
3rd Prize Rs.3500/-
03345 18793 32683 47109 52030
65812 66521 71021 72504 76033
4th Prize Rs.200/-
0745 2398 2795 3111 3328 3904 4060
5946 7300 7447
5th Prize Rs.100/-
2263 3019 4001 4113 4409 7372 8132
8535 8688 9830
6th Prize Rs.50/-
0109 1678 3155 4914 6099 8375 9309
0171 1744 3342 4925 6235 8408 9313
0172 1753 3467 5005 6266 8420 9326
0201 1796 3491 5023 6278 8474 9383
0506 1815 3620 5024 6720 8503 9400
0576 1825 3623 5135 7116 8704 9417
0684 1895 3634 5298 7223 8712 9444
0747 2302 3637 5313 7232 8801 9618
0883 2378 3783 5366 7401 8869 9712
1089 2396 3821 5429 7499 8990 9996
1200 2696 4096 5550 7679 9147
1481 2720 4251 5560 7699 9252
1538 3039 4264 5665 7815 9253
1546 3087 4487 5705 7945 9279
1593 3148 4660 6090 8337 9303

DAY - MANI SERIES Dr No:87
1st Prize Rs.50000/- 831221
2nd Prize Rs.7000/- 70032
3rd Prize Rs.3500/-
03953 43831 49229 50944 60087
72451 74683 76633 93057 95119
4th Prize Rs.200/-
1531 1645 2598 3814 3939 6317 6391
8668 9300 9303
5th Prize Rs.100/-
0989 3396 3603 4446 5419 6351 7184
8006 9390 9490
6th Prize Rs.50/-
0026 1727 3487 4426 6070 7031 8777
0222 1910 3491 4635 6236 7152 8809
0233 2098 3500 4652 6322 7201 9060
0377 2302 3557 5072 6345 7464 9089
0405 2651 3677 5117 6398 7558 9532
0430 2987 3687 5137 6446 7652 9559
0507 3071 3693 5170 6452 7763 9725
0596 3109 3715 5201 6528 7782 9868
0840 3228 3766 5301 6546 7858 9930
0843 3248 3858 5310 6662 7994 9961
1222 3276 3977 5506 6691 8105
1252 3322 4016 5527 6781 8257
1312 3349 4096 5578 6817 8578
1385 3403 4266 5829 6875 8643
1436 3441 4289 5924 6963 8688

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:28/02/24

DAY - KUMARAN SERIES Dr No:228
1st Prize Rs.50000/- 425111
2nd Prize Rs.7000/- 63340
3rd Prize Rs.3500/-
42045 46155 53923 70741 75331
83202 85519 95035 95482 98775
4th Prize Rs.200/-
0138 0280 0793 0890 1019 2511 5606
6164 6257 7346
5th Prize Rs.100/-
0000 0100 1486 2681 2864 2881 3468
4038 5772 7021
6th Prize Rs.50/-
0109 1842 2910 4082 5654 6765 8758
0367 1848 3347 4188 5756 6957 8964
0380 1949 3380 4344 5757 7094 9146
0510 1960 3381 4478 5792 7157 9265
0653 2013 3413 4529 5968 7336 9346
0802 2166 3415 4593 6017 7398 9393
0950 2183 3560 4638 6049 7580 9489
0963 2274 3692 4755 6102 7641 9630
0969 2320 3744 4986 6117 7768 9945
1230 2352 3784 5135 6212 8138 9961
1332 2427 3816 5166 6253 8143
1371 2433 3840 5252 6267 8180
1373 2470 3900 5343 6299 8228
1753 2571 3972 5527 6497 8338
1814 2742 4015 5533 6759 8691

DAY - VISHNU SERIES Dr No:228
1st Prize Rs.50000/- 554459
2nd Prize Rs.7000/- 46663
3rd Prize Rs.3500/-
23490 36620 37809 43135 51912
54265 63496 74558 83904 84770
4th Prize Rs.200/-
1873 2651 3136 5526 5777 6145 6975
7737 8372 9333
5th Prize Rs.100/-
0009 0031 1984 3031 3892 4988 5974
6440 8264 9521
6th Prize Rs.50/-
0003 1361 3161 4398 5880 7088 8809
0099 1502 3320 4519 5892 7134 8918
0456 2231 3587 4542 6086 7182 8947
0460 2239 3657 4555 6153 7244 9027
0501 2244 3680 4609 6215 7308 9290
0646 2271 3742 4700 6231 7352 9363
0679 2311 3758 4825 6338 7579 9504
0706 2377 3808 4859 6445 7654 9523
0810 2383 3816 4879 6480 7661 9698
0813 2393 3886 5024 6542 7796 9931
0881 2413 3895 5100 6768 7831
0952 2790 4095 5191 6851 8269
1074 2926 4111 5215 6853 8335
1301 3035 4121 5554 6887 8460
1343 3072 4139 5568 7031 8531

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:28/02/24

SWARNALAXMI SERIES Dr No:228
1st Prize Rs.50000/- 532800
2nd Prize Rs.7000/- 54442
3rd Prize Rs.3500/-
19606 21959 32449 43368 43784
65290 76246 76619 87258 98337
4th Prize Rs.200/-
0546 0851 3093 3260 3841 3850 4137
6377 6759 8633
5th Prize Rs.100/-
0234 0626 0951 2726 2902 4592 5325
6126 6728 9395
6th Prize Rs.50/-
0005 0868 1874 4349 5640 7027 8404
0063 0918 1929 4365 5730 7152 8418
0067 0969 2025 4395 5901 7169 8632
0099 1044 2456 4561 6143 7184 9009
0122 1057 2556 4641 6171 7218 9164
0205 1123 2572 4723 6346 7308 9166
0246 1178 2729 4820 6389 7344 9304
0335 1319 3069 4838 6517 7449 9552
0349 1323 3077 5032 6546 7618 9638
0355 1354 3102 5257 6612 7909 9763
0423 1454 3137 5356 6617 7925
0569 1470 3399 5404 6628 8112
0668 1600 3816 5430 6815 8135
0681 1690 4073 5486 6941 8170
0827 1756 4195 5524 6968 8192

DAY - LION SERIES Dr No:87
1st Prize Rs.50000/- 831109
2nd Prize Rs.7000/- 53142
3rd Prize Rs.3500/-
18307 29473 31345 42663 53564
64370 75501 86679 97310 97521
4th Prize Rs.200/-
4473 4703 5176 6695 6795 7565 7645
8642 9078 9797
5th Prize Rs.100/-
0018 0822 1828 2226 3046 3091 6022
6326 7449 8806
6th Prize Rs.50/-
0125 1525 2864 4748 6217 7599 9128
0154 1546 3039 4757 6317 7622 9177
0199 1733 3307 4797 6572 7770 9270
0235 1806 3632 4803 6595 7878 9301
0254 1905 3872 4806 6630 7949 9323
0281 2106 3924 4998 6689 8006 9571
0399 2152 3980 5130 6881 8073 9604
0427 2243 4177 5336 6983 8377 9729
0457 2277 4332 5506 7015 8440 9820
0640 2298 4401 5663 7035 8469 9948
0753 2321 4431 5848 7080 8519
0875 2442 4561 5913 7267 8631
0877 2605 4563 6139 7279 8977
1191 2632 4622 6166 7377 8985
1226 2782 4627 6188 7413 9044

## తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే బెలగావి ఎక్స్‌ప్రెస్ మార్చి వరకు పొడిగింపు

### - గుంతకల్లు-యాద్గీర్‌ల మధ్య వేళల్లో మార్పు

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల మీదుగా బెలగావీ-భద్రాచలం-బెలగావీల మధ్య తిరిగే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రయాణికుల సౌకర్యార్థం మార్చి ఆఖరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెలగానీ నుంచి భద్రాచలం వెళ్లే రైలు నేటి నుంచి మార్చి 31 వరకు పొడిగిచగా, తిరుగు ప్రయాణంలో భద్రాలచం నుంచి బెలగావీ వ ఎళ్లే నెంబర్ 07336 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఏప్రిల్ 01 వరకు పొడిగించారు. బెలగావీ నుంచి భద్రాచలం వ ఎళ్లే ఎక్స్‌ప్రెస్‌కు రాయలసీమ లోని, గుంతకల్లు డివిజన్ పరిధిలోని గుంత కల్లు-యాద్గీర్‌ల మధ్య వేళలను మార్పు చేసారు. తాజా వేళలు, బెలగావీ నుంచి భద్రా చలం వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలు గుంతకల్లు నుంచి ప్రతిరోజు రాత్రి ఆధోని మంత్రాలయం రోడ్, రాయచూరు కృష్ణ యాద్గీర్ అర్ధరాత్రి చేరుకుంటుంది.

## శివయ్య సన్నిధిలో సంకటహార చతుర్థశి హోమాలు



అంజంజి వినాయక ఆలయం వద్ద సంకట హర చతుర్థశి పూజలు పాల్గొన్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయానికి బుధవారం భక్తుల తాకిడి ఓ మోస్తరుగా ఉంది. ఈ నేపథ్యంలో సంకటహార చతుర్థశి సందర్భంగా ఆలయంలోని అంజంజి వినాయక ఆలయం వద్ద విశేష పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని అంజంజి వినాయక ఆలయం మహిమాన్వితమైనది. ఈ ఆలయం మోక్షగోపురానికి పక్కనే వెలసి ఉంది. ఇక్కడ పూజలు నిర్వహిస్తే తమ కోరికలు నెరవేరుతాయనే నమ్మకం ఉంది. శ్రీకాళహస్తీశ్వరాలయం ముక్కంటీ దేవతలకు నిలయంగా ఉంది. ఈ నేపధ్యంలో అంజంజి వినాయక ఆలయం ఎంతో ప్రసిద్ద మైనది. శనివారం 'సంకట హర చతుర్థశి సందర్భంగా' ప్రత్యేక హోమాలు, అభిషేకాలు ఏర్పాటు చేసారు. గతంలో ఇక్కడి ఆలయ మహిమ కొంత మందికి మాత్రమే తెలిసేది. అయితే ప్రస్తుత ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత 'అంజంజి వినాయక ఆలయం వద్ద సంకటహార చతుర్థశి' సందర్భంగా నిర్వహించేపూజలను 'సేవగా ' అమలుచేసారు. దాంతో ఎందరో భక్తులకు ఇక్కడ సంకటహార చతుర్థశి సందర్భంగా హోమాలు, అభిషేకాలు నిర్వహించుకునే అవకాశం లభించింది. ఈ నేపధ్యంలో బుధవారం సంకట హర చతుర్థశి సందర్భంగా చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ ఎస్ వి నాగేశ్వరరావు ముఖ్య అతిధులుగా పాల్గొనగా శాస్త్రోక్తంగా కలశ స్థాపన కార్యక్రమాలను ఆలయానికి చెందిన పూజారి ఎస్ ఎం కె శ్రీనివాసులు గురుకుల్ సారధ్యంలో శాస్త్రోక్తంగా కలశ స్థాపన గావించారు. తరువాత వందలాది లీటర్ల పాలతో వినాయక విగ్రహానికి పూజలు నిర్వహించారు. అలాగే హోమగుండం ఏర్పాటు చేసి వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా హోమాలు నిర్వహించారు. ఈ ఆర్జిత సేవలో పట్టణ వాసులు పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు. తరువాత పూర్ణాహుతి జరిపించారు. ఏర్పాట్లను డెప్యూటీ ఇఓ ఏకాంబరం, ఎసి మల్లికార్జున్ ప్రసాద్ పూజలను ప్రధాన ర్చకులు కరుణాకర్ గురుకుల్, అలయ పౌరోహితులు అర్ధగిరిశర్మ, చరణ్ శర్మ, హేమంత్‌శర్మ, రాఖీశర్మ, శ్రీనివాసులు గురుకుల్ నిర్వహించగా ఏర్పాట్లును సూపరింటెండెంట్ నాగభూషణం, టెంపుల్ ఇన్స్పెక్టర్‌హరి యాదవ్, సుదర్శనం, రెడ్డి రాజా, నాగరాజు, సుదర్శనం నాయుడు, సుదర్శనం రెడ్డి, వేదపండితులు హేమంత కుమార్, పరిచారకులు గోవిందస్వామి పర్యవేక్షించారు. ఆలయాధికారులు, భక్తులు పాల్గొని స్వామి కటాక్షాలను అందుకున్నారు.

## తిరుమల సమాచారం

### తెలంగాణ అభివృద్ధికి శ్రీకారం - ప్రజల సంక్షేమానికి కృషి



### ఎమ్మెల్సీ లక్ష్మణ్

**తిరుమల,ఫిబ్రవరి 28ప్రభాత వార్తప్రతి నిధి:** తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అభీష్టం మేరకు చక్కటి పాలన అందిస్తుందని, తెలంగాణా అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరింతగా ముందుకెళుతున్నారని ఎంఎల్‌సి ఎ.లక్ష్మణ్ తెలిపారు. తెలంగాణారాష్ట్ర ప్రజల సంక్షేమానికి రేవంత్ కృషి చేస్తారన్నారు. రానున్న ఎంపి ఎన్నికల్లో కూడా ప్రజలు కాంగ్రెస్‌కు ఓట్లేసి సంపూర్ణ మద్దతు తెలియజేస్తారన్నారు. తెలంగాణా ప్రజలు సంతోషంగా ఉండాలని, అన్ని విధాలా మంచి జరగాలని శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. బుధవారం ఉదయం ఆయన శ్రీవారి దర్శనార్థం ఆలయం వద్దకు విచ్చేశారు. టిటిడి అధికారులు స్వాగతంపలికి దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేసి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వైఎస్సార్సీలో చేరిన మాజీమంత్రి గొల్లపల్లి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , మామిడికుదురు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు బుధవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి గొల్లపల్లి సూర్యారావును పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలో ఆహ్వానించారు. 2019లో రాజోలు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా గొల్లపల్లి పోటీ చేసి ఓటమి చెందారు. అనంతరం టిడిపిలోనే కొనసాగుతూ పార్టీ నిర్ణయం మేరకు అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని పార్టీ క్యాడర్‌కు అండగా నిలిచారు. టిడిపి పార్టీ తరుపున రాజోలు నియోజకవర్గం ఎమ్మెల్యే టిక్కెట్టు ఆశించి ఉన్న తరుణంలో రాజోలు టిక్కెట్ జనసేన పార్టీకి కేటాయించడంతో నిరాశకు లోనయ్యారు. కష్టకాలంలో పార్టీని అంటిపెట్టుకుని ఉన్న తనకు టిక్కెట్టు ఇవ్వకుండా దూరం చేశారన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వైసీపీలో చేరారు. పార్టీని బలోపేతం చేసి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు జగన్మోహనరెడ్డి ఆదేశానుసారం నడుచుకుంటా నన్నారు. గొల్లపల్లి రాకతో వైసీపీ పార్టీకి మరింత బలం చేకూరుతుందని నియోజకవర్గ వైసిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## తెలుగు భాషను బ్రతికించడంలో ముందు వరుసలో ఉండాలి

### ఆదికవి నన్నయ్య యూనివర్శిటీ విశ్వవిద్యాలయం ఉపకులపతి కె.పద్మరాజు



**ప్రభాతవార్త : పోడూరు (పెనుగొండ) :**అమ్మ భాష అయిన తెలుగు భాషను బ్రతికించడంలో ప్రతి ఒక్కరు ముందు వరుసలో ఉండాలని ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ విశ్వవిద్యాలయం ఉప కులపతి కె.పద్మరాజు అన్నారు. బుధవారం పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ ఎస్.వి. కె.పి.డాక్టర్ కె.ఎస్.రాజు డిగ్రీ కళాశాలలో బుధవారం జరిగిన రెండవ అంతర్జాతీయ తెలుగు భాషా సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి.అప్పారావు అధ్యక్షత వహించారు. తెలుగు భాషా పదజాలం రోజురోజుకి మరుగునపడుతుందని పద్మరాజు అన్నారు. మూల భాషలో ఇతరులు భాషలు కలిసి గందరగోళంగా మారిందన్నారు. ప్రిన్సిపల్ అప్పారావు మాట్లాడుతూ భాషను కాపాడు కోవటానికి అందరు కలిసి కృషిచేయాలన్నారు. భారత ఉపగ్రహ సంస్థ ప్రతినిధి డాక్టర్ మూర్తి రేమెళ్ల మాట్లాడుతూ ప్రపంచ స్థాయి తెలుగు భాషా సదస్సులు జరుగుతూ వుండాలని ఆశా భావం వ్యక్తంచేసారు. ఎల్లలు దాటిన తెలుగు భాషా కీర్తి మరింతగా ఇనుమడించేలాగా కృషి జరగాలన్నారు. వక్తలు భాషాకోవిదులు పర్వత నేని సుబ్బారావు, వరప్రసాద్, సినీగేయ రచయిత రసరాజు తదితర వక్తలు మాట్లాడుతూ తెలుగు భాషకున్న గొప్పదనాన్ని, మాధుర్యాన్ని, అందమైన పదజాలాన్ని భాషకు ఉన్న లెస్స దానాన్ని వివరించారు. కళాశాల అధ్యక్షుడు పితాని సూర్యనారాయణ, కరస్పాండెంట్ కలిదిండి రామచంద్రరాజు, కోశాధికారి ఉదయగిరి లవకుమార్, తాడి నాగిరెడ్డి, యూనివర్సిటి ఆచార్యులు కె.వి.ఎన్.డి ప్రసాద్, వార్త అసోసియేట్ ఎడిటర్ ఎ.వి.వి.ప్రసాద్, నడుపల్లి శ్రీరామరాజు, గారపాటి ఉమా మహేశ్వరరావు, డేనియల్ నేజర్స్, రసరాజు, రంకిరెడ్డి రామ మోహన్‌రావు, సురేష్‌బాబు తదితరులు మాట్లాడారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసారు. కళాశాల విద్యార్థులు ప్రాంగణాన్ని తెలుగు తోరణాలతో, రంగవల్లులతో అలంకరించారు. తెలుగు భాషాభిమానులను, పండితులను సాదరంగా స్వాగతించారు.

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఏ నదిలో కలిపారు

### రైతులను నిలువునా దగా చేసిన జగన్, లెక్కలు తప్పని నిరూపించేందుకు నేను సిద్ధం

### తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడుసోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

**నెల్లూరు ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** ప్రజలడబ్బుతో తప్పుడు ప్రకటనలు ఇస్తూ రైతులను జగన్‌మోహన్‌రెడ్డి, వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిలు దగా చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించాడు. బుధవారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో చంద్రమోహన్‌రెడ్డి విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు రైతుల ఖాతాల్లో రూ.2వేలు జమపేరుతో తప్పుడు లెక్కలతో అధికారిక ప్రకటనలు ఇస్తున్నారని మండిపడ్డాఉ. అన్నపూర్ణలాంటి ఏపీలో వ్యవసాయశాఖని ఈ ప్రభుత్వం మూసేసిందన్నాడు. 57నెలల్లో రైతులకు ఒక లక్షా 84వేల 567కోట్లు సాయం చేశామని ప్రకటించుకోవడం పచ్చిమోసతమన్నాడు. ధాన్యంతోపాటు ఇతర పంటలు కొనుగోళ్ల నిమిత్తం రూ.74వేలకోట్లు రైతులకోసం త్యాగం చేసినట్లు చెప్పుకోవడం సిగ్గుచేటన్నాడు. వడ్డుకొని డబ్బులు ఇవ్వడ సాయం అవుతుందాని ఆయన ప్రశ్నించాడు. రైతులవద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎఫ్‌సీఐకి అమ్ముకున్నారా లేక నదుల్లో పారబోశారాని ప్రశ్నించాడు. కనీస మద్ధతు ధరతో పంటలు కొనుగోలు చేయాలని చట్టమే చెపుతోందని ఆయన తెలిపాడు. దానిని ఉచిత సాయమంటారాని చంద్రమోహన్‌రెడ్డి అన్నాడు. దొంగ పిహెచ్‌డి చేసిన కాకాణికి నకిలీ పత్రాలు, నకిలీ మద్యం లాంటివి అలవాటేనన్నాడు. ఇలాంటి దారుణమైన అబద్ధాలతో కూడిన ప్రకటనలు ఇస్తుంటే ఐఏఎస్ అధికారులు ఏమి చేస్తున్నారన్నాడు. విద్యుత్‌శాఖకు ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు ఉండగా, వ్యవసాయశాఖ లెక్కలో ఖర్చుచేసినట్లు చూపడం విచిత్రంగా ఉందని సోమిరెడ్డి అన్నాడు. ఎన్టీఆర్ హయాంలో రైతులు ఏడాదికి హార్స్‌పవర్‌కి రూ.50చొప్పున చెల్లిస్తే, ఏడాదంతా నిత్యం 18గంటలపాటు విద్యుత్ సరఫరా చేసేవారని ఆయన గుర్తుచేశాడు. అప్పటి నుంచే ఉచిత విద్యుత్ అమల్లోకి తేవడం జరిగిందన్నాడు. ప్రస్తుతం ఉచిత విద్యుత్ అని వేలకోట్లు ఖర్చు చూపుతున్న జగన్ 5హెచ్‌పీ మోటారుకి ఏడాదికి రూ.1800వసూలు చేస్తున్నాడని మండిపడ్డాడు. 3హెచ్‌పీ మోటారుకి ఏడాదికి రూ.1,050 కట్టించుకుంటున్నారన్నాడు. వ్యవసాయానికి పగటిపూట 9గంటలపాటు నాణ్యమైన విద్యుత్‌కి రూ.1700కోట్లు ఖర్చుపెట్టినట్లు ఆర్భాటం చేస్తున్నారని విమర్శించాడు. వాస్తవానికి రోజుకు కనీసం 7గంటలు కరంటు ఇవ్వడం లేదన్నాడు. ఆక్వారైతులను ముంచేసిన జగన్ వారికోసం రూ.3497కోట్లు ఖర్చుపెట్టానని చెప్పడం దారుణమన్నాడు. ఆక్వా విద్యుత్‌కి టీడీపీ హయాంలో యూనిట్‌కు రెండురూపాయలు చొప్పున వసూలుచేస్తే ఈ రోజు ఆరురూపాయలు చొప్పున గుంజుతున్నాడన్నాడు. ట్రాన్‌ఫార్మర్లు ఉచితంగా ఇస్తే నేడు ట్రాన్‌ఫార్మర్లును అమ్ముతు న్నారన్నాడు. వాస్తవంగా 5ఏళ్ళలో రైతులకోసం రాష్ట్ర ప్రభుత్వం నిధుల నుంచి చేసిన ఖర్చు రూ.28,758మాత్రమేనన్నాడు. అయితే రూ.1.35లక్షల కోట్లకు సంబంధించిన లెక్కలతో తప్పుడు ప్రకటనలు ఇచ్చాడు. కరువు, వరద, సాగునీటి సమస్యలు వచ్చినా వ్యవసాయశాఖా మంత్రి ఏ రోజూ అడుగు బయటపెట్టిన పాపానపోలేదన్నాడు. అటువంటి వ్యక్తిని వ్యవసాయశాఖామంత్రిగా పెట్టిన జగన్ ఈ రాష్ట్రంలో సేద్యాన్ని సర్వనాశనం చేశాడన్నాడు.

## సిఐఐ తిరుపతి జోన్ నూతన కార్యవర్గం




**తిరుపతి,ఫిబ్రవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** స్మార్ట్‌సిటీగా...పారిశ్రామికవాడగా మరింత రూపుదిద్దుకుంటున్న తిరుపతిజిల్లాలో సిఐఐ జోన్ నూతన శాఖ ఎంపికైంది. బుధవారం ఉదయం తిరుపతిలోని ఓ హోటల్‌లో సిఐఐ ప్రతినిధుల సమావేశం జరిగింది. సిఐఐ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఎం.లక్ష్మీప్రసాద్ నేతృత్వంలో ఏర్పాటైన ఈ సదస్సులో తిరుపతి జోన్ అధ్యక్షుడుగా పుష్పిత్‌స్టీల్స్ ప్రైవేట్‌లిమిటెడ్ డైరెక్టర్ పుష్పిత్‌గార్గ్, ఉపాధ్యక్షుడుగా ఓ.జగన్నాథ్‌ను ఎన్నుకున్నారు. రానున్న రోజుల్లో తిరుపతి జిల్లాలో మరిన్ని పరిశ్రమలు స్థాపన, వ్యాపార అభివృద్ధి, ఉద్యోగాల కల్పన అంశాలపై ప్రతినిధులు చర్చించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ బసన్న పాలగుండి, పి.ప్రియాంక, ఎన్.గోపాలకృష్ణన్, ప్రశాంత తివారీ, ఎస్ఎన్ గోస్వామి,

విక్రమ్ కైతాన్, నగర మేయర్ డాకర్ ఆర్.శిరీష ,ప్రియా మంజారితోడి, పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

## అరకు కాఫీ ఎలా ఉంది భువనేశ్వరీ..!: చంద్రబాబు ట్వీట్



**అమరావతి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త ప్రతినిధి:** అరకు పర్యటనలో తన సతీమణి నారా భువనేశ్వరి అరకు కాఫీ తాగుతునన ఫొటో పెట్టి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు.. 'మన గిరిజన సోదరులు పండించే అరకు కాఫీ రుచి ఎలా ఉందో చెప్పు..అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.. బాబు చేసిన ట్వీట్ ఇపుడు వైరల్ అవుతోంది.

## సీమలో తిరిగే తిరుపతి-కదిరిదేవరపల్లి పాసింజర్ రైళ్లు మార్చి వరకు గుంతకల్లు వరకు పాక్షిక రద్దు

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాల మీదుగా రైల్వే శాఖ నడుపుతున్న తిరుపతి-కదిరిదేవరపల్లి-తిరుపతి ప్రత్యేక పాసింజర్ రైలు సీర్వసులను, మార్చి ఆఖరు వరకు గుంతకల్లు-కదిరిదేవరపల్లి-గుంతకల్లు మధ్య పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నైరుతీ రైల్వే హుబ్లీ డివిజన్, బళ్లారి-చిత్రదుర్గ సెక్షన్‌లోని సిద్దాపూర్, కారతగీ, కదిరిదేవరపల్లి స్టేషన్లలో జరుగుతున్న రైల్వే యార్డు విస్తరణ, మ రో రెండు అదనపు రైల్వే లైన్ల నిర్మాణపు పనులు యుద్ద ప్రాతిపదికన జరుగుతున్నందున కదిరి దేవరపల్లి- తిరుపతి- కదిరిదేవరపల్లిల మధ్య తిరిగే ఌత్యేక పాసింజర్ రైలు సర్వీసులను గుంతకల్లు- కదిరి దేవరపల్లి-గుంతకల్లు మధ్య మార్చి ఆఖరు వరకు పాక్షికంగా రద్దు చేశారు. కాగా ప్రయాణికుల సౌకర్యార్థం మార్చి 01 నుంచి 31 వరకు తిరుపతి నుంచి గుంతకల్లు మధ్య నెంబర్ 07589 ప్రత్యేక పాసింజర్‌ను, గుంతకల్లు నుంచి తిరుపతి వె ళ్లే నెంబర్ 07590 ప్రత్యేక పాసింజర్‌ను మార్చి 02 నుంచి ఏప్రిల్ 01 వరకు తిరుపతి-గుంతకల్లు-తిరుపతి మధ్య మాత్రమే నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. దీంతో తిరుపతి-కదిరిదేవరపల్లి-తిరుపతి మధ్య తిరిగే ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులు, మార్చి ఆఖరు వరకు తిరుపతి-గుంతకల్లు- తిరుపతి మధ్య మ ఆత్రమే నడుపుతున్నామన్నారు.

## అటవీ ఫలసాయం రూ.173 లక్షలు కొనుగోలు : జిసిసి డియం పార్వతీశం



జెడ్డంగిలో గోడౌన్‌ను తనిఖీ చేస్తున్న డియం పార్వతీశం

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త** అల్లూరి జిల్లా రంపచోడవరం జిసిసి డివిజనల్ కార్యాలయం పరిధిలో గల ఐదు సొసైటీలు ద్వారా ఈఏడాది 283 లక్షలు అటవీఫలసాయం కొనుగోలులక్ష్యం కాగా డిసెంబరు నాటికి రూ.173 లక్షలు అటవీ ఫలసాయం కొనుగోలు చేయడం జరిగిందని రంపచోడవరం జిసిసి డివిజనల్ మేనేజర్‌పార్వతీశం తెలిపారు. బుధవారం రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామంలో ఉన్న మండల స్థాయి సివిల్ సప్లయిస్ గోడౌన:ను ఆయన తనిఖీ చేసారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం ప్రభాతవార్తతో మాట్లాడుతూ అటవీ ఫలసాయం కొనుగోలు లక్ష్యం మార్చి నాటికి పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. కాకినాడ జిల్లా ఏలేశ్వరం జిసిసి గోడౌన్లలో 2టన్నులు శీకాయి ఉందని అన్నారు. ఈగోడౌను వద్ద జిసిసి సూపర్‌బజార్ పెట్టడానికి ఏర్పాటు చేస్తున్నామన్నారు. జెడ్డంగి గ్రామ 516 ఈ జాతీయ రహదారి ప్రక్కన జిసిసి పెట్రోల్ బంకు ఏర్పాటుకు ఐటిసి వారు టెండరుప్రకటన మాత్రమే చేయాల్సి ఉందన్నారు. సుమారు రూ.2.50కోట్లు వ్యయంతో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయవచ్చునని అన్నారు. బంక్ ఏర్పాటుకు అగ్రిమెంట్, హైవే వారు అనుమతులు కూడా పూర్తి అయినట్లు డియం వెల్లడించారు. అటవీ ఫలసాయంలో ముసిడిపిక్కలు ధర కిలో రూ.90లకు ధరపెరిగిందన్నారు. రాజవొమ్మంగి సూపర్‌బజార్‌ను పరిశీలించారు. రాజవొమ్మంగి బ్రాంచ్ కార్యాలయానికి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో జిసిసి డియం పార్వతీశం, మేనేజర్ విజయలక్ష్మి, గోడౌన్ సూపరిండెంట్ రౌతు శ్రీనివాసరావు, అక్కౌండెంట్ గౌరమ్మ, జూనియర్ అసిస్టెంట్ దళే మాతయ్యమ్మ, వీరభద్రరావు పాల్గొన్నారు.

## తల్లిలాంటి పార్టీని విడిచి వెళ్లడం బాధగా ఉంది

### - డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్

**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం కష్టపడిన నేను తల్లి లాంటి పార్టీని విడిచి వెళ్లడం చాలా బాధగా ఉందని డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ తెలిపారు. నెల్లూరు నగరంలోని జగనన్న భవన్‌లో విలేకర్ల సమావేశంలో రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ నేను ఎందుకు పార్టీ విడిచి వెళ్తున్నాను త్వరలోనే చెబుతానని ఆయన అన్నారు. వైసీపీలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తనకు ఎంతో ప్రోత్సాహం ఇచ్చాడని, ఆయన ప్రోత్సాహంతో పార్టీలో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ఇన్‌ఛార్జ్‌గా వెళ్లి వైసీపీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పనిచేశానన్నారు. అందరి లాగా పేపర్లో ఫొటోల కోసం ఫోజుల ఇచ్చే నాయకుడు నేను కాదని ఆయన వ్యాఖ్యానించారు. ఇంత కష్టపడిన ఈ రోజు పార్టీకి రాజీనామా చేస్తున్నానని డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ తెలిపారు. చాలా మంది నెల్లూరు నగర వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా ఖలీల్ అహ్మద్ ప్రకటించడానికి నేను వ్యతిరేకిస్తున్నట్లు వస్తున్న వార్తలు పుకార్లు మాత్రమేనని అన్నారు. ఖలీల్ అహ్మద్ కార్పొరేటర్ అయ్యేందుకు కార్పొరేషన్ ఎలక్షన్‌లో ఆయన గెలిచేందుకు, నేను ఎంత కృషి చేశానో.. అది ఒకరికి చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ఖలీల్ అహ్మద్‌కి నాకు ఉన్న బంధం ఏంటో ఖలీల్ అహ్మద్‌కు మాత్రమే తెలుసునన్నారు. ఇన్ని రోజులు వైఎస్సార్‌సీపీలో మాకు సహకరించిన నాయకులందరికి కృతజ్ఞతలు తెలిపారు. నా వల్ల ఎవరికైనా ఇబ్బంది కలిగి ఉంటే క్షమించాలని ఆయన కోరారు. త్వరలోనే తన కార్యచరణ ఏంటో చెబుతానన్నారు. కార్యక్రమంలో నాగమణి, తహసీన్ ఇంతియాజ్, ఎస్‌కే అస్మా మైనుద్దీన్, దేవరకొండ సుజాత అశోక్,

దార్ల వెంకటేశ్వర్లు, కలికి శ్రీధర్‌రెడ్డి, నిశ్చల్ కుమార్‌రెడ్డి, చైర్మన్ లోకిరెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి, గోగుల నాగరాజు, మైనార్టీ నాయకులు ఎస్‌డీ మున్వర్, ఎస్‌కే హాజీ, ఎస్ఆర్ ఇలియాజ్, ఫజల్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఎస్ అధికారి ఇంతియాజ్ అహ్మద్ స్వచ్ఛంద పదవీ విరమణ, రాజకీయాల్లోకి ప్రవేశం!



**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** వివిధ ప్రభుత్వ హోదాల్లో పనిచేసి ప్రజల మన్నన పొందిన ఐఎఎస్ అధికారి ఇంతియాజ్ అహ్మద్ స్వచ్ఛంద పదవీ విరమణ చేసారు. అందుకు ఆయన చేసిన అభ్యర్ధనను ఏపీ ప్రభుత్వం అంగీకరించింది. ఇంతియాజ్ అహ్మద్ వీఆర్ఎస్‌ను ఆమోదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీఆర్ఎస్ తీసుకునే నాటికి ఆయన సెర్ప్ సీఈవోగా ఉన్నారు. సీఎం జగన్ అత్యంత విదేయంగా ఉండే ఇంతియాజ్ ఆకస్మికంగా వీఆర్ఎస్‌ను తీసుకోవడం సంచలనం కలిగించింది. ఆయన ఇక రాజకీయాల్లో క్రియాశీలకం కానున్నారు. ఆయన కర్నూలు జిల్లా నుంచి అసెంబ్లీకి అధికార వైకాంగ్రెస్‌పార్టీల అభ్యర్ధిగా పోటీ చేసే అవకాశం ఉంది. కృష్ణాజిల్లా కలెక్టర్‌గా ఆయన మంచి గుర్తింపు పొందారు. అనంతరం రాష్ట్ర సచివాలయ వ్యవస్థలో కీలకంగా వ్యవహరించారు. సంక్షేమ పథకాలు అమలులో ఆయన వివక్ష పాటించకుండా అందరికి ఆయన అందుబాటులో ఉండేవారు. సాహిత్యం, సామాజిక సేవా రంగాల్లో అత్యంత అంకితభావంతో ఆయన పనిచేసారు. రాజకీయాల్లో ఆయన ఎలా రాణిస్తారో చూడాలి.

## నిజాయితీ గల మీడియా, నిబద్ధులైన ప్రజలే మా ప్రచారకర్తలు

### జైభారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు వి.వి.లక్ష్మీనారాయణ



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త** నిజాయితీ గల మీడియా, నిబద్దులైన ప్రజలే మా ప్రచారకర్తలని జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షులు వి.వి.లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం ఆయన శ్రీకాకుళంలో పార్టీ సభ్యులతో కలిసి మేనిఫెస్టో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జైభారత్ నేషనల్ పార్టీ ప్రజలందరి అభిప్రాయాలు తీసుకుని మేనిఫెస్టో రూపొందించామని ఉచితాలు, అనుచిత వారాలను మా పార్టీ వ్యతిరేకమన్నారు. అప్పులు, అవినీతి, డ్రగ్స్, రౌడీయిజం, పర్యావరణ హితమైన ఆంధ్రప్రదేశ్ సాధించే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించేందుకు జై భారత్ నేషనల్ పార్టీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. అన్ని పార్టీల నాయకులతో కలిసి ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లి ప్రత్యేక హోదా కోసం పోరాడాలని కోరారు. ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయం అని కొన్ని పార్టీల నేతలు చెప్పడం బాధ్యతారాహిత్యం అన్నారు. రైతులకు ప్రత్యేక ఆర్థిక సహాయం, ప్రతి సంవత్సరం ఉద్యోగ నియమకాల కేలండర్ విడుదల చేసి ఆ ప్రకారమే నోటిఫికేషన్స్ విడుదల చేస్తామన్నారు. మొబైల్ పోలీస్‌స్టేషన్స్ నెలకొల్పి పోలీసులు ఇంటి వద్దకే వచ్చి ఎఫ్ఐఆర్ రాసుకుని కేసు నమోదు చేసే విధంగా మార్పులు చేస్తామన్నారు. అన్ని స్థాయిల్లో కమిటీలు వేసి నిరంతరం అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిదుల పనితీరును నిరంతరం పరిశీలించి సమీక్ష చేసే వ్యవస్థను తయారు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉత్తరాంధ్ర కన్వీనర్, జైదేవ్ ఇంజరాపు లీగల్ సెల్ కన్వీనర్ మరియు అధికార ప్రతినిధి చౌదరి లక్ష్మణరావు, శ్రీకాకుళం పార్లమెంటరీ ఇన్‌చార్జ్ ఇప్పిలి సీతరాజు, సమన్వయకర్త రాగోలు నాగశివ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలకృష్ణ పట్నాయక్, బమ్మిడి ఉదయ్‌కుమార్, చీపురు రవికుమార్‌లను వి.వి.లక్ష్మీనారాయణ పార్టీలో ఆహ్వానించారు.

## రాష్ట్ర సిఆర్డీఏ పరిధిలో నివసించే పేదలకు డబుల్ పెన్షన్

### మార్చి 1వ తేదీ నుండి అమలు

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని ఏపీ సీఆర్డీఏ పరిధిలో నివసించే నిరుపేదలకు ఏపీ ప్రభుత్వం మంచి కబురు చెప్పింది. అక్కడి భూమి లేని నిరుపేదలకు పెన్షన్ రెట్టింపు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పెంచిన పెన్షన్‌ను మార్చి 1వ తేద నుంచే అందించనున్నట్లు తెలిపింది. ఇటీవల గుంటూరు జిల్లా పర్యటనలో సీఎం జగన్‌ను సభా పూర్వకంగా సీఆర్‌డీఏ పరిధిలో భూమిలేని నిరుపేదలకు ప్రస్తుతం రూ.2500ల ఫింఛను అందిస్తోంది. ఇప్పుడు దానిని రూ.5000లు పెంచుతామని మాజీ మంత్రి మేకతోటి సుచరిత అభ్యర్ధన మేరకు అంగీకరించారు.

ఈ మేరకు ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఒక గెజిట్‌ను విడుదల చేసారు.

ఈ పెంపుతో సీర్డీఏ పరిధిలో గ్రామాల్లో 17,215 మంది లబ్దిదారులకు మరింత మేలు జరగనుంది.

వార్త

అసంభవమైన గొప్ప వాగ్దానం కంటే చిన్న చిన్న మంచి పనులు మెరుగైనవి.

-మెకాలే

# మాటల్లో కాదు చేతల్లో చూపాలి

ఆటపాటల్లో సాంకేతిక వైద్యవిద్యతోపాటు అన్నిరంగాల్లోనూ భారత్ యువత ఎంతో కీర్తిప్రతిష్టలు సంపాదించి ప్రపంచంలోనే తమ కంటూ ఒక స్థానాన్ని ఏర్పర్చుకుంటుందని ఒకపక్క సంతోషిస్తుంటే మరొకపక్క అనైతిక కార్యక్రమాలకు దేశాన్ని అడ్డాగా మారుస్తుందనే ఆవేదన వ్యక్తం అవుతుంది. ముఖ్యంగా ఇటీవల దేశవ్యాప్తంగా బయటపడుతున్న మాదకద్రవ్యాలు విస్తుపోయేలా చేస్తున్నాయి. వేలాది కోట్ల రూపాయల విలువైన మత్తుపదార్థాలు నిత్యం పట్టుబడుతూనేఉన్నాయి. బుధవారం అరేబియా సముద్రంలో గుజరాత్‌లో పోరుబందర్ తీరంవద్ద మూడువేల మూడువందల కిలోల మాదకద్రవ్యాలు పట్టుబడ్డాయి. అక్కడే కాదు రోజూ ఎక్కడో ఒకదగ్గర ఈ మాదకద్రవ్యాలు పెద్దఎత్తున పట్టుబడుతూనేఉన్నాయి. ఈ మాదకద్రవ్యాల మత్తులో జరుగుతున్న అనర్థాలు మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలు దేశప్రతిష్టను మంటగలుపుతున్నాయి. ముఖ్యంగా గోవా, హైదరాబాద్, ఢిల్లీ, ముంబయితోసహా పంజాబ్ రాష్ట్రాల్లోనూ అనేక ప్రాంతాల్లో మాదకద్రవ్యాల వ్యాపారం అంతకంతకు విస్తరిస్తుండడం ఆందోళన కలిగించే అంశం. ఈవ్యాపారం వెనుక ముఖ్యంగా విదేశీయులే కీలకపాత్ర వహిస్తున్నట్లు పట్టుబడుతున్న సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి. ఉపాధి, పర్యాటకం, వ్యాపారం, విద్యాభ్యాసం కోసం వీసాతీసుకొని భారత్‌కు వస్తున్న నైజీరియావంటి ఆఫ్రికా దేశాల యువతే ఈమత్తు పదార్థాల విక్రయంలో కీలకపాత్ర వహిస్తున్నారు. హైదరాబాద్‌లో పుడింగ్ మింక్, పబ్‌డ్రగ్స్ వ్యవహారంలో కీలకసూత్రధారి. నైజీరియా నుంచి వచ్చి భారత్‌లో తిష్టవేసిన పేరుమోసిన అంతర్జాతీయ స్మగ్లర్ టోనీ గ్యాంగ్‌తో సంబంధాలున్నాయని పోలీసులు అప్పట్లోనే గుర్తించారు. గోవాలో లక్షలాది రూపాయల విలువైన ఎండిఎంఎ మత్తుపదార్థాలతో ఒక నైజీరియన్ పట్టుబడ్డాడు. విదేశీయుల వీసా గడువు ముగిసిన తర్వాత భారత్‌లోనే తిష్టవేసిన వారి వివరాలు సేకరించి చర్యలుతీసుకోవడంలో అధికార వర్గాలు విఫలమవుతున్నాయి. టోనీ విషయంలో కూడా అప్పట్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. కేవలం మూడునెలల వీసాతో భారత్‌కువచ్చిన టోనీ తొమ్మిదేళ్లుగా దేశంలో ఉంటున్నా పట్టించుకునేవారు లేకుండాపోయారు. ఇలా ఎందరో భారత్‌లో గోవా, హైదరాబాద్, చండీగఢ్, ఢిల్లీ లాంటి నగరాల్లో యేళ్ల తరబడి వీసా ముగిసిన తర్వాత కూడా కొనసాగుతూ ఈ వ్యాపారాలు చేస్తున్నారు. పోలీసుల దాడుల్లో అప్పుడప్పుడు పట్టుబడుతున్న మాదకద్రవ్యాలు సరఫరా అవుతున్న దాంట్లో పదోవంతు కూడా ఉండకపోవచ్చునని అధికారులు వివరిస్తున్నారు. మొత్తంమీద దేశంలో మాదక ద్రవ్యాల వ్యాపారం రానురాను విస్తరించిపోతున్నది. గతంలో కొకైన్, బ్రౌన్‌షుగర్, చరస్‌వంటి మాదకద్రవ్యాలు పరిమితంగా ఉండేవి. ఎక్కడో మూలనో, సందుగొందుల్లో ఎంతో రహస్యంగా ఈ వ్యాపారం జరిగేది. మాదకద్రవ్యాలు విక్రయించేవారు కానీ, వాడకం దార్లు కానీ పోలీసులు అంటే హడలెత్తిపోయేవారు. పట్టుబడితే అటు జైళ్లల్లోనే జీవితం ముగిసిపోతుందన్నట్లుగా భయపడేవారు. రానురాను ఆ భయభక్తులు సన్నగిల్లడం, చట్టంలో ఉన్న లొసుగులతో తప్పించుకోవచ్చుననే ధీమా పెరగడంతో క్రమేణ ఒక వ్యూహం ప్రకారం వాడకందార్లను పెంచుకుంటున్నారు. వాస్తవంగా తెలంగాణరాష్ట్రం వరకుపరిశీలించినా నూతన ముఖ్యమంత్రి మాదకద్రవ్యాలను ఉక్కుపాదంతో అణచివేస్తామని, రాష్ట్రంలో ఎక్కడా మత్తుపదార్థాల వ్యాపారం కానీ, వినియోగం కానీ జరగకూడదని తీవ్రంగానే హెచ్చరించారు. అందుకు తగినట్టుగా యంత్రాంగాన్ని సమాయత్తం చేస్తున్నారు. దాడులు జరుగుతున్నాయి. పట్టుకుంటున్నారు. అయినా ఇవి ఆగడంలేదు. నిన్న హైదరాబాద్‌లో ప్రముఖ హోటల్‌లో జరిగిన డ్రగ్‌పార్టీ వ్యవహారంలో సరఫరాదారున్ని సైబరాబాద్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. హోటల్ నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. కొందరిని అరెస్టు చేశారు. మరోప్రముఖ సినీ డైరెక్టర్‌ను విచారణకు పిలిపిస్తున్నారు. అక్కడ ఎంతో కాలంగా డ్రగ్‌పార్టీలు జరుగుతున్నట్లు దర్యాప్తులో వెలుగు చూసింది. ఈ మాదకద్రవ్యాల విషవలయంలో ప్రధానంగా బలైపోతున్నది యువతీయువకులే. ఇటీవలకాలంలో ఏడు, ఎనిమిదితరగతులు చదువుతున్న అన్నెంపున్నెం ఎరుగని విద్యార్థులను కూడా ఒక పథకం ప్రకారం ఈ విషవలయంలోకి దించుతున్నారు. సమాజంపై ఇంతటి ప్రభావం చూపుతున్నా పటిష్టమైన చర్యలు తీసుకోవడంలేదు. పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ముఖ్యంగా మాదకద్రవ్యాలతోసహా పట్టుబడుతున్నకేసుల్లో తిరుగులేని సాక్ష్యాలు సేకరించి రుజువులతో న్యాయస్థానాల ముందు నిందితులను ఉంచినేరాలు నిరూపించడంలో దర్యాప్తు అధికారులు విఫలమవుతున్నారు. అధికశాతం కేసులు న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. దీంతో మళ్లీ,మళ్లీ నేరాలు చేసేందుకు నిందితులు వెనుకాడడం లేదు. అంతే కాదు పటిష్టంగా వ్యవహరించకపోవడం వల్లనోలేక చట్టంలో ఉన్నలొసుగులో ఏమోకానీ చిన్నపాటి శిక్షలతోజైలుకు వెళ్లినా తిరిగి వచ్చి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. ఈ మహమ్మారిని పారద్రోలేందుకు నార్కోటిక్ విభాగమేకాదు స్థానికపోలీసుల సహకారం కూడా ఎంతోఅవసరం. స్థానిక పోలీసులను ఇందులో భాగస్వాములను చేయాలి. ఏదిఏమైనా మానవజీవనంతో ఆటలాడుకుంటున్న ఈ మాదకద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపాల్సిన తరుణమిది. అంతేకాదు వీటిని నిరోధించే విషయంలో బాధ్యతఅంతా పాలకులపై వదిలిపెట్టకుండా స్వచ్ఛందసంస్థలు, ప్రజాస్వామ్యవాదులు అందరూ కలిసికట్టుగా పోరాడాల్సిన తరుణమిది.

ఔన్నత్యం గల వ్యక్తి ఎన్ని సంవత్సరాలు జీవించవచ్చుననే దాని కంటే ఎంతటి ఉన్నత విలువలు పాటిస్తున్నామనే విషయానికే ప్రాధాన్యతిస్తాడు.



సెనెకా

కోపం ఒక ఘనత అనుకొని, లాభం అనుకొని దానికి లొంగిపోయిన వారికి, అందువల్ల కలిగే కీడు అనుభవించక తప్పదు.



తిరువళ్లువర్

# మితిమీరుతున్న కార్చిచ్చు ప్రమాదాలు

**ఉష్ణమండల వర్షారణ్యాల్లో లేదాఆకురాల్చే అడవుల్లోని ఉష్ణో గ్రత జోన్‌ల్లో అరుదుగా కార్చిచ్చులు సంభవిస్తుంటాయి. అయితే ఎక్కువ వర్షపాతం, పటిష్టమైన శీతోష్ణస్థితి కలిగిన అతి శీతల ప్రాంతాల్లో పెరిగే కోనిఫెరస్ అడవుల్లో నిత్యం హరితవనాలతో ఉండేప్రాంతాల్లో అంతగా మంటలు వ్యాపించకపోయినా, వేడి,పొడారే ప్రదేశాల్లో చెట్ల చిటారుకొమ్మలు మంటలకు బలైపోతున్నాయి. గాలి, ఇంధనం ఈ రెండూ పొడిగా ఉంటేనే మంటలు వ్యాపిస్తాయి. యూకలిప్టస్, ఓకు వంటి నిత్యహరిత వృక్షాల పచ్చని ఆకులు మండేతత్వం కలిగిన మైనపు పూతలతో ఉంటాయి. పచ్చదనం ఉన్నప్పటికీ భయంకరంగా జ్వాలలు రేపుతుంటాయి. ఒకసారి మంటపుడితే గంటకు 15కిమీ వేగంతో గాలివాటుబట్టి మంటలువ్యాపిస్తాయి. వాతావరణం మారే వరకు ఇంధనం అయిపోయేవరకు మంటలు వ్యాపిస్తూనేఉంటాయి.**



కనుకుల యాదగిరి రెడ్డి

ప్రపంచానికి అవసరమైన ఆక్సిజన్‌లో 20 శాతం ప్రాణవాయువును అమెజాన్ అడవులు అందిస్తుంటాయి. అందుకే ఈ అడవులను ప్రపంచానికి ఊపిరితిత్తులుగా అభివర్ణిస్తుంటారు. దక్షిణ అమెరికాలోని బ్రెజిల్, పెరూ, కొలంబియాల్లో విస్తరించిన ఈ అడవులు జీవ వైవిధ్యానికి పెట్టింది పేరు. బ్రెజిల్ వాయువ్య ప్రాంతం నుంచి పెరు, కొలంబియా, వెనిజులా, ఈక్వెడార్, బొలీవియా, గయానా, ఫ్రాన్స్ వరకు లక్షలాది కిలోమీటర్ల విస్తీర్ణంలో ఇవి వ్యాపించి ఉన్నాయి. అయితే బ్రెజిల్ పరిధిలోని ఈ అడవుల్లోనే తరచుగా అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్రపంచంలోని జీవ వైవిధ్యంలో 10శాతం ఈ అడవుల్లోనే ఉంది. ఇలాంటి అడవులు తరచుగా దావాగ్నికి గురికావడం అత్యంత విషాదకరం. సహజంగా నిప్పంటుకునే లక్షణం ఈ అడవులకు లేకపోయినా, తరచుగా ఎందుకు దహించుకుపోతున్నాయన్నది ప్రశ్నగా మిగిలింది. చాలావరకు మానవ కల్పిత చర్యలే ఈ అడవులు దగ్ధం కావడానికి దారి తీస్తున్నాయని అనేక సంఘటనలను బట్టి తెలుస్తోంది. ఇటీవల చిలీ ద్వీపకల్పంలో అడవులు కార్చిచ్చుకు బలికావడం, దాదాపు 200 మంది వరకు ప్రాణాలు కోల్పోవడం తెలిసిందే. మనదేశంలోనూ అడవులను కార్చిచ్చు ప్రమాదాలు 52 శాతంవరకు పెరిగాయని కౌన్సిల్ ఆన్ఎనర్జీ, ఎన్విరానమెంట్ అండ్ వాటర్ విశ్లేషణ వెల్లడించింది. గత యేడాది 2023లో కూడా అగ్నిప్రమాదం అంటే ఎరుగని గోవాలోని తేమ అడవుల్లో, కర్ణాటక,ఒడిశా, ఉత్తరాఖండ్ అడవుల్లోనూ కార్చిచ్చు సంఘటనలు సంభవించాయి. ఎల్‌నినో వాతావరణ పోకడవల్ల కూడా పొడివాతావరణం ఏర్పడి అడవుల్లో కార్చిచ్చు చెలరేగడానికి దోహదం చేస్తుందని ప్రపంచ వాతావరణ సంస్థ చెబుతోంది. మధ్య,తూర్పు ఉష్ణమండల పసిఫిక్ మహాసముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు వేడెక్కడానికి ఎల్‌నినో వాతావరణానికి సంబంధం ఉంటుంది. అయితే భారత దేశంలో అడవులు తగులబడే సంఘటనల్లో చాలావరకు మానవ కల్పితమైనవిగానే ఉంటున్నాయి. అకాల అధిక ఉష్ణోగ్రతలు, లోటువర్షపాతం, ఇవన్నీ వృక్షసంపద తీవ్రమైన పొడిబారడానికి దారితీస్తాయి. ఫలితంగా అగ్నిప్రమాదాలు వేగంగా వ్యాపించడానికి కారణమవుతుంది. వచ్చే ఐదేళ్లలో ప్రపంచం 1.5 డిగ్రీల ఉష్ణోగ్రత స్థాయి పరిధిని అధిగమిస్తుందని ప్రపంచ వాతావరణ సంస్థ గత యేడాది మేలో తన నివేదికలో పేర్కొంది. అంటే రానున్న ఐదేళ్లలో ఉష్ణోగ్రత అసాధారణంగా పెరగడంతోపాటు అస్థిర వర్షపాత పోకడలు నెలకొని దుర్భిక్షానికి, వరదలకు దారి తీస్తుందని ఆ నివేదిక హెచ్చరించింది. అడవులు పొడిబారడం వల్లనే కాదు, మానవ చర్యల వల్ల ముఖ్యంగా స్థానికులు కొందరు తమ ప్రయోజనాల కోసం అడవులను తగులబెట్టడం జరుగుతోంది. అడవుల్లో ఎండిన ఆకులపై కాలిన సిగరెట్టు, బీడీల వల్ల కూడా పెద్ద ప్రమాదాలకు దారి తీసే సంఘటనలు ఎదురవుతుంటాయి. ఈ కార్చిచ్చు ప్రమాదాలన్నీ సహజమైనవి కావని, రైతులు తమ పొలాలను ఖాళీ చేయడానికి పంటలకోతల తరువాత మిగిలిన గడ్డిని, పొట్టను తగులబెడుతున్నారని ఉపగ్రహాల ద్వారా తెలిసిందని గత యేడాది మార్చిలో అప్పటి ఒడిశా అటవీ, పర్యావరణ శాఖమంత్రి పికె అమిత్ వెల్లడించడం ఈ సందర్భంగా ప్రస్తావించవలసి ఉంది. అలాగే గత యేడాది మార్చిలోనే తమిళనాడులోని కొడైకెనాల్ కొండల సమీపంలో భారీఎత్తున అడవులు దగ్ధమయ్యాయి. గోవా, అసోం, మణిపూర్ అడవుల్లో మంటలు చెలరేగాయి. మణిపూర్ పోలీసులు గతయేడాది మార్చిలో అడవిలో ఎండుగడ్డిని తగులబెట్టిన ముగ్గురు తేనె వేటగాళ్లను అరెస్ట్‌చేశారు. ఈ వేటగాళ్ల దుందుడుకు చర్యవల్ల మణిపూర్‌లోని ఆగ్నేయ భాగం తెంతకాంగ్లా చింగ్టోల్ అడవుల్లో మంటలు చెలరేగాయి. సాధారణంగా మార్చి నుంచి వేసవి



ప్రారంభమై అడవుల్లో కార్చిచ్చు ఏర్పడే పరిస్థితులు కనిపిస్తుంటాయి. గత యేడాది మార్చి 14నాటికే దేశంలో 337 కార్చిచ్చు సంఘటనలు సంభవించాయని ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ ప్రకారం తెలుస్తోంది. అరుణాచల్‌ప్రదేశ్‌లో 38,జార్ఖండ్‌లో 18, మణిపూర్‌లో 16, మేఘాలయలో 15, మిజోరంలో 44,ఒడిశాలో 147 కార్చిచ్చు ప్రమాదాలు జరిగాయి. ఏదేమైనా మనదేశంలో వేసవి కాలంలో అడవుల కార్చిచ్చు సంఘటనలు జరగడం పరిపాటిఅయింది. 2020 నవంబర్ నుంచి 2021 జూన్ వరకు కార్చిచ్చు సీజన్‌లో మోడెరేట్ రీసల్యూషన్ ఇమేజింగ్ స్పెక్ట్రో రేడియోమీటర్ (ఎమ్ఓడిఐఎస్) ఉపయోగించి 52,785 కార్చిచ్చు సంఘటనలను గుర్తించగా, ఎస్ఎన్‌పిపి-విఐఐఆర్ఎస్ (సుయోమీ-నేషనల్ పోలార్ ఆర్బిటింగ్ పార్టనర్‌షిప్-విజిబుల్ ఇన్‌ఫ్రారెడ్ ఇమేజింగ్ రేడియోమీటర్ సుయెట్) ఉపయోగించి 3,45,989 కార్చిచ్చు సంఘటనలను గుర్తించారు. పొడిబారి ఎండి,ఆకురాల్చే అడవుల్లో తీవ్రమైన కార్చిచ్చు సంఘటనలు సంభవిస్తుంటాయి. నిత్యం పచ్చగా ఉండే అడవుల్లో, పర్వత ప్రాంతాల సమశీతోష్ణ అడవుల్లో కార్చిచ్చు ప్రమాదాలు చాలా తక్కువగా ఉంటాయి. దేశంలోని అడవుల్లో 36 శాతం తరచుగా కార్చిచ్చు ప్రమాదాలకు దారితీసేవిగా ఉంటోంది. దాదాపు నాలుగుశాతం అడవులు తీవ్రమైన కార్చిచ్చు జోన్‌గా ఉండగా, ఆరుశాతం అడవులు చాలా భారీకార్చిచ్చు ప్రమాదాల జోన్‌గా ఉంటున్నాయి. ఫారెస్ట్ ఇన్వెంటరీ రికార్డులప్రకారం భారతదేశంలో 54.40శాతంఅడవులు, అప్పుడప్పుడు కార్చిచ్చులకు బలవుతుండగా, 7.49శాతం అడవులు మధ్యస్తంగా తరచుగా అగ్నిప్రమాదాలకు నెలవుగా ఉంటున్నాయి. 2.40 శాతం అడవులు అధికంగా కార్చిచ్చు సంభవించే స్థాయిల్లో ఉన్నాయి. కార్చిచ్చు కారణంగా చెట్టు, జీవ కణజాలం ప్రాణాంతక ఉష్ణోగ్రతకు బలైపోతుంది. చెట్టు బెరడు కిందనున్న ఫ్లోయెం,కాంబియం అనే జీవ కణజాలం నాశనమవుతుంది. 49డిగ్రీల సెంటిగ్రేడ్ (120 డిగ్రీలఫారన్‌హీట్)తో ప్రారంభమై ఒక గంటసేపు ఈ వేడి కొనసాగితే చెట్టు జీవకణజాలం మాడిమసైపోతుంది. చెట్లకలప పదార్థం జ్వలించే ఉష్ణోగ్రత సుమారు 343డిగ్రీల సెంటిగ్రేడ్ (650 డిగ్రీల ఫారన్‌హీట్) వరకు ఉంటుంది. అలాగే జ్వాల నుంచి వెలువడే ఉష్ణోగ్రత 870 నుంచి 980 డిగ్రీల సెంటిగ్రేడ్ (1600 నుంచి 1800డిగ్రీల ఫారన్‌హీట్)వరకు ఉంటుంది. ఉష్ణమండల వర్షారణ్యాల్లో లేదాఆకురాల్చే అడవుల్లోని ఉష్ణోగ్రత జోన్‌ల్లో అరుదుగా కార్చిచ్చులు సంభవిస్తుంటాయి. అయితే ఎక్కువ వర్షపాతం, పటిష్టమైన శీతోష్ణస్థితి కలిగిన అతిశీతల ప్రాంతాల్లో పెరిగే కోనిఫెరస్ అడవుల్లో నిత్యం హరితవనాలతో ఉండేప్రాంతాల్లో అంతగా మంటలు వ్యాపించకపోయినా, వేడి,పొడారే ప్రదేశాల్లో చెట్ల చిటారు కొమ్మలు మంటలకు బలైపోతున్నాయి. గాలి, ఇంధనం ఈ రెండూ పొడిగా ఉంటేనే మంటలు వ్యాపిస్తాయి. యూకలిప్టస్, ఓకు వంటి నిత్యహరిత వృక్షాల పచ్చని ఆకులు మండేతత్వం కలిగిన మైనపు పూతలతో ఉంటాయి. పచ్చదనం ఉన్నప్పటికీ భయం కరంగా జ్వాలలు రేపుతుంటాయి. ఒకసారి మంట పుడితే గంటకు 15కిమీ వేగంతో గాలివాటుబట్టి మంటలు వ్యాపిస్తాయి. వాతావరణం మారేవరకు ఇంధనం అయిపోయే వరకు మంటలు వ్యాపిస్తూనేఉంటాయి. ఈకార్చిచ్చు సంఘటనలను నివారించడంలో శాటిలైట్ఆధారిత రిమోట్ సెన్సింగ్ టెక్నాలజీ, జిఐఎస్ పరికరాలు సమర్థంగా పనిచేస్తున్నాయి. కెనడా ఫారెస్ట్ ఫైర్‌డేంజర్ రేటింగ్ సిస్టమ్ (సిఎఫ్ఎఫ్‌డిఆర్ఎస్)రూపొందించిన ఫైర్‌వెదర్ ఇండెక్స్ (ఎఫ్‌డబ్ల్యుఐ) ఆధారంగా ఇవి పనిచేస్తున్నాయి. కార్చిచ్చు ప్రమాదాలుఎప్పుడు ఏసమయంలో సంభవిస్తాయో ముందుగా ఈవ్యవస్థలు అంచనా వేయగలుగుతున్నాయి. కార్చిచ్చులను నివారించడానికి మూడు దశలవారీగా సమర్థవంతమైన చర్యలుచేపట్టడం అవసరం. మొదట ఇంటర్నెట్, భౌగోళిక క్షేత్రస్థాయి సాంకేతికతలను అందిపుచ్చుకోవడం తప్పనిసరి. అగ్నిప్రమాదాలకు ముందు ఎక్కడైతే ప్రమాదాలు ఏర్పడే పరిస్థితులు ఉంటాయో అక్కడ సమగ్రమైన సమీక్షచేయాలి. ఈ సమాచారాన్ని కార్చిచ్చు నివారణ ప్రణాళికల్లో ఉపయోగించుకోవాలి. అగ్నిప్రమాద ఆధారిత హాట్‌స్పాట్ డేటాతోపాటు ఇతర ప్రాంతాలను పరిగణనలోకి తీసుకోవాలి. అడవుల్లో అభివృద్ధి పేరిట మౌలిక సదుపాయాలు కల్పించడం, అడవుల ఆధారంగా నెలకొన్న ఆర్థిక, సామాజిక అంశాలను సమగ్రంగా అధ్యయనం చేయడం అవసరం. రెండో అంశం అడవుల్లో మంటలను నివారించడానికి అటవీ శాఖ సిబ్బంది మాత్రమే సరిపోదు. అడవులకు ఆనుకునిఉన్న స్థానికప్రజల సహాయం ఎంతోముఖ్యం. తమ జీవనాధారం కోసం అడవులపై ఆధారపడే సమాజాలను అలాగే తరచుగా కార్చిచ్చులకు బలైనష్టపోతున్న బాధితులను కూడా ఈ ప్రమాదాల నివారణలో బాధ్యతలు అప్పగించడం సమంజసమవుతుంది. దేశంలో చాలా చోట్ల స్థానిక ప్రజా సమాజాల సహకారంతోనే కార్చిచ్చు ప్రమాదాలు నివారించగలుగుతున్నారు. ●

# జల వివాదాలకు ముగింపులేదా?

డాక్టర్ కోలాహలంరామ్ కిశోర్

తెలంగాణకు కృష్ణాజల్లాలో న్యాయమైన వాటాను సాధించే అంశంపై రేవంత్ రెడ్డి నూతన ప్రభుత్వం వెంటనే శ్రద్ధ చూపించాలి. తెలంగాణలో గత ప్రభుత్వంలో లోపాలు వెతకడానికి, చర్చించడానికి చాలా సమయంఉంది. ముందుగా తక్షణావసరాలపై నూతన ప్రభుత్వం చొరవచూపాలి. శ్వేతపత్రాలను విడుదల చేస్తూ ప్రాజెక్టుల చుట్టూ విమర్శలు, ప్రతి విమర్శలతో కాలక్షేపం చేయడంసరికాదు. కీలకమైన ట్రిబ్యు నల్‌కు సంబంధించిన అంశాలపై దృష్టిని సారించాల్సిన అవసరం ఉంది. వచ్చేనెల నుండే వాదనలు ప్రారంభం కావాల్సి ఉండగా అందుకు సంబంధించిన స్టేట్మెంట్ ఆఫ్ కేసుని ఇంతవరకు మన ప్రభుత్వం తరపున దాఖలు చేయలేదు. నూతన ప్రభుత్వం నుండి ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరపకపోవడంతో ఇంటర్ స్టేట్ విభాగం అధికారులు ఏం చేయాలో తెలియని సంధిగ్ధ స్థితిలోఉన్నారు. కరవు వర్షపాతం లాంటి పరిస్థితులతోపాటు సాగుకు యోగ్యమైన భూములు క్యాచ్మెంట్ ఏరియా విస్తీర్ణం తదితర అంశాల వారీగా ట్రిబ్యునళ్లు నదీ జలాల్లో వాటాలను కేటాయిస్తాయి. అందుకు విరుద్ధంగా కేవలం అప్పటికే వినియోగంలో ఉన్నకృష్ణా జలాలను మాత్రమే ఎపి పునర్విభజన చట్టం2014లోని సెక్షన్ 89ప్రకారంప్రాజెక్టులవారీగా ఎపి, తెలంగాణకు జలాలను కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం గతంలో బ్రిజేష్ కుమార్‌కు మార్గదర్శకాలను జారీ చేసింది. కానీ ఆ మార్గదర్శకాలతో తెలంగాణకు ఒరిగింది ఏమీ లేదు. అంతరాష్ట్ర జలవివాదాలు చట్టం 1956లోని సెక్షన్ మూడు ప్రకారం ట్రిబ్యునల్ విచారణ చేసే అధికారం కల్పించాలని సుదీర్ఘ పోరాటం చేసింది. దీంతో దిగివచ్చిన కేంద్రం సెక్షన్ మూడు ప్రకారం కృష్ణాజలాలను పంపిణీ చేయాలని కృష్ణాజల వివాద ట్రిబ్యునల్-2కు గత యేడాది అక్టోబర్ నెలలో నూతన మార్గదర్శకాలను జారీ చేసింది. ఉమ్మడి



ఎపికి కేటాయించిన జలాలను ఇరురాష్ట్రాల మధ్య పునఃపంపిణీ చేయాలని, గోదావరి డైవర్షన్ ద్వారా వచ్చే 45 టిఎంసిల నీటి విషయాన్నికూడా తేల్చాలని ట్రిబ్యునల్ సిఫారసుచేసింది. దీనితో నూతన మార్గదర్శకాల ప్రకారం విచారణ చేపట్టేందుకు బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్-2సిద్ధమైంది. తెలంగాణకుఅత్యంత కీలకమైన కృష్ణాజలాల్లో న్యాయమైన వాటా సాధన కోసం ట్రిబ్యునల్ ఎదుట వాదనలను వినిపించాలి అంటే మన రాష్ట్ర ప్రభుత్వం అంతర్ రాష్ట్ర అంశాల్లో అనుభవజ్ఞులైన సమర్థులైన అధికారులు, సహాయకులను ఇంటర్ స్టేట్ విభాగంలో నియమించాలి. వారికి ఈ ఎన్సీ జనరల్ ఎప్పటికప్పుడు దిశానిర్దేశనం చేస్తూ ఉండాలి. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండాపోయింది. శ్వేత పత్రం తయారీ, మేడిగడ్డ పర్యటనపై దృష్టిసారించి సమావేశాన్ని నిర్వహించి, వారికి దిశనిర్దేశం చేసినందుకు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవటం అవగాహన లోపమా? నిర్లక్ష్యమా అర్థంకావటంలేదు. మరొకవైపు ఇంటర్ స్టేట్‌విభాగం చీఫ్ ఇంజనీర్ మోహన్‌కుమార్ ఇటీవలే నెలరోజులు సెలవుపై వెళ్లడంతో ప్రభుత్వ బాధ్యతలను ఈఎంసి జనరల్ వద్దవిధులు నిర్వహిస్తున్న చీఫ్ ఇంజినీర్‌కు అప్పగించింది. తెలంగాణ తరపున ట్రిబ్యునల్ ఎదుటబలమైన వాదనలు వినిపించేందుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం సీనియర్ న్యాయవాదులను నియమించింది. కాని ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తమను కొనసాగిస్తుందా?లేదా?అనే సందిగ్ధంలో న్యాయవాదులు పడిపోయారు. ఆ న్యాయవాదులు విచారణకు సంబంధించిన అంశాలను పొందుపరచడానికి సందేహాన్ని వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుంది. నూతన ప్రభుత్వాన్ని నుంచి స్పష్టమైన హామీ ఇస్తేతప్ప ట్రిబ్యునల్‌కుసంబంధించిన అంశాలను ముట్టుకోకూడదనే భావనలో వారుఉన్నట్టు తెలుస్తుంది. అయినప్పటికీ అంతరాష్ట్ర జలవిభాగం అధికారులతోకానీ, న్యాయవాదులతోకానీ,రాష్ట్రప్రభుత్వం ఇప్పటివరకు సమావేశాన్ని నిర్వహించలేదు. దీంతో ఏంచేయాలో తెలీక అంతరాష్ట్ర జల విభాగం అధికారులు దిక్కుతోచనిస్థితిలో ఉన్నారు. కొత్త ప్రభుత్వం ఎంతత్వరగా నిర్ణయాలను తీసుకుంటే అంత మంచిది. ●

# ప్రజావాక్కు



## ఉద్యోగుల ఆవేదన పట్టేదెవరికి?

రాష్ట్రవ్యాప్తంగా విద్యాశాఖలో వివిధ విభాగాలలో గత 15ఏళ్లుగాసుమారు 22వేలమంది వివిధహోదాలలో పని చేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారు. కుటుంబాన్ని కూడా పోషించుకోలేక పస్తులుంటున్నారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని గతంలో ప్రభుత్వానికి ఎన్నో వినతిపత్రాలు ఇచ్చినా స్పందన శూన్యం అని వాపోతున్నారు. 2023 ఆగస్టు 17 నుంచి 45 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో, ప్రదేశాల్లో సామూహిక,రిలే నిరాహార దీక్షలుచేశారు. అధికారులకు ఎన్నోసార్లు వినతి పత్రాలను సమర్పించారు. దీక్షలు విరమించి విధుల్లో చేరితేనే చర్చలు జరుపుతామని గత ప్రభుత్వం ప్రకటించడంతో విధులలో చేరారు. ఉద్యోగ భద్రత కల్పించి సమాన పనికి సమానవేతనం చెల్లించేలా ఏర్పాటుచేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## నిజం నిలకడ మీద తెలుస్తుంది

ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని కోల్పోయి పది సంవత్సరాలు అవుతోంది. పదిసంవత్సరాలలో ఎపిలో జరిగిన ఏ ఎన్నికల్లోను కాంగ్రెస్ గెలవలేకపోయింది. కనీసం ఖాతా తెరవలేకపోయింది. ధరావత్తును దక్కించుకోలేకపోయింది. ఎపిలో కాంగ్రెస్ పార్టీకి ఇలాంటి దయనీయమైన పరిస్థితిఎప్పుడూ ఎదురుకాలేదు. రాష్ట్రాన్ని అడ్డగోలుగా విడగొట్టి రెండు ముక్కలు చేయడమే కాంగ్రెస్ పార్టీ ఈ స్థితికి కారణం. కాంగ్రెస్ ఈ విషయంలో తప్పు చేసింది. అయితే కాంగ్రెస్‌తోపాటు బిజెపి, టిడిపిలు కూడా తప్పు చేశాయి. అయితే ఆ పార్టీలకి ఎటువంటి నష్టం జరగలేదు.

-ఎం.ఎస్.శర్మ, హైదరాబాద్

## ఉచితంగా ట్రైనింగ్ ఇవ్వాలి

నిరుద్యోగ సమస్యకి కొత్త పరిష్కారం లభించాలంటే వేరే రంగాలపై దృష్టిపెట్టాలి. స్వయం ఉపాధి, వ్యవసాయం, విదేశీయానం లాంటి వాటిపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి. ఉద్యోగం లేకపోతే అన్నీ ఆగిపోతాయి. ఆదాయం చాలా అవసరం. వివాహం, సంతానం వగైరా ఉద్యోగం ఉంటేనే వీలుపడుతుంది. స్వయం ఉపాధి విద్యతో సంబంధం లేకుండా ప్రతీ వ్యక్తి తనకు నచ్చిన, వచ్చిన రంగాలలో ప్రభుత్వం ఉచితంగా ఆరు నెలల ట్రైనింగ్ ఇవ్వాలి.

-శశిధర్, విశాఖపట్నం

## స్వార్థ ప్రయోజనం వీడాలి

జగన్ ప్రభుత్వం అధికారం చేపట్టిన పిదప ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లపై ఉక్కుపాదంమోపి వారి కోర్కెలపై ఆందోళన చేసేందుకు అవకాశం ఇవ్వకుండా అణచివేస్తోంది. ఈ విషయంలో ఉద్యోగసంఘాల కార్యాచరణ నానాటికీ తీసికట్టు గాఉన్నాయి. చలో విజయవాడకార్యక్రమానికి ఉవ్వెత్తున 'సిద్ధం' కాగా తాత్కాలికంగా వాయిదా వేయడం నాయకులు చేతకానితనానికి నిదర్శనంగా కనిపిస్తోంది. పదమూడు లక్షల మంది సంక్షేమం కంటే ప్రభుత్వ పెద్దల అడుగులకు మడుగులొత్తడమే నాయకుల ఎజెండాగా మారింది. కనీసం కరవుభత్యం బకాయిలనూ సాధించుకోలేని దౌర్భాగ్యస్థితిలో రాష్ట్ర జేఎసి ఉండడం నేతల చేతగాని తనానికి నిదర్శనం. నాయకత్వం వహించేవారుస్వార్థప్రయోజనాలకుస్వస్తిపలకకపోయినట్లయితే సభ్యులకు రక్షణ కల్పించవలసిన సంఘాలు కాలగర్భంలో కలిసిపోవడమే కాకుండా, నాయకులు చరిత్ర హీనులుగా నిలవగలరు.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

## ప్రజలు గుణపాఠం చెప్పేనా?

అధికారంలోఉన్నన్నాళ్లు పేదవారికోసం ఏమిచేయలేదు. తమ పార్టీ వారి కోసం డబ్బులున్న వారికోసమే అన్ని చేశారు. బిఆర్ఎస్ పథకాల ఫలాలను వారే అందుకున్నారు. అందుకే బిఆర్ఎస్ ఓడి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. వచ్చీ రాగానే పేద ప్రజలకు సేవచేయడంలో వేగాన్ని కనబరుస్తూ రెండు గ్యారెంటీలను అమలు చేసింది. మిగిలిన నాలుగు గ్యారెంటీల అమలు కోసం ప్రజాపాలన ప్రారంభించింది. అర్హులైన వారి నుంచి దరఖాస్తులను స్వీకరించింది. వారం రోజుల్లో లక్షలాది మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరందరికి ప్రభుత్వం న్యాయం చేయాలి. సంక్షేమ ఫలాలు అందించడానికి కృషి చేయాలి. ప్రతిపక్షాల వారు చాలా తొందర పడుతున్నారు. తాము చేయలేని పనులను చేస్తున్నందుకు కాంగ్రెస్‌పార్టీని విమర్శిస్తున్నారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## పరిశోధనలు జరగాలి

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖలలో విద్యవైద్యం వ్యవసాయం పంచాయతీరాజ్ అన్ని రకాల సంస్థలలో ఆయా శాఖలలో వివిధస్థాయిలలో ఉద్యోగాలుచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులను ఆయా శాఖలో నూతన సంస్కరణలు చేపట్టాలి. సంస్థల అభివృద్ధికి అవసరమైన సలహాలను సూచనలను ఇవ్వడానికి పరిశోధనలను ప్రభుత్వ సంస్థలు నిర్వహించాలి.

-రాపాక రవీందర్, జనగామ

# నాయకుల మాట తీరులో మార్పు రావాలి



డాక్టర్ సంగని మల్లేశ్వర్

భారత రాజకీయాలు నిరాశావాదంలో కూరుకుపోయాయి. ఆశావాదం మచ్చుకు కూడా కనిపించడం లేదు. నిరాశావాదం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేవ్యవస్థల మూలుగలను పీల్చేస్తుంది. మేలైన ప్రజాస్వామ్యం దాపరికంలేని తత్వం, ప్రజాస్వామ్య ఆవరణలో నిజాయితీగా చర్చించడం ఇలాంటి రాజకీయాలకు వెన్నెముక. ఈ సందర్భంలో రాజకీయ పార్టీలు నిర్దేశిత ప్రమాణాలను పాటించాలి. ఉత్తమ రాజకీయాలకు కట్టుబడి ఉండవలసిన రాజకీయ పార్టీలు దిగజారుడు ధోరణి ప్రదర్శిస్తున్నాయి. వ్యక్తిగతంగా నాయకులు, రాజకీయ పార్టీలు దాపరికం లేకుండా మర్యాదకరంగా వ్యవహరించాలని సమాజం కోరుకుంటుంది. తద్వారా రాజకీయ నాయకులు, పార్టీలు తమను, తాము కాపాడుకోవడంతో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం సాధ్యం అవుతుందని భావిస్తారు. బిఆర్ఎస్‌పై కాంగ్రెస్, కాంగ్రెస్‌పై బిజెపి, బిజెపిపై కాంగ్రెస్, కాంగ్రెస్ బిఆర్ఎస్ మాట్లాడుతుంటే అమ్మో బయట నిలబడి ఈ కారుకూతలు వింటుంటేనే కంగారుపుడుతోంది. ప్రజాస్వామ్య వ్యవస్థ మెరుగైంది అనడం అది అందరి ఆశయం అయినందువల్ల కాదు. అది ఉత్తమ రాజకీయ ఆచరణ మీద ఆధారపడింది. ప్రభుత్వం ఏర్పాటు చేసి 80 రోజులన్న సంగతి మర్చిపోయి పరుష పదజాలంతో ఇరుకున పెట్టే ప్రయత్నం చేయడాన్ని ప్రజలు అసహించుకుంటున్నారు. పైగా ముఖ్యమంత్రిని చిన్న, పెద్ద తేడా లేకుండా చౌకబారుగా మాట్లాడడం, ఒర్వలేమి పిశాచి దేశం మూల్గులను పీల్చేసెనోయ్ అని మహాకవి గురజాడ అన్నారు. దశాబ్దంగా అధికారం చెలాయించిన పార్టీకి ఆరు గ్యారెంటీల పేరుతో జనహిత కార్యక్రమాలు విపక్షాలకు కాకా పుట్టిస్తున్నాయనే విమర్శ ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత శ్వేతపత్రం పేరుతో, స్వేద పత్రం పేరుతో ఒంటి కాలిపై లేస్తూ దిగజారిపోయి మాట్లాడుతున్నారు. అసెంబ్లీలో ఒకరిమీద ఒకరు వ్యంగ అస్త్రాలు విసురుకుంటున్నారు. స్వార్థంతో వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారు. గతప్రభుత్వం తొమ్మి




దేళ్లలో మమ్ములను కఠిన హీనంగా చూశారని, మాట్లాడనిచ్చే వారు కాదని చెప్పుకుంటూనే అదే పంథాలో మేమేం తక్కువేమీ కాదన్నట్టుగా కాలుదువ్వుతున్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో ప్రతిపక్షం ప్రజల పక్షాన లేవనెత్తడం సహజం. అయితే సభలో ప్రతిపక్షం వ్యవహరిస్తున్నతీరు ప్రతీకార్చేతో వ్యవహరిస్తున్న మాదిరిగా బయటి ప్రపంచానికి కన్పించింది. ప్రతిపక్ష పార్టీకి అడిగే హక్కు ఉన్నప్పటికీ, అసెంబ్లీ వేదికగా సభ నడిచిన రోజుల్లో చెప్పుల ఉచ్చారణ, మాట్లాడే భాషపై ప్రజలు ఈసడించుకుంటున్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి గత ముఖ్యమంత్రిని అవహేళన చేశాడని అన్నారు. అన్యభాషలు హక్కుగా మాట్లాడిన అధికార, విపక్ష నేతలకు తెలంగాణలోని చైతన్యవంతమైన ప్రజలు ప్రజాకోర్టులో బాసింగాలు కట్టడం ఖాయం. అధికారం ఉంది కదా అని విర్రవీగితే తెలంగాణ సమాజం పాతాళంలోకి తొక్కుతుంది. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న వక్రభాషలు, మాతృభాషకు గ్రహణమై పట్టిపీడిస్తున్న అజ్ఞాన గ్రహణ చీకట్లను తొలగించాల్సిన అవసరం ఉంది. మాతృభాష, సాహసం వదిలి, బూతు సాహిత్యానికి పట్టం కడుతున్నారు. నిత్యం మనం నాలుక మీద ఉండే వేమన పద్యాలకు బదులు బూతు పద్యాలు చదువుతున్నారు. వెక్కిరింతలతో ఒకరిపై మరొకరు నోరుపారేసుకోవడం చూసి జనాలు ముక్కన వేలేసుకుంటున్నా నేతల తీరులో పెద్దగా మార్పు కన్పించడం లేదు. మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ముఖ్యమంత్రి తిట్టుకోవడం చూస్తే ప్రజాస్వామ్యం సిగ్గుపడుతుంది. ఏ భాష ఏది ఏమి వేషమురా, ఈ భాష ఈ వేశమెవరి మెప్పుకోసమురా అన్న 'కాళోజి' మాటలను గుర్తు చేసుకోవాల్సి వస్తుంది. అయితే నేతలు బూతుపురాణంలో పిహెచ్‌డి చేశారనే చర్చ మొదలైంది. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్యన చౌకబారు విమర్శలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. పదవులకు గౌరవం ఇవ్వకుండా అహంకారం నెత్తికెక్కి ఎదురు దాడి చేస్తే ప్రజలు క్షమించరు. రాజకీయాలలో భాష సభ్యతతో ఉండాలనేది మర్చిపోయి, సహనానికి కూడా హద్దులుంటుందనేది గ్రహించక, ఇంగితజ్ఞానం లోపించి సంబోధించడం ప్రజలు జీర్ణించుకోవడం లేదు. ప్రస్తుత ముఖ్యమంత్రి ఇప్పుడు బాధ్యతగల సిఎం కనుక తొక్కుడుబండకు ఉన్నంత ఓపిక తెచ్చుకుంటే కానీ ప్రజల మన్ననలు పొందలేరు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పార్టీల గెలుపు కోసం ఇంకా వికృతభాష వినాల్సి వస్తుందో, ఎన్ని సినిమాలు చూడాల్సి వస్తుందోనని ఆందోళన చెందుతున్నారంటే అతిశయోక్తికాదు. ●

## ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# సొంతపార్టీలకు షాకిచ్చిన ఎమ్మెల్యేలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** రాజ్యసభలో ఖాళీకానున్న 56 స్థానాలకు నోటిఫికేషన్ విడుదల కాగా అందులో 41 స్థానాలు ఇప్పటికే ఏకగ్రీవం అయ్యాయి. ఈ నేపథ్యంలోనే మిగిలిన 15 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఈ 15 స్థానాలకు కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్‌లలో ఎన్నికలు నిర్వహించారు. ఈ క్రమం లోనే రాజ్యసభ ఎన్నికల పోలింగ్‌లో క్రాస్ ఓటింగ్ జరిగినట్లు వార్తలు వెలువడుతున్నాయి. ఈ సందర్భంగానే పలు పార్టీలకు క్రాస్ ఓటింగ్ ప్రభావం చూపిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇందులో భాగంగానే హిమాచల్ ప్రదేశ్‌లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి షాక్ ఇచ్చినట్లు సమాచారం. ఉత్తరప్రదేశ్‌లో బిజెపికి అనుకూలంగా ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఓటు వేయగా కర్ణాటకలో మాత్రం బిజెపికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఉత్తరప్రదేశ్‌లో 10 రాజ్యసభ స్థానాలకు ఓటింగ్ జరిగింది. ఈ పది స్థానాలకు బిజెపి 8 మంది అభ్యర్థులను పోటీలో నిలిపింది. సమాజ్‌వాది పార్టీ ముగ్గురిని బరిలో ఉంచింది. అయితే యూపిలో ఏడుగురు సమాజ్‌వాది పార్టీ ఎమ్మెల్యేలు బిజెపికి అను కూలంగానే క్రాస్ ఓటింగ్ చేసినట్లు తెలుస్తోంది. ఇక హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ అక్కడ బిజెపికి అనుకూలంగా క్రాస్ ఓటింగ్ జరగడం పెను సంచలనంగా మారింది. హిమాచల్‌ప్రదేశ్‌లో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలతో పాటు మరో ముగ్గురు ఇండిపెండెంట్లుకూడా బిజెపికి మద్ద తుగా ఓటు వేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ పార్టీ తరఫున రాజ్యసభ అభ్యర్థిగా పోటీలోఉన్న అభిషేక్ సింఘ్వీకి నిరాశ తప్పలేదు. ఇక కర్ణాటకలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఓటు వేయడం సంచలనంగా మారింది. రాజ్య సభ ఎన్నికల్లో బిజెపి, జెడిఎస్ కూటమికి గట్టి షాక్ తగిలింది. బిజెపికి చెందిన ఎమ్మెల్యే ఎస్‌టి సోమశేఖర్ కాంగ్రెస్ అభ్యర్థి అజయ్‌మాకెన్‌కు ఓటేసినట్లు తెలుస్తోంది. మరో ఎమ్మెల్యే శివరాం హెబ్బర్ ఓటింగ్‌కు దూరంగా ఉండిపోవడం కూడా బిజెపికి ఎదురుదెబ్బగా మారింది. దీంతో కాంగ్రెస్ 3 స్థానాల్లో విజయం ఖాయం కాగా బిజెపికి ఒకచోట గెలిచే అవకాశం ఉంది. కర్ణాటక బిజెపిపై గత కొన్ని రోజులుగా అసంతృప్తితో ఉన్న ఈ ఇద్దరు రెబల్ ఎమ్మెల్యేలు ఎస్‌టి సోమశేఖర్, శివరాం హెబ్బర్ గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీతో సన్నిహితంగా ఉన్నట్లు తెలుస్తోంది. రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ నేపథ్యంలో ఎస్‌టి సోమశేఖర్‌పై చట్టప్రకారం చర్యలు తీసుకునే అంశంపై స్పీకర్‌తో మాట్లాడ తామని విపక్షనేత, కర్ణాటక మాజీ ఉపముఖ్య మంత్రి ఆర్ అశోకా తెలిపారు. ఓటింగ్ అనం తరం విలేకరులతో మాట్లాడిన ఎస్‌టి సోమశేఖర్ ఈ రాజ్యసభ ఎన్నికల్లో తన మనస్సాక్షికి అనుగుణంగానే ఓటు వేశానని చెప్పడం మరిన్ని ఊహాగానాలకు దారి తీస్తోంది.



## రష్యాకు ఉత్తర కొరియా ఆయుధాలు!

**సియోల్,ఫిబ్రవరి 28:** ఉత్తర కొరియా నుంచి భారీగా మందుగుండు,ఆయుధాలు రష్యాకు చేరుకొన్నట్లు సమాచారం. ఈ విషయాన్ని దక్షిణ కొరియా కూడా ధ్రువీకరిస్తోంది. ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యాకు అండగా ఉత్తరకొరియా అధినేత కిమ్ నిలబడ్డారు. తాజాగా ఈవిషయం మరోసారి రుజువైంది. గతే డాది జులై మొదలు కొని ప్యాంగ్యాంగ్ నుంచి దాదాపు 6,700 షిప్పింగ్ కంటైనర్లలో ఆయుధాలు, మందు గుండు సామాగ్రిని మాస్కోకు తరలించినట్లు తెలుస్తోంది.ఈ విషయాన్ని దక్షిణ కొరియా చెబుతుంది.ఆ దేశ మంత్రి షిన్ ఒన్ సిక్ ఇటీవల మీడియాతో మాట్లాడుతూ ఈ కంటైనర్లలో 30 లక్షలు 152 ఎంఎం శతిఘ్ని గుండ్లను 5,00, 000 వరకు 122 ఎంఎం రౌండ్స్ గానీ తర లించి ఉండొచ్చని పేర్కొన్నారు.ముడి పదార్థాలు, విద్యుత్తు కొరత కారణంగా ఉత్తర కొరియాలో ఆయుధ కర్మాగారాలు సామర్థ్యంలో 30 శాతం మేరకు పనిచేస్తున్నాయి. కానీ, రష్యాకు తరలించే గుండ్లను మాత్రం ఏకంగా ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. రానున్న కాలంలో ఉత్తర కొరియా మరో ఉపగ్రహాన్ని కక్ష్యలోకి చేర్చనున్నట్లు తెలుస్తోంది. దీనికి రష్యా పూర్తి స్థాయి సహకరిస్తోందని ఆరోపించారు. వైమానిక ఇతర పరికరాలు సాంకేతికతను కిమ్ సర్కారు అడుగుతోంది. మరోవైపు అమెరికా విదేశాంగ శాఖ లెక్కలు మాత్రం ఇంత కంటే అధికంగా ఉన్నాయి. గత సెప్టెంబర్ మొదలు కొని ఉత్తర కొరియా నుంచి దాదాపు 10 వేల కంటైనర్లలో ఆయుధాలు రష్యాకు సరఫరా అయినట్లు అవి చెబుతున్నాయి. దీనికి ప్రతిగా ప్యాంగ్యాంగ్‌కు 9,000 కంటైనర్లలో ఆహార పదార్థాలను మాస్కో సరఫరా చేసినట్లు తెలుస్తోంది. వీటితో ఆ దేశంలో ధరలను అదుపు చేసినట్లు సమా చారం. ఇటీవలే కిమ్-పుతిన్ స్నేహం మరోసారి ప్రపంచానికి తెలిసింది. వ్యక్తిగతంగా ఉత్తర కొరియా అధినేత వాహనాలంటే చాలా ఇష్టం. ఆయన వద్ద అత్యంత విలాసవంతమైన కార్లు చాలా ఉన్నాయి. సెప్టెంబర్‌లో రష్యా పర్యటనక వెళ్లిప్పుడు పుతిన్ కారు ఆరస్ సెనెట్ లిమోసి న్‌ను కిమ్ ఆసక్తిగా పరిశీలించారు. దీన్ని గమ నించి పుతిన్ ఆయన్ని కారులో ఎక్కించుకొని స్వయంగా డ్రైవ్ చేసినట్లు కథనాలు వెలువ డ్డాయి. ఆ తర్వాత అదేకారును ఆయన బహు మతిగా పంపారు. కిమ్ దగ్గర మెర్సిడెస్, రోల్స్ రాయిస్‌వంటి పలులగ్జరీకార్లు ఉన్నట్లు సమా చారం. వాస్తవానికి వీటిని ఉత్తర కొరియాకు ఎగుమతి చేయడంపై ఐరాసనిషేధం విధించింది. తాజాగా పుతిన్ కారు పంపడం సైతం ఆంక్షల ఉల్లంఘన కిందికే వస్తుందని అంటున్నారు.



## అక్రమ మైనింగ్ కేసులో అఖిలేష్ యాదవ్‌కు సిబిఐ సమన్లు

**లక్నో, ఫిబ్రవరి 28:** ఉత్తరప్రదేశ్ మాజీ సిఎం, సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్‌యాదవ్‌కు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ బుధవారం సమన్లు జారీ చేసింది. అక్రమ మైనింగ్ కేసుకు సంబంధించిన విచారణ కోసం ఫిబ్రవరి 29న కార్యాలయంలో హాజరు కావాలని ఆదేశించింది. అఖిలేష్ యాదవ్‌ను ఈ కేసులో సాక్షిగా సిబిఐ గురువారం ప్రశ్నించనున్నది. కాగా, ఉత్తర ప్రదేశ్‌లోని ఏడు జిల్లాలైన షామ్లీ, కౌశాంబి, ఫతేపూర్, డియోరియా, సహరాన్ పూర్, హమీర్‌పూర్, సిద్ధార్థనగర్‌లో అక్రమ మైనింగ్ కేసులు నమోదయ్యాయి. 2012,2016 మధ్య ప్రభుత్వ అధికారులు నియమాలు, నిబంధన లను ఉల్లఘించి మైనింగ్ సైట్‌లను కొందరికి అక్రమంగా కేటాయించినట్లు సిబిఐ ఆరోపిం చింది. ఎన్‌జిటి ఆదేశాలను ఉల్లంఘించి మైనింగ్ హక్కులు ఇచ్చినట్లు అభియోగాలు మోపింది. 2012,2013 జూన్ మధ్య మైనింగ్ శాఖ నిర్వహించిన అఖిలేష్ యాదవ్‌ను సాక్షిగా విచారణకు రావాలంటూ సిబిఐ సమన్లు జారీచేసింది.

## గగన్‌యాన్ వ్యోమగామి నాభర్తే

### వెల్లడించిన ప్రముఖ నటి



**తిరువనంతపురం, ఫిబ్రవరి 28:** గగన్‌యాన్ యాత్రకోసం ఎంపికైన వ్యోమగామి ప్రశాంత్ నాయర్ తన భర్తేనని ప్రముఖనటి లీనా వెల్లడిం చారు. ఈ మేరకు ఆమె ఇన్‌స్టాలో పోస్టు పెట్టారు. భారత్ ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన తొలి మానవసహిత అంతరిక్ష యాత్ర 'గగన్ యాన్'కోసం ఎంపికైన నలుగురు వ్యోమ గాముల పేర్లను నిన్న ప్రధాన నరేంద్ర మోడీ ప్రకటించారు.ఇందులో ఒకరైన గ్రూప్ కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్ తాను ఇటీవల వివాహం చేసుకున్నట్లు ప్రముఖ మలయాళ నటి లీనా వెల్లడించారు. గగన్‌యాన్ బృందాన్ని ప్రధాని ప్రకటించిన కొద్ది గంటల తర్వాత లీనా ఈ విషయాన్ని ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచు కున్నారు. 'ఫిబ్రవరి 27న మన ప్రధాని మోడీ తొలి 'ఆస్ట్రోనాట్ వింగ్స్'ను ఎయిర్‌ఫోర్స్ ఫైటర్ పైలట్, గ్రూప్ కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్‌కు అమర్చారు. ఇది మనదేశానికి, కేరళ రాష్ట్రానికి, వ్యక్తిగతంగా నాకు ఎంతో గర్వించ దగ్గ విషయం.

వృత్తిపరంగా కొన్ని కారణాల వల్ల ఓ విషయాన్ని ఇప్పటి వరకు రహస్యంగా ఉంచాల్సి వచ్చింది. దాన్ని చెప్పేందుకు ఇంత కంటే గొప్ప సమయం ఉండదు.ఈ ఏడాది జనవరి 17న నేను ప్రశాంత్‌ను వివాహం చేసుకున్నా. మాది పెద్దలు కుదిర్చిన వివాహం. సంప్రదాయ పద్ధతిలో కొద్ది మంది అతిథుల సమక్షంలో జరిగింది' అని లీనా రాసుకొచ్చారు. తమ పెళ్లి ఫొటోతోపాటు, ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌తో కలిసి దిగిన చిత్రాలతో ఉన్న వీడియోను ఆమెపంచుకున్నారు. అయితే, ఈమె ప్రకటనపై ప్రశాంత్ కుటుంబ సభ్యుల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. 1976లో కేరళలో జన్మించిన ప్రశాంత్ .. ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో అన్ని విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ చాటి 'స్వోర్డ్ ఆఫ్ ఆనర్' దక్కించుకున్నారు.1998 డిసెం బరులో వాయుసేనలో ఫైటర్ ఫైలట్‌గా చేరారు. 3వేల గంటల ఫ్లయిర్ అనుభవాన్ని సాధించారు. 'కేటగిరి- ఏ' ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్ హోదా పొందారు. అమెరికాలోని యూఎస్ స్టాఫ్ కాలేజీలో శిక్షణ తీసుకున్నారు. ఇప్పుడు ప్రతిష్టాత్మక గగన్‌యాన్‌కు ఎంపికయ్యారు. ఇక, మలయాళ చిత్రసీమలో నటి, రచయిత, స్క్రిప్‌రైటర్‌గా లీనా గుర్తింపు తెచ్చుకున్నారు. మలయాళంతో పాటు హిందీ, తమిళ, తెలుగు భాషల్లో దాదాపు 175 చిత్రాల్లో అలరించారు. ఇటీవల విడుదలైన తెలుగు వెబ్‌సిరీస్ 'సైతాన్' లో ఈమె నటించారు. కాగా .. లీనాకు ఇది రెండో వివాహం. అంతకు ముందు అభిలాష్ కుమార్ అనే వ్యక్తిని పెళ్లిచేసుకోగా.. 2013లో విడాకులు తీసుకున్నారు.



## రాజీవ్ గాంధీ హత్యకేసు దోషి మృతి

**చెన్నై, ఫిబ్రవరి 28:** భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్యకేసులో జీవిత ఖైదు అనుభవించి విడుదలైన దోషి శాంతన్ గుండెపోటులో మృతి చెందాడు. మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ హత్యకేసులో జీవిత ఖైదును అనుభవించిన దోషుల్లో ఒకడైన శాంతన్ (55) మృతి చెందాడు. అనారోగ్యంతో తమిళనాడులోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అతడు బధవారం తెల్లవారు జామున గుండె పోటుతో ప్రాణాలు కోల్పోయాడు. శాంతన్ అలి యాస్ సుతేంద్రరాజా శ్రీలంకకు చెందిన వ్యక్తి. తిరుచిరాపల్లిలోని ప్రత్యేక శిబిరంలో ఉంటున్న అతడు లివర్ ఫెయిల్యూర్ కారణంగా రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఆసుపత్రిలో చేరాడు. చికిత్స పొందుతూ గుండెపోటుతో అస్వస్థతకు గుర య్యాడు. శాంతన్‌ను కాపాడేందుకు వైద్యులు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. బుధ వారం అతను మృతి చెందినట్లు ప్రకటించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని శ్రీలంకకు తరలించేందుకు చట్టపరమైన ఏర్పాటు కొనసాగుతున్నట్లు తెలిపారు.1991 మే 21న తమిళనాడులో శ్రీ పెరుంబుదూరులో జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న రాజీవ్ గాంధీపై థాను అనే ఎల్‌టిటిఇ ఉగ్రవాది ఆత్మాహుతి దాడికి పాల్పడింది. ఆ దుర్ఘటనలో రాజీవ్ గాంధీతోపాటు 14 మంది మృత్యువాత పడిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఏడుగురిని దోషు లుగా తేలుస్తూ కోర్టు మరణశిక్ష విధించింది. దోషుల్లో శాంతన్ కూడా ఒకడు. 2001లో పేరరివాళన్‌తోపాటు శాంతన్, మురగన్ మరణశిక్ష జీవిత ఖైదు తగ్గించింది. 2022లో శాంతన్‌ను సుప్రీం కోర్టు విడుదల చేసింది.

## ముర్కివాడను సందర్శించిన బిల్‌గేట్స్

### నివాసితులతో సంభాషణ

**భువనేశ్వర్, ఫిబ్రవరి 28:** అమెరికా కుబేరుడు, మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ ఒడిశాలో పర్యటించారు. బుధవారం ఉదయం భువనేశ్వర్‌లో ఒక మురికివాడను ఆయన సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో కలిసి మా మంగళ బస్తీలోని బిజూ ఆదర్శ్ కాలనీకి బిల్ గేట్స్ వెళ్లారు. మురికివాడ నివాసితుల యోగ క్షేమాలను అడిగి తెలుసుకు న్నారు. అక్కడ పనిచేసే మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులతో ఆయన మాట్లాడారు. కాగా, మురికివాడల నివాసితులకు భూమి హక్కులు కల్పించడంతోపాటు నీటి కనెక్షన్లు, మరుగుదొడ్లు, కరెంటు సదుపాయం వంటి వసతులు సమకూర్చడానికి బిల్‌గేట్స్‌కు చూపించినట్లు ఆ రాష్ట్ర డెవలప్‌మెంట్ కమిషనర్ అనుగార్గ్ తెలిపారు. స్లమ్ ఏరియాను మోడల్ కాలనీగా అభివృద్ధి చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం లోని వివిధ విభాగాలు బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి పనిచేస్తున్నాయని అన్నారు. సిఎం నవీన్ పట్నాయక్‌తో బిల్‌గేట్స్ సమావేశమవుతారని అధికారులు వెల్లడించారు.

## కర్ణాటక అసెంబ్లీలో పాకిస్థాన్ జిందాబాద్ నినాదాలు

### బాధ్యులను విడిచిపెట్టేది లేదన్న సిఎం



**బెంగళూరు, ఫిబ్రవరి 28:** రాజ్యసభ ఎన్నికల ఫలితాల సందర్భంగా కర్ణాటక శాసనసభలో జరిగిన సంఘటన ప్రస్తుతం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చ నీయాంశంగా మారింది. కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇచ్చిన అభ్యర్థి గెలుపొందడంతో ఆయన మద్దతుదారులు అసెంబ్లీలోనే సంబరాలు చేసుకున్నారు. ఈ క్రమంలోనే పాకిస్థాన్‌కు అనుకూలంగా నినాదాలు చేశా రనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ వ్యవహారం పెను దుమారం రేపింది. ఈ నినాదాలపై ప్రతిపక్ష బిజెపి తీవ్ర విమర్శలు వ్యక్తం చేసింది. దీంతో కర్ణాటక అసెంబ్లీలో చోటు చేసుకున్న ఘటనపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై విచారణకు ఆదేశించారు. దోషులుగా తేలిన వారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. కర్ణాటకలో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో 4 స్థానాలకుగాను మూడింటిని కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది. ఇక మరొక స్థానంలో బిజెపి విజయం సాధించింది. అయితే గెలిచిన ముగ్గురు కాంగ్రెస్ నేతల్లో ఒకరైన నసీర్ హుస్సేన్ గెలుపు తర్వాత ఆయన మద్దతుదారులు కర్ణాటక అసెంబ్లీలో సంబరాలు చేసుకున్నారు. ఈ క్రమంలోనే నసీర్ హుస్సేన్ మద్దతుదారులు 'పాకిస్తాన్ జిందాబాద్' అంటూ పాక్ అనుకూల నినాదాలు చేశారని బిజెపి నేతలు ఆరోపించారు. అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం బిజెపి చేస్తున్న ఆరోపణల్ని ఖండించింది. దీంతో రెండు పార్టీల మధ్య మరో కొత్త వివాదం వచ్చి పడింది. ఇక కర్ణాటక అసెంబ్లీలో నసీర్ హుస్సేన్ సన్నిహితులు, మద్దతుదారులు పాక్ అనుకూల నినాదాలు చేశారని బిజెపి నేతలు చేస్తున్న ఆరోపణలపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందించారు. ఈ నినాదాలు నిజమని ప్రతిపక్ష బిజెపి నిరూపిస్తే అలాంటి నినాదాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఈ ఆరోపణలపై ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ విచారణకు సిఎం ఆదేశించారు. కర్ణాటక అసెంబ్లీలోని వాయిస్ నివేదికను ఎఫ్ఎస్ఎల్‌కి పంపామని, దాని నివేదిక అందిన తర్వాత నిజానిజాలు తెలుస్తాయని సిఎం అన్నారు. ఈ వ్యవహారంలో ఎవరైనా దోషులుగా తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. కేవలం బిజెపి నేతలతోపాటు మీడియా కూడా అవే ఆరోపణలు చేసిందని, నిందితులు ఎవరైనా అలాంటి వారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని సిద్ధరామయ్య పేర్కొన్నారు. మరోవైపు ఇదే వ్యవహారంపై నాసిర్ హుస్సేన్ కూడా స్పందించారు. పాక్ అనుకూల నినాదాలు చేసిన వ్యక్తి ఎవరో తనకు తెలియదని, శత్రుదేశానికి అను కూలంగా నినాదాలు చేయడం సరికాదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆ నినాదాలను ఖండించిన నాసిర్ హుస్సేన్ అధికారులు దర్యాప్తుచేసి నిందితు లను గుర్తించాలని కోరారు. కర్ణాటక డిప్యూటీ సిఎం డికె శివకుమార్ మాట్లా డుతూ ఇది అంతా బిజెపి కుట్ర అని కొట్టిపారేశారు. ఇలా అసత్యాలు ప్రచారం చేసే వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ ఆరోపణలతో కర్ణాటక అసెంబ్లీలో బుధవారం గందరగోళం నెలకొంది.

## మణిపూర్‌లో అదనపు ఎస్పీ కిడ్నాప్

### ఆయుధాలు వదిలి పోలీసుల నిరసన

**ఇంఫాల్,ఫిబ్రవరి 28:** మణిపూర్‌లో అదనపు ఎస్పీ అపహరణకు గురికావడంపై ఆ రాష్ట్ర పోలీసు కమాండోలు నిరసన తెలిపారు. బుధ వారం కొద్దిసేపు ఆయుధాలను విడిచిపెట్టి విధులకు హాజరయ్యారు. నిన్న పశ్చిమ ఇంఫాల్ లోని అదనపు ఎస్పీ అమిత్ సింగ్‌తోపాటు మరొకరిని అపరించుకుపోయారు.ఈ ఘటనలో ఆ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం చోటు చేసు కుంది. ఏఎస్పీ అపహరణకు గురయ్యారనే సమాచారంతో అప్రమత్తమైన భద్రతా బలగా లను చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టి గంటల వ్యవధిలోనే ఆయన్ను విడిచినట్లు మణిపూర్ పోలీసులు ఓ ప్రకటనలో పేర్కొ న్నారు. దీనికినిరసనగా బుధవారం కమాండోలు ఆయుధాలను విడిచిపెట్టి నిరసన తెలిపారు. అంతకు ముందు వాహనం దొంగిలించారనే ఆరో పణలతో ఆరంబై టెంగోల్ గ్రూప్‌నకు చెందిన ఆరుగురు వ్యక్తులను ఏఎస్పీ అదుపులోకి తీసుకున్నారు. దీనిపై ఆగ్రహించిన వర్గం వారిని విడిచిపెట్టాలని డిమాండ్ చేస్తూ దాడికి పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో పరిస్థితులు అదుపులో ఉన్నట్లు తెలిపారు. మరోవైపు ఎసీన స్థాయి అధికారి అపహరణకు గురికావడంపై రాష్ట్ర హోంశాఖ అప్రమత్తమైంది.

గత వారం రాష్ట్రంలో కుకీలు-మైతేయ్‌ల మధ్య వైరానికి కారణమైన పేరాను తొలగిస్తున్నట్లు మణిపూర్ హైకోర్టు ప్రకటించింది.మైతేయ్‌లకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న అంశాన్ని పరిశీలించాలని గతేడాది మార్చి 27న కేంద్ర గిరిజనశాఖకు హైకోర్టు ప్రతిపాదన చేసింది. అయితే,వారికి రిజర్వేషన్లు ఇవ్వొద్దని, నాగా, కుకీ-జోమీ తెగ డిమాండ్ చేశాయి. దీనిపై ఇరు వర్గాల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్నాయి.

## స్లగింగ్ రాకెట్‌ను ఛేదించిన భారత నేవీ

### గుజరాత్ తీరంలో 3,300 కేజీల డ్రగ్స్ స్వాధీనం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** భారత నౌకాదళం భారీ స్థాయిలో మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసు కుంది. నార్కొటిక్స్ కంట్రోల్ బ్యూరోతో ఈ సంయుక్త ఆపరేషన్‌ను నిర్వహించింది. అరే బియా సముద్రంలో భారీ అంతర్జాతీయ స్మగ్లింగ్ రాకెట్‌ను భారత నౌకాదళం ఛేదించింది. నార్కొ టిక్స్ కంట్రోల్ బ్యూరోతో జరిపిన సంయుక్త ఆపరేషన్‌లో భాగంగా 3,300 కేజీల మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకుంది. గుజరాత్ లోని పోర్‌బందర్ తీరంలో నౌక నుంచి వాటిని సీజ్ చేసింది.ఈ మధ్యకాలంలో ఈ స్థాయిలో డ్రగ్స్‌ను పట్టుకోవడం ఇదే తొలిసారని అధికా రులు పేర్కొన్నారు. నిన్న అనుమానా స్పదంగా భారత జలాల్లోకి ప్రవేశించిన ఒక చిన్నపాటి నౌకను గుర్తించిన అధికారులు వెంటనే దానిని ముట్టడించారు. దాని నుంచి 3089 కేజీల చరాస్, 158 కేజీల మెథామెఫ్తమైన్, 25 కేజీల మార్ఫిన్‌ను స్వాధీనం చేసుకున్నారు.ఐదుగురు వ్యక్తుల్ని అరెస్టు చేశారు. వారంతా పాకిస్థాన్ జాతీయులు.

## అమెరికన్లు ఇష్టపడే మహిళగా మిచెల్ ఓబామా



**వాషింగ్టన్, ఫిబ్రవరి 28:** అమెరికా మాజీ అధ్య క్షుడు బరాక్ ఒబామా భార్య, మాజీ ఫస్ట్‌లేడీ మిచెల్ ఒబామాకు రోజురోజు ఈ క్రేజీ పెరిగిపో తోంది. అమెరికన్లు ఇష్టపడుతున్న మహిళల్లో ఆమె టాప్‌ప్లేస్ కొట్టేశారు. మాజీ ఫస్ట్‌లేడీ హిల్లరీ క్లింటన్ ఆ స్థానం నుంచి 17 ఏళ్ల తరువాత తప్పుకోవాల్సి వచ్చింది.మిచెల్ ఒబామా ఇటీవల బికమింగ్ అనే స్వీయ చరిత్ర పుస్తకాన్ని రాశారు. ఇప్పుడు అది మార్కెట్‌లో బెస్ట్ సెల్లర్. 1025 మందికి నిర్వహించిన సర్వేలో ఆమెకు 15 శాతం ఓట్లు పడ్డాయి.

మాజీ ఫస్ట్ లేడీగా ఉన్న సమయంలో మిచెల్ అనేక సంక్షేమ కార్యకలా పాలు చేపట్టారు.మహిళల హక్కుల కోసం కూడా ఆమె తీవ్రంగా శ్రమించారు. వైట్‌హౌస్‌తో పాటు బయట కూడా ఆమె అనేక కేసుల్ని లీడ్ చేశారు. ఈ ఏడాది ఆరంభంలో యూగోవ్ నిర్వహించిన పోల్‌లో మిచెల్ ఒబామా ప్రపంచంలోనే సెకండ్ మోస్ట్ అడ్మైర్డ్ వుమెన్‌గా నిలిచారు. ఆ పోల్‌లో ఏంజలినా జోలి ఫస్ట్ ప్లేస్‌లో ఉన్నారు. గ్యాలప్ పోల్‌లో హిల్లరీ క్లింటన్ మూడవస్థానంలో నిలి చారు. రెండోస్థానంలో ఒప్రావిన్ ఫ్రే ఉన్నారు. ఆ జాబితాలో చోటు సంపాదించిన వారిలో మెలానియా ట్రంప్, క్వీన్ ఎలిజబెత్, ఎంజెలా మెర్కల్ ఉన్నారు.

## టెక్సాస్‌ను కముకున్న కార్చిచ్చు

### 60 కౌంటీల్లో విపత్తుగా ప్రకటన

**వాషింగ్టన్, ఫిబ్రవరి 28:** అమెరికాలో కారిచ్చులు విజృంభించాయి. టెక్సాస్ రాష్ట్రంలోని లక్షల ఎకరాల భూమిలోపచ్చదనాన్ని భస్మం చేశాయి. అమెరికా లోని టెక్సాస్ రాష్ట్రం దావాగ్నుల్లో చిక్కుకొంది.ఈ కార్చిచ్చులకు ఎండిపోయిన గడ్డి, గాలి తోడు కావడంతో చూస్తుండగానే రెండింత లయ్యాయి.వీటిల్లో పెద్దదాన్ని స్మోక్‌హౌస్ క్రీక్ ఫైర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ కార్చిచ్చు కాం ణంగా అక్కడి ప్రభుత్వం చాలా చిన్నచిన్న గ్రామాలను ఖాళీ చేయిస్తోంది. ఆ రాష్ట్ర గవర్నర్ గ్రెగ్ అబాట్ పరిస్థితిని సమీక్షించి 60 కౌటీల్లో విపత్తుగా ప్రకటించింది. దాదాపు 780 కిలోమీటర్ల పరిధితోని 2,00,000 ఎకరాల్లో ఉన్న వృక్షాలను ఈ అగ్నికీలలు దహించి వేశాయి. స్మోక్‌హౌస్ క్రీక్ ఫైర్ లక్షల ఎకరాలను, గ్రేప్‌వైన్ క్రీక్ ఫైర్ 30,000 ఎకరాలను,విండీ ద్యూసీ ఫైర్ 8,000 ఎకరాలు భస్మం చేశాయి. టెక్సాస్ ఏ అండ్ ఎం ఫారెస్ట్ సర్వీస్ ఈ కార్చిచ్చుకు కారణాలను మాత్రం వెల్లడించలేదు. రాష్ట్ర ఉత్తర భాగంలోని ఇరుగ్గా ఉండే ప్రాంతంలో ఈ అగ్ని వ్యాపిచడంతో తీవ్రత కూడా ఎక్కువగానే ఉంది. 'రాష్ట్ర ప్రజలు తమ కార్యక్రమాలను తగ్గించుకోవాలి. అప్రమత్తంగా ఉండాలి. ఆత్మీయులను రక్షించుకోవాలి' అని గవర్నర్ అబాట్ సూచించారు. వేర్వేరు ప్రాంతాల్లో కూడా మంటలు అంటుకొన్నట్లు తమకు సమాచారం వస్తోందని అధికారులు తెలిపారు. హెంప్‌హిల్, రాబర్ట్స్ కౌంటీ, కెనేడియన్‌టౌన్ నివాస ప్రాంతాల్లోకి కూడా మంటలు వ్యాపించాయి. అమెరికాలో దాదాపు 11మిలియన్ల మంది కార్చిచ్చు ముప్పునకు సమీపంలో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. జాతీయ రహదారులు పక్కన కూడా అగ్నికీలలు ఎగసి పడుతుండటంతో మూసివేశారు.

## సందేశ్‌ఖాలీలో దారుణాలు: నిర్మలా సీతారామన్



**కలకత్తా, ఫిబ్రవరి 28:** సందేశ్‌ఖాలీ నెలకొన్న పరిస్థితిని ఎత్తిచూపుతూ మమతా బెనర్జీ సర్కా రుపై కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ విమ ర్శలు గుప్పించారు.తృణమూల్ కాంగ్రెస్ అధికారంలోని పశ్చిమ బెంగాల్‌లో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతోందంటూ కేంద్ర మంత్రి నిర్మాలా సీతారామన్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ అవినీతి కారణంగా ఈ పరిస్థితి నెలకొందన్నారు. కోల్‌కతా బిజెపి అనుబంధ సాంస్కృతిక బృందం ఖోలాహవా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె దీదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. 'టీఎంసీ హయాంలో రాష్ట్రంలో అవినీతి, అశాంతి, దోపిడీ రాజ్యమేలుతున్నాయి. సందేశ్ ఖాలీ దారుణాల గురించి మాట్లాడుతుంటే నాకు వణుకు పుడుతోంది.

ఇంత జరుగుతున్నా.. ప్రభుత్వం దోషులను అరెస్టు చేయడం లేదు. మణిపూర్ అంశంపై వారు పార్లమెంట్‌లో ఎలాంటి ప్రశ్నలు లేవనెత్తారో గుర్తుంది. కానీ, ప్రస్తుతం సందేశ్ ఖాలీలో జరుగుతున్నది ఏంటీ? మహిళలపై లైంగిక వేదింపులకు పాల్పడి,వారి భూములను ఆక్రమించిన నిందితుడు, టిఎంసి నేత షాజహాన్ షేక్ ఎక్కడ ఉన్నాడో మీకు తెలుసు. లేదంటే వారం రోజుల్లో అరెస్టు చేస్తా మని ఎలా చెప్పగలిగారు?' అని దీదీ సర్కారును ప్రశ్నిం చారు. తమ మంత్రులను తప్ప ఇతరులను సందేశ్‌ఖాలీని సందర్శించేందకు టిఎంసి ప్రభుత్వం అనుమతించడంలేదని ఆరోపించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ హామీ పథకం నిధులను కేంద్రం వెనక్కు తీసుకుంటోందని సిఎం మమతా బెనర్జీ చేసిన ఆరోపణలకు ఆమె ఈ సందర్భంగా బదులిచ్చారు.

రాష్ట్రంలో 25 లక్షలమంది నకిలీ జాబ్ కార్డులున్నాయని.. అలాంటప్పుడు కేంద్రం నిధులను ఎలా విడుదల చేయగలదన్నారు. ఇది ప్రజలు సొమ్ము.. ప్రైవేటుఆస్తి కాదంటూ దుయ్య బట్టారు. తమ రాజకీయాల ద్వారా టీఎంసీ ప్రభుత్వం రాష్ట్రంలో 'ఆయుష్మాన్ భారత్ ' పథకాన్ని అమలు చేయడం లేదన్నారు.

## దేశంలో ఒక్కరోజులో కరోనా కేసులు 181

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఫిబ్రవరి28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొన సాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 181 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఒకరు మృతి. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50, 29,455కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44, 95,056మంది కోలు కోగా 914 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,485కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## ఫిషింగ్ హార్బర్ కార్గో ఫోర్ట్ - తీరంలో పనులు మొదలుపెట్టిన సర్కార్... తీరప్రాంత అభివృద్ధికి మరో ముందడుగు....



నరసాపురం రూరల్.... ప్రభాతవార్త : ఈ ప్రాంతం మత్స్య ఉత్పత్తులు ను ఎగుమతులు చేయడానికి ఫిషింగ్ ఆర్బర్, కార్గో ఫోర్ట్ నిర్మాణం దోహదపడుతుందని రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు నరసాపురం మండలం తీర ప్రాంతమైన చిన్న మైనవాని లంక లో రూ: 430 కోట్లతో నిర్మించే ఫిషింగ్ హార్బర్ కార్గో పోర్టు సివల్ నిర్మాణం పనులు బుధవారం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 8, ఫిషింగ్ హార్బర్ కార్గో పోర్ట్ నిర్మాణా పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. జిల్లా లో మత్స్యకారుల చిరకాల కల కోరిక నెరవేరుతుందని అన్నారు. మత్స్య ఉత్పత్తులు ఎగుమతులు సహకారం తో పాటు తీర ప్రాంత గ్రామాలు అభివృద్ధి చెందనున్నాయి అన్నారు. మత్స్య ఉత్పత్తులు ఎగుమతుల లో మన రాష్ట్రం అగ్రగామిగా ఉంది అన్నారు. మత్స్య ఉత్పత్తులు ను ఎగుమతులు చేయడానికి ఫిషింగ్ హార్బరు, కార్గో పోర్టు నిర్మాణం దోహద పడుతుంది అన్నారు. ఇక్కడ కూడా నిర్మాణం వేగంగా పూర్తి చేసి వినియోగం లోకి తీసుకువస్తాం అన్నారు. రాష్ట్రంలో 974 కిలోమీటర్లు సముద్ర తీర ప్రాంతం ఉ ఒడగా మన జిల్లా లో నరసాపురం మండలంలో 19, కిలోమీటర్లు సముద్ర తీర ప్రాంతం ఉందన్నారు. మనకు ఉన్న వనరులు అభివృద్ధి చేసుకొనుటకు ఈప్రాంతంలో రూ:430, కోట్లతో ఫిషింగ్ హార్బర్,కార్గో పోర్టు నిర్మాణము చేయడం జరుగుతుందన్నారు. ఇక్కడ నుండి మత్స్య ఉత్పత్తులను ఇతర దేశాలకు పంపాలంటే కాకినాడ, విశాఖపట్నం, మద్రాసు, తీసుకు వెళుతున్నారు అన్నారు. చిన్న మైనవాని లంకలో కార్గో పోర్ట్ నిర్మాణము జరిగితే ఈ ప్రాంతం చేపలు,రొయ్యలు రైతులు మరియు సముద్ర జీవనం సాగించే మత్స్యకారులు ఇతర ప్రాంతాలకు ఇక్కడ నుండే ఎగుమతులు చేసుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.

## మధుర భాషను మరుగున పడనీయవద్దు...

### - అంతర్జాతీయ తెలుగు భాషా సదస్సులో వక్తల మనోభావం
### - పెనుగొండ కళాశాలలో తెలుగు నీరాజనం
### - పరిఢవిల్లిన తెలుగు పదజాలం







**పోడూరు.. పెనుమంట్ర. ప్రభాతవార్త :** :అమ్మ భాష అయినా తెలుగు భాషను బ్రతికించడంలో ప్రతి ఒక్కరూ ముందు వరుసలో ఉండాలని ఆదికవి నన్నయ యూనివర్సిటీ విశ్వవిద్యాలయం ఉపకులపతి కె. పద్మరాజు అన్నారు. బుధవారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ ఎస్ వి కె పి డాక్టర్ కేఎస్ రాజు, డిగ్రీ కళాశాలలో బుధవారం ఏర్పాటుచేసిన రెండవ అంతర్జాతీయ తెలుగు బాషా సదస్సు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో ప్రిన్సిపల్ డాక్టర్ వైవి అప్పారావు ప్రారంభ ప్రసంగంలో తెలుగు భాష అందమైన భాషని, అమ్మ నేర్పిన భాషని ప్రస్తుతం తెలుగు భాష మరుగున పడిపోవడం చాలా బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు భాషను కాపాడుకోవడానికి అందరూ కలిసి కృషి చేయాలని సూచించారు. తెలుగు సంపద సంచాలకులు, భారత ఉపగ్రహ సంస్థ ప్రతినిధి డాక్టర్ మూర్తి రేమెళ్ళ మాట్లాడుతూ ఇటువంటి ప్రపంచ స్థాయి తెలుగు భాష సదస్సును నిర్వహించడంపై స్థానిక డిగ్రీ కళాశాల యాజమాన్యానికి ప్రిన్సిపాల్ కి అభినందనలు అని తెలిపారు. మరుగున పడిపోతున్న తెలుగును బ్రతికించడం కోసం అందరూ నడుం కట్టాలని ఉద్ఘాటించారు.

**తెలుగు భాష పదజాలం మరుగున పడిపోతుంది:-** తెలుగు భాష పదజాలం రోజురోజుకు మరుగున పడిపోతుందని ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి కె. పద్మరాజు అన్నారు. ప్రస్తుత రోజుల్లో తెలుగు భాష దానికున్న పదజాలం మరుగునపడి అనేక భాషల్లో కలిసిపోతున్నాయని అన్నారు. పదాలకు వాటి అర్థాలు కూడా చాలామందికి తెలియదని, దానిని పరిరక్షణ కోసం కృషి చేయాలని కోరారు. పర్వత నేని సుబ్బారావు, వరప్రసాద్, సినీ గేయ రచయిత రసరాజు ఇలా వక్తులందరూ తెలుగు భాష గొప్పతనం, భాషకు ఉన్నటువంటి లోతు, భాష యొక్క పటిమ పూర్వకాలంలో తెలుగు భాషకు ఉన్నటువంటి ప్రావీణ్యత, ఎంతో మంది రాజులు తెలుగు భాషను పోషించినటువంటి విధానము దాని ఘనత అనేక విషయాలపై వక్తలు విశేషంగా వివరించారు. పెనుగొండ భాష్యం పాఠశాల బాల బాలికలు చేసిన అద్భుత నృత్య ప్రదర్శన తెలుగుతనం కళ్ళకు కట్టినట్లుగా కనపరిచారు. ఈ సదస్సులో కళాశాల అధ్యక్షులు పితాని సూర్యనారాయణ, కళాశాల సెక్రెటరీ కరెస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్ర రాజు, కళాశాల కోశాధికారి ఉదయగిరి లవ కుమార్, తాడి నాగి రెడ్డి, ఇలాంటి అంతర్జాతీయ సదస్సులు జరిపించడానికి అవకాశం ఇచ్చిన నన్నయ యూనివర్సిటీ, ఆంధ్ర యూనివర్సిటీ మరియు తెలుగు సంపద వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఇలాంటి అంతర్జాతీయ సదస్సులు ఇంకా మరెన్నో జరగాలని, ఆకాంక్షిస్తున్నామని యాజమాన్యం తెలియజేశారు. ఈ సదస్సులో యూనివర్సిటీ తెలుగు ఆచార్యులు డాక్టర్ కేవీ ఎన్ డి ప్రసాద్ మరియు తెలుగు విభాగ విద్యార్థులను అభినందించారు. ఈ సదస్సులో వార్త ఎడిటర్ ఎ. వి. వి ప్రసాద్, హైదరాబాద్ కేంద్రియ విశ్వవిద్యాలయం నడుపల్లె శ్రీ రామ రాజు, గరపాటి ఉమామహేశ్వరావు , తెలుగు భాష పండితులు డేనియల్ నేజర్స్, సినీ గేయ రచయిత రసరాజు, విశ్రాంత తెలుగు శాఖధిపతి రంకి రెడ్డి రామ్మోహన్ రావు, కళాశాల అధ్యాపకులు సురేష్ బాబు,కళాశాల సిబ్బంది అనేక కళాశాల నుంచి తెలుగు భాష పండితులు అధ్యాపకులు, కవులు విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.



## వైకాపా విముక్త ఏపీ కోసమే టీడీపి-జనసేన పొత్తు

### -తాడేపల్లిగూడెం ఉమ్మడి సభలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్






తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: రాష్ట్రాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కబంధ హస్తాలు నుంచి విముక్తి కల్పించడానికి తెలుగుదేశం-జనసేన పార్టీలు పొత్తు పెట్టుకున్నాయని ఆ రెండు పార్టీల అధినేతలు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లు తాడేపల్లిగూడెం ఉమ్మడి సభలో స్పష్టం చేశారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం నియోజకవర్గం ప్రత్తిపాడు లో తెలుగు జన విజయకేతనం జండా పేరుతో టిడిపి జనసేన పార్టీలు నిర్వహించిన ఉమ్మడి భారీ బహిరంగ సభ బుధవారం రాత్రి జరిగింది. ఈ సభలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ రాష్ట్రాన్ని కాపాడడం కోసం తమ రెండు పార్టీలు జతకట్టాయన్నారు. వైసీపీ నీ తరిమికొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. తాడేపల్లిగూడెం సభ చూస్తే తాడేపల్లి ప్యాలెస్ కంపించి పోతుందన్నారు. త్వరలో రాష్ట్రానికి నవోదయం కాబోతుందని చంద్రబాబు పేర్కొన్నారు. వచ్చే ఎన్నికలు రాష్ట్రానికి అత్యంత కీలకమన్నారు. ఒక వ్యక్తి అహంకారం వలన కలిగిన నష్టాన్ని ఒక సీనియర్ నేతగా తాను చూస్తూ ఊరుకోలేనన్నారు. తమది జనం కోరుకున్న పొత్తు అని, రాష్ట్రంలో వెలుగు నింపే పొత్తు అని చంద్రబాబు తెలియజేశారు. రాష్ట్రం పునర్నిర్మాణం కోసం తమతో చేతులు కలపాలని కోరారు. అపారమైన సహజ వనరులు ఉన్న జగన్ విధ్వంస పాలనతో రాష్ట్రం సర్వనాశనం అయిపోయింది అన్నారు. ప్రజా వేదికను కూల్చి పరిపాలన మొదలుపెట్టిన సైకో జగన్ అన్నారు. ఎన్నికలకు ముందు ముద్దులు ఎన్నికల తర్వాత పిడుగులు అన్నట్లుగా జగన్ పాలన ఉందన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో ఒక ఎమ్మెల్సీ కారు డ్రైవర్ను చంపి ఇంటికి డోర్ డెలివరీ చేశాడన్నారు. సొంత చెల్లెలు పుట్టుక పైన సోషల్ మీడియాలో పోస్టింగులు పెట్టించిన నీచుడు జగన్ అని విమర్శించారు. తెలుగు జాతిని ప్రపంచంలోనే నంబర్ వన్ గా నిలబెట్టాలనేది తాను, పవన్ కళ్యాణ్ కోరుకుంటున్నామన్నారు. జగన్ ది అట్టర్ ఫ్లాప్ సినిమా అని, దానికి సీక్వెల్ ఉండదని అన్నారు. టిడిపి జనసేన ది విన్నింగ్ టీమ్ అని, వైఎస్ఆర్సిపి స్లీపింగ్ టీమ్ అంటూ విమర్శించారు. ఒక కోటి 30 లక్షల మంది ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించి బాధ్యతగా అభ్యర్థులను ఎంపిక చేసామని చంద్రబాబు స్పష్టం చేశారు. తమ కూటమి అధికారంలోకి వస్తే బాదుడు లేకుండా సంక్షేమం అందిస్తామని, కోతలు లేకుండా పథకాలు ఇస్తామని, సంపదను సృష్టించి పేదలకే పంచుతామని ప్రకటించారు. త్వరలోనే టిడిపి జనసేన ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేస్తామన్నారు. అందరికీ సీట్లు ఇవ్వలేము గాని పనిచేసిన ప్రతి నాయకుడికి, కార్యకర్తకు న్యాయం చేస్తామని చెప్పారు. టిడిపి జనసేన పార్టీలు కొట్టే దెబ్బకు ఫ్యాన్ ముక్కలు ముక్కలైపోవాలన్నారు. పొత్తు గెలవాలి... రాష్ట్రం నిలవాలి... ఏపీ అన్ స్టాపబుల్.... అంటూ చంద్రబాబు తన ప్రసంగం ముగించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ సిద్ధం సిద్ధం అంటున్న జగన్ కు యుద్ధం అంటే ఏంటో చూపిద్దామన్నారు. ఈ ఐదేళ్ల పాలనలో అందరిని మోసం చేశాడని విమర్శించారు. మన పొత్తు 2024 ఎన్నికల్లో విజయానికి స్ఫూర్తి అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వైఎస్ఆర్సిపి గూండాలు, రౌడీలు దౌర్జన్యాలు చేస్తే మన జెండాను మడతపెట్టి కర్రతో ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఈ రాష్ట్రంలో రోడ్లమీద ఎక్కడికైనా రావాలంటే రోజులు పడుతుందని, అందుకే సినిమా డబ్బులతో కేజీ బియ్యం కూడా కొనుక్కోకుండా హెలికాప్టర్లకు ఖర్చు పెడుతున్నామన్నారు. జగన్ చెబుతున్నట్లు క్లాస్ వార్ క్యాప్వార్ కాదని పేర్కొన్నారు. ఈ రాష్ట్రాన్ని, ఐదు కోట్ల మంది ఆంధ్రులను జగన్ రెడ్డి, పెద్దిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, మిధున్ రెడ్డి, వై వి సుబ్బారెడ్డి లు దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. తమ జోలికి వస్తే వైసిపి గుండాల మక్కెలు విరగ్గొట్టి మడత మంచం లో పెడతామని పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి పొత్తులు పెట్టుకున్నామని, ఒకరికి ఒకరు సహకరించుకుంటేనే రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు బంగారు భవిష్యత్తు ఇవ్వగలమన్నారు. జగన్ వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడాలంటే తన దగ్గర టన్నులకొలది సమాచారం ఉందన్నారు. 40 సంవత్సరాల అనుభవం కలిగిన రాజకీయ ఉద్దండుడు చంద్రబాబును 53 రోజులు జైల్లో పెడితే తనకు చాలా బాధ వేసింది అన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ ఉండాలి గాని రాజధాని వికేంద్రీకరణ కాదని తమ కూటమి అధికారంలోకి వస్తే అమరావతి రాజధానిగా ఉంటుందని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. మూడుముక్కల ముఖ్యమంత్రి జగన్ అంటూ తీవ్ర స్థాయి లో విమర్శించారు. ప్రజల సొమ్ము ప్రజలకు పంచుతున్నావు, నువ్వు ఏమి దానం చేయడం లేదు కదా అంటూ విరుచుకుపడ్డారు.. తమ బలాన్ని అర్థం చేసుకునే 24 ఎమ్మెల్యే, మూడు ఎంపీ సీట్లకు సిద్ధపడ్డామన్నారు. జగన్ సమూహం జగన్ ఎన్ని తప్పులు చేసిన జగన్ ను సమర్థిస్తున్నప్పుడు నా సమూహం నన్ను ఎందుకు ప్రశ్నిస్తున్నారు అంటూ పవన్ కళ్యాణ్ తన మనోవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నించకండి, నాతో నడిచే వాళ్లే నా వాళ్ళు, నాతో నిలబడడం నేర్చుకోండి అంటూ పిలుపునిచ్చారు. తనకోసం ఏదో ఒక నియోజకవర్గంలో పది మంది పని చేసే వాళ్ళు ఉంటారు అనుకుంటే అలాంటివారు లేకపోవడం ఒకెంత విచారకరమన్నారు. అయినా తాను ఏదో ఒక నియోజకవర్గం కోసం పనిచేయడం లేదని రాష్ట్ర ప్రయోజనాల కోసం, దేశ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నాను అన్నారు. తనకు ముగ్గురు పెళ్ళాలు అని అయితే జగన్ అంతమానం నలుగురు పెళ్ళాలు అంటుంటాడని తనకు నాలుగో పెళ్ళాం జగన్ ఏమో అంటూ పవన్ కళ్యాణ్ చమత్కరించారు. 2024 ఎన్నికలకు ఈ వేదిక నుంచి మహా యుద్ధాన్ని ప్రకటిస్తూ శంఖారావం పూరిస్తున్నానని చెప్పారు. పొత్తు గెలవాలి... జగన్ పోవాలి.... హలో ఏపీ... బై బై వైసిపి.... అంటూ పిలుపునిచ్చారు. మనం గెలుస్తున్నాం... ప్రభుత్వాన్ని స్థాపిస్తున్నాం.... అంటూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ శ్రేణుల్లో ధైర్యాన్ని నింపారు. ఇంకా ఈ సభలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కే అచ్చం నాయుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, కొణతాల రామకృష్ణ, నరసాపురం ఎంపీ కనుమూరి రఘురామకృష్ణంరాజు, పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, తాడేపల్లిగూడెం నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన పార్టీ ల ఇన్చార్జిలు వలవల బాబ్జి, బొలిశెట్టి శ్రీనివాస్ తదితర నాయకులు మాట్లాడారు. ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణా జిల్లా లు నుంచి తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.



## అంగరంగ వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ





పెనుమంట్ర, ఫిబ్రవరి-28, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నూతన విగ్రహాలు, ధ్వజస్తంభ పున ప్రతిష్ట బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. స్వామి వారి విగ్రహ ప్రతిష్టలో భాగంగా ఆదివారం నుండి హెూమాలు, అభిషేకాలు స్వామి వారి గోవిందా మాల ధరించి పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. శనివారం స్వామి వారి విగ్రహాలు గ్రామం అంతా ఊరేగించి ఆదివారం నుండి ఆ విగ్రహాలుకు పూజలు మొదలు పెట్టారు. సోమవారం విగ్రహాలుకు శాంతి హెూమాలు, ఆవుపాలుతో అభిషేకాలు చేసారు. మంగళవారం విద్యా గణపతి ఆలయం నుండి సుమారు వెయ్యి మంది మహిళలు జలాన్ని తీసుకొని వచ్చి స్వామి వారికీ అభిషేకం చేశారు. బుధవారం ఉదయం నుండి శాంతి హెూమాలు జరిపి నూతన విగ్రహాలు, ధ్వజ సంభం ప్రతిష్ట జరిగింది. ఈ కార్యక్రమానికి సుమారు పది వేల మంది భక్తులు హాజరు అయ్యారు. పెద్ద ఎత్తున గ్రామ ఆడపడుచులు స్వామి వారిని దర్శిచుకొన్నారు. సుమారు పది హేను వేల మంది భక్తులు స్వామి వారి అన్న ప్రసాదం స్వేకరించారు. ఈ విగ్రహ ప్రతిష్టకు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, శ్రీధర్ స్వామీజీ హాజరు అయ్యారు అని దేవస్థానం చైర్మన్ చిన బాబు తెలిపారు. విగ్రహ ప్రతిష్ట ఇంత ఘనంగా జరిగినదుకు కమిటీ సభ్యులకు, భక్తులుకు, దాతలకు చినబాబు ప్రతేక అభినందనలు తెలిపారు. స్థానిక యూనియన్ బ్యాంక్ మేనేజర్ వర ప్రసాద్ తన సిబ్బందితో కలిసి సిబ్బంది భక్తులకు దద్దోజనం, మజ్జిగ పంపిణి చేశారు.

## లోపభూయిష్టంగా ఉన్న ఈ-చలానాలను రద్దు చేయాలి : ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ డిమాండ్



ప్రభాతవార్త-ఏలూరు :సీసీ.కెమెరాల ద్వారా ఈ-చలానాలను విధించడాన్ని నిలిపివేయాలని ఆటో, క్యాబ్ వాహనాలపై విధించిన ఈ-చలానాలను రద్దు చేయాలని జె.గోపి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఏలూరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ జి.స్వరూప రాణికి, ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.సూరిబాబు, జె.గోపి, చక్రాల అమర్ కుమార్ కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఫైర్ స్టేషన్ సెంటర్ సిగ్నల్స్ వద్ద గ్రీన్ లైట్ వెలిగి ఉఒడగానే చలానాలు విధిస్తున్నారని తెలిపారు. స్టాప్ లైన్, జీబ్రా లైన్, సీసీ.కెమెరాలు అత్యంత లోప భూయిష్టంగా, సాంకేతిక లోపాలతో, అస్తవ్యస్తంగా ఏర్పాటు చేయడం వలన డ్రైవర్లు ఈ-చలానాలకు బలైపోతున్నారని తెలిపారు. ఏలూరు నగరంలో పాత బస్టాండ్, ఫైర్ స్టేషన్, సిగ్నల్ వ్యవస్థ సాంకేతిక లోపాలతో, అస్తవ్యస్తంగా ఉందని స్టాప్ లైన్, జీబ్రా లైన్ మధ్య దాదాపు 15 మీటర్ల దూరం ఉన్నదని వీటిని వెంటనే క్రమబద్ధీకరించాలని జే.గోపి డిమాండ్ చేశారు. ఆటో మరియు క్యాబ్ వాహనాలపై 300 నుండి 30 వేల వరకు ఈ-చలానాలను విధించారని, దీనివలన డ్రైవర్లు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేశామని, కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించామని, పాత బస్టాండ్ వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టామని, ఏలూరు శాసనసభ్యులు ఆళ్ల నానికి వినతి పత్రాలు అందజేశామని, అయినప్పటికీ సమస్యలు పరిష్కరించకపోవడం చాలా దారుణమని విమర్శించారు. స్వయం ఉపాధి మార్గంగా ప్రభుత్వం ఎటువంటి సహాయం అందించకపోయినా, ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీల ద్వారా వాహనాలను కొనుక్కొని ప్రయాణికులకు సేవలందిస్తూ, కుటుంబ పోషణ చేసుకుంటున్న డ్రైవర్లకు ఈ-చలానాలు ఉరితాడులా మారాయని విమర్శించారు. డ్రైవర్ల పై విధించిన చలానాలను తొలగించి వారి జీవనోపాధిని కాపాడాలని, లేని పక్షంలో భవిష్యత్ కార్యాచరణకు సిద్ధమవుతామని చెప్పారు. దీనిపై స్పందించిన ఏఎస్పీ స్వరూపారాణి సమస్యలపై సంబంధిత అధికారుల ద్వారా విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చారని వారు అన్నారు.

## మహాశివరాత్రి కరపత్రాన్ని ఆవిష్కరించిన విప్, గ్రంధి శ్రీనివాస్



భీమవరం టౌన్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :వచ్చేనెల 8 న జరగనున్న మహాశివరాత్రి మహెూత్సవాలను పురస్కరించుకుని స్థానిక వీరమ్మ పార్క్ వద్ద ఉన్న శ్రీ పార్వతి సమేత భోగ లింగేశ్వర స్వామి వారి మహాశివరాత్రి కరపత్రాలను బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఆరోవ తేదీ నుండి ఈ మహెూత్సవాలు ప్రారంభమై 10వ తేదీ తో ముగియనున్నాయి. ఆరోవ తేదీన మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, అమ్మవారి కుంకుమ పూజ, స్వామివారిని అమ్మవార్లను పెండ్లి కుమారుడు పెండ్లి కుమార్తె చేయడం జరుగుతుందని ప్రముఖ పురోహితులు లాలు తెలిపారు. ఏడవ తేదీన లక్ష బిల్వార్చన, కుంకుమ పూజ, గణపతి హెూమం, ఎనిమిదో తేదీన స్వామివారికి అభిషేకం, 9వ తేదీన భారీ అన్న సమారాధన జరుగుతుందన్నారు. భక్తులు ఈ కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని తీర్ధ ప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కట్రెడ్డి సీతారామయ్య, ఎర్రంశెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ముప్పిడి రాముకు పీహెచ్‌డీ...గోల్డ్ మెడల్ ప్రదానం



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన ముప్పిడి రాముకు తెలంగాణా గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ చేతుల మీదుగా బుధవారం ఆంధ్రప్రదేశ్‌లో హస& కళలపై డాక్టోరోల్ రీసెర్చ్ డిగ్రీ గోల్డ్ మెడల్ అవార్డును అందుకున్నారు. హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 16వ స్నాతకోత్సవంలో ఆయన పీహెచ్‌డి బంగారు పతకాన్ని పొందడం జరిగింది. స్వర్ణ పతాక నర్రా కోటయ్య స్వర్ణ పతాకాన్ని చరిత్ర సంస్కృతి పురావస్తు శాస్త్రం తరపున శైలం ప్రాంగణంలో విద్యనభ్యసించిన పరిశోధక విద్యార్థి డాక్టర్ ముప్పిడి రాంబాబు (రాము) పొందడం జరిగింది. ఈయన చేసిన పరిశోధనకు విశ్వవిద్యాలయ ప్రత్యేక కమిటి ఆంధ్రప్రదేశ్‌లో చెక్క హస్త కళలుచారిత్రక దృక్పథం గురించి రాసిన గ్రంథాన్ని పరిశీలించి పరీక్ష నిర్వహించి ఎంపిక చేయడం జరిగింది. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పరిశోధన పరిశీలకులు, పర్యవేక్షకులు ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ టి.కిషన్‌రావు, ఆచార్య బట్టు రమేష్ తదితర గౌరవ ఆచార్యులు, రీసెర్చ్ స్కాలర్‌లు పలువురు రామును అభినందించారు. ఈ కార్యక్రమానికి జంగారెడ్డిగూడెం నుంచి రాము సోదరుడు ముప్పిడి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు శివ విజయలక్ష్మి, వనజ, ఝాన్సీ, వరలక్ష్మి తదితరులు హాజరై డాక్టరేట్ అవార్డు గ్రహీత రామును అభినందించారు. రాము ఈ సత్కారం పొందినందుకు జంగారెడ్డిగూడెం ప్రజలకే గర్వకారణం అని కొనియాడారు.

# మహిళా టైలర్లకు సన్మానం



పెనుమంట్ర, ఫిబ్రవరి-28, ప్రభాతవార్త: పెనుమంట్ర మండలం మార్టేరు వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం నేషనల్ టైలర్స్-డే వేడుకలు నిర్వహించడం జరిగింది. స్థానికంగా టైలరింగ్ వృత్తిలో ప్రావీణ్యం కలిగిన ఇద్దరు మహిళలు సబ్బవరపు విజయలక్ష్మి, కుడుపూడి గౌరీ లక్ష్మిలకు వివేకానంద పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానం చేసారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ గుడిమెట్ల రామారెడ్డి మాట్లాడుతూ మారుతున్న యుగంలో ప్రతి ఒక్కరు రెడీమేడ్ బట్టల వైపు మొగ్గుచూపుతున్న తరుణంలో దర్జీల యొక్క జీవితం కొంత ఇబ్బందులకు గురి అవుతోందని అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ వీరి జీవనోపాధి నిమిత్తం కానీ లేదా దర్జీల యొక్క వృత్తిని ప్రోత్సహించే దిశగా ఇటు ప్రభుత్వం అలాగే మనం కూడా ఆలోచించాలని తెలియజేశారు. స్కూల్ డైరెక్టర్ కోనాల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కుట్టుమిషన్ ను విలియం ఎలియాస్ హెూవే ఆవిష్కరించాడని గుర్తు చేశారు. ఆయన జన్మదినం సందర్భంగా మనం ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి-28వ తేదీన టైలర్స్ డే నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అలాగే విద్యార్థులు కూడా పాల్గొన్నారు.

# భాష్యం లో "జాతీయ సైన్స్ దినోత్సవ" వేడుకలు



పెనుమంట్ర, ఫిబ్రవరి-28, ప్రభాతవార్త: మండల కేంద్రం పెనుగొండ భాష్యం పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవమును ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ఎన్ వి అప్పారావు తెలిపారు. ముఖ్య అతిథిగా పరిసర ప్రముఖ మహిళా వైద్యురాలు డా.కలిదిండి అన్నపూర్ణ హాజరయ్యారు. ఆమె సివి రామన్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సైన్స్ ప్రదర్శన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం కలిదిండి అన్నపూర్ణ మాట్లాడుతూ విద్యార్థులందరికీ సైన్స్ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి సివి రామన్ గారి జీవిత విశేషాలను ఆయన విజ్ఞాన సాంకేతిక రంగంలో చేసిన కృషిని వివరించారు. అలాగే భారతీయ శాస్త్రవేత్తల యొక్క శక్తియుక్తులను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు ఇటువంటి సైన్స్ ప్రదర్శనలు వారిలో సృజనాత్మకతను పెంచి విజ్ఞానాభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను తిలకించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల జోనల్ ఇన్చార్జ్ ఏ శ్రీమన్నారాయణ రెడ్డి, చాంప్స్ ఇంచార్జ్ ప్రిన్సిపల్ శ్రీ ఎన్ వి అప్పారావు, ఉపాధ్యాయ- ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.


ఇండియన్ బ్యాంక్ | విశాఖపట్నం శాఖ
30-9-3, శారదా వీధి, దాబా గార్డెన్స్, విశాఖపట్నం, ఫోన్.0891-2568910

**స్వాధీనత ప్రకటన**

రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్స్ 8 మరియు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు / హామీదారులు: 1. శ్రీ కానుమిల్లి రామినీడు,** తండ్రి : వెంకటరావు, ఎమ్ఐజి-106, సుజాత నగర్, చిన్న ముషిడివాడ, పెందుర్తి, విశాఖపట్నం - 530051 **(ఋణగ్రహీత & తనఖాదారు). 2. శ్రీమతి కానుమిల్లి త్రిష,** భర్త : రామినీడు, ఎమ్ఐజి-106, సుజాత నగర్, చిన్న ముషిడివాడ, పెందుర్తి, విశాఖపట్నం - 530051 **(హామీదారు). 3. శ్రీమతి కానుమిల్లి వీర వెంకట లక్ష్మి,** భర్త : వెంకటరావు, ఎమ్ఐజి-106, సుజాత నగర్, చిన్న ముషిడివాడ, పెందుర్తి, విశాఖపట్నం - 530051 **(హామీదారు & తనఖాదారు)** వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.23,79,146/-** (అక్షరాల ఇరవై మూడు లక్షల డెబ్బై తొమ్మిది వేల నూట నలభై ఆరు రూపాయలు మాత్రమే) మరియు అంగీకరించిన రేటు ప్రకారం వడ్డీ మరియు డిమాండ్ నోటీసు తేదీ నుండి ఈ తేదీ వరకు ఛార్జీలు నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.06-12-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 మరియు 9 ప్రకారము **తేది.23-02-2024న** దిగువ పేర్కొన్న ఆస్థిని **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్థి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది.21.02.2024** నాటికి **రూ.23,44,179/-** (అక్షరాల ఇరవై మూడు లక్షల నలభై నాలుగు వేల నూట డెబ్బై తొమ్మిది రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**తనఖా ఆస్తులు - షెడ్యూలు**

**ఐటమ్ నెం.1:** పశ్చిమ గోదావరి జిల్లా, తణుకు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ ఆఫ్ జాయింట్ రిజిస్ట్రార్, తణుకు మండలం, కె. సావరం గ్రామం, ది టీచర్స్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ, ప్లాట్ నెం.45 వద్ద ఆర్.ఎస్.నెం.13/10 లోని 288.00 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు:** ప్లాట్ నెం.46, **పడమర :** ప్లాట్ నెం.44, **దక్షిణం :** ప్లాట్ నెం.56, **ఉత్తరం :** 18 అ॥ల సొసైటీ రోడ్డు.
**శ్రీమతి కె. వీర వెంకట సుబ్బలక్ష్మి గారికి చెందిన ఆస్తి.**

**ఐటమ్ నెం.2:** విశాఖపట్నం, పెందుర్తి సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, జివిఎమ్‌సి పరిధిలో, పెందుర్తి గ్రామం, సాధు మఠం, లయోలా కాలేజ్ దగ్గర, వుడా ఆమోదం పొందిన ఎల్‌పి. నెం. 17/2006 ప్రకారం గల ప్లాట్ నెం.45 వద్ద ఆర్.ఎస్.నెం.77/1బి, 2బి & 3బి లోని 206.00 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు:** లే అవుట్ ప్రహరీ గోడ, **పడమర :** ప్లాట్ నెం.46, **దక్షిణం :** ప్లాట్ నెం.44, **ఉత్తరం :** 40 అ॥ల వెడల్పు రోడ్డు.
**శ్రీ కానుమిల్లి రామినీడు గారికి చెందిన ఆస్తి.**

తేది : 23-02-2024 | సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం | ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం శాఖ




తాడేపల్లిగూడెంలో జనసేన - టీడీపీ ఆధ్వర్యంలో జరిగిన భారీ బహిరంగ సభకు నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో 300 కార్లతో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలతో భారీగా తరలి వెళ్లారు. **ప్రభాతవార్త నరసాపురం**

# జగనన్న ఆరోగ్య సురక్షతో సంపూర్ణ ఆరోగ్యం



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా ఉంటున్నారని, ఆరోగ్య ప్రదాత సీఎం జగన్మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా మనమంతా గెలిపించుకోవాలని జంగారెడ్డిగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి తెలిపారు. జంగారెడ్డిగూడెం పురపాలక సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు మున్సిపల్ మేనేజర్ కేవీ.రమణ అధ్యక్షత వహించారు. సభా కార్యక్రమాన్ని పట్టణ వైసీపీ అధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ ఆసరా ఆరోగ్యశ్రీ పథకాన్ని ఏర్పాటు చేశారన్నారు. వైస్‌చైర్మన్ ముప్పిడి అంజి మాట్లాడుతూ పట్టణంలో గత నాలుగున్నరేళ్ళుగా కాలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వాసుపత్రి కమిటి మెంబర్ రాపోలు భావన రుషి మాట్లాడుతూ త్వరలోనే ప్రభుత్వాసుపత్రికి ట్రామా కేర్‌సెంటర్ రానున్నదని తెలిపారు. సభలో కౌన్సిలర్లు దొంతు మాధవరావు, ఉగ్గం ప్రసాద్, నేకూరి కిషోర్, తీడా మహేష్, కఠారి సీతారాంబాబు, గూడపాటి రాధాకృష్ణ, కాసర సురేష్‌రెడ్డి, బత్తిన చిన్న, చిప్పాడ వెంకన్న, మహ్మద్ హాఫీజ్, కృష్ణారెడ్డి, పెప్సీ శ్రీను తదితరులు పాల్గొన్నారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఏర్పాటు చేసిన పలు వైద్య విభాగాలను చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మీతో పాటు పలువురు వైసీపీ నాయకులు, అధికారులు సందర్శించారు.

# వేల్పూరులో టైలర్స్ డే



అత్తిలి - ఫిబ్రవరి 28( ప్రభాత వార్త ):సమాజంలో మానవుని హుందాతనానికి తగ్గట్టుగా బట్టలు కుట్టే నాగరికత నేర్పిన వాడు టైలర్స్ అని వేల్పూరు గ్రామ సర్పంచ్ విశ్వనాథం కృష్ణవేణి అన్నారు. . టైలర్స్ డే సందర్భంగా వేల్పూరు టైలర్స్ వర్కర్స్ సంఘం ఆధ్వర్యంలో స్థానిక సాలిపేటలో కుట్టు మిషను రూపకర్త ఇలియాస్ హెూవే జయంతి సందర్భంగా సంఘ పతాకాన్ని సంఘం అధ్యక్షులు మల్లేశ్వర పు నాగరాజు ఎగరవేశారు. గ్రామ సర్పంచ్ కృష్ణవేణి ఇలియాస్ హెూవే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. అనంతరం సీనియర్ టైలర్స్ నందం శ్రీరాములు ని సన్మానించారు. ఈ సందర్భంగా టైలర్స్ వర్కర్స్ సంఘం గౌరవ అధ్యక్షులు బళ్ళ చిన వీరభద్ర రావు మాట్లాడుతూ అమెరికాలో 1819లో జన్మించిన హెూవే అతి చిన్న వయసులోనే కుట్టు మిషను యంత్రాన్ని కనిపెట్టి 1864లో ప్రపంచానికి అంకితిమిచ్చిన రోజుని టైలర్స్ డే గా జరుపుకుంటున్నారని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా నేటికీ కోట్లాదిమంది ఈ వృత్తిపై ఆధారపడి ఉపాధి పొందుతూ జీవిస్తున్నారని వీరభద్ర రావు అన్నారు. ఈ తరుణంలో ప్రతి గ్రామంలో రెడీమేడ్ దుస్తులను విక్రయించే షాపులు పుట్టగొడుగుల్లా విస్తరించిందని దీనికి తోడు కొత్తగా ఆన్ లైన్ వ్యాపారం విస్తరించి ఆన్లైన్లో ఆర్డర్ చేసుకున్న వస్తువు ని తమ ఇంటి వద్దకే కస్టమర్ కి డెలివరీ బాయ్స్ అందించడం వలన టైలర్స్ ఉపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టైలర్స్ కు సంక్షేమ పథకాలు అమలు చేసి ఆదుకోవడానికి రాబోయే ఎన్నికల్లో అధికార ప్రతిపక్ష పార్టీలు తమ రాజకీయ మేనిఫెస్టోలో చేర్చి అమలు చేయాలని వీరభద్ర రావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వాసా వెంకటేశ్వరరావు. తాడిశెట్టి వెంకటేశ్వరరావు. కరేళ్ల మల్లికార్జున రావు. కుడక వీరభద్ర రావు. రేవడి అంజి. కరేళ్ల రాంబాబు. కోటి చుక్కల నాగేంద్ర కుమార్.ఆనందం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభలో ఘనంగా నేషనల్ సైన్స్ డే



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : దేశాభివృద్ధికి సైన్స్ ఎంతో దోహదపడుతుందని, చిన్నారుల మెదడులో దాగి ఉన్న శాస్త్రీయ ఆలోచనలను కార్యరూపంలోకి వరకు తమ లక్ష్యమని ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూలు డైరెక్టర్ కాసర సుభాష్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూలులో నేషనల్ సైన్స్ డేను ఘనంగా నిర్వహించారు. తొలుత డైరెక్టర్ సత్యనారాయణరెడ్డి రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మూడు క్యాంపస్ విద్యార్థులు వారి వారి క్యాంపస్‌లలో రకరకాల ప్రాజెక్టులు చేసి చూపరులను ఔరా అనిపించారు. మూడు క్యాంపస్‌లలో కలిపి 350 ప్రాజెక్టులు ఆవిష్కరించడం మామూలు విషయం కాదని ప్రిన్సిపల్ కాసర సరోజారెడ్డి అన్నారు. ఇంత సమర్థవంతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంలో కృషి చేసిన సైన్స్ ఉపాధ్యాయులను, విద్యార్థులను సరోజారెడ్డి అభినందించారు.

# వాలంటీర్లకు వందనం కార్యక్రమం లో పాల్గొన్న మంత్రి కారుమూరి



అత్తిలి - ఫిబ్రవరి 28( ప్రభాత వార్త ):తణుకు మున్సిపల్ బాలగంగాధర్ తిలక్ ఆడిటోరియంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమానికి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇరగవరం మండలం, ఏలేటిపాడు గ్రామంలోని విగ్నేశ్వర స్వామి నూతన పునః ఆలయ విగ్రహ శిఖర ప్రతిష్ఠా మహెూత్సవ కార్యక్రమంలో మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఏలేటిపాడు గ్రామంలోని 1.50-లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన కెనాల్ రోడ్డును మంత్రి కారుమూరి ప్రారంభోత్సవం చేశారు. తణుకు పట్టణంలో ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ వీధి నందు శ్ సూపర్ స్పెషలిటీ డెంటల్ కేర్ హాస్పిటల్ (సూపర్ స్పెషలిటీ డెంటల్ కేర్) హాస్పిటల్ని మంత్రివర్యులు కారుమూరి వెంకట నాగేశ్వరరావు ప్రారంభోత్సవం చేశారు. చిట్టూరి సుబ్బారావు చౌదరి, నత్త కృష్ణవేణి, ఉండవల్లి జానకి, నూకల కనకదుర్గ, మేహార్ అన్సారి, మరిశెట్టి శంకర్, రుద్ర ధనరాజు, ఇందుగుపల్లి బలరాం, మంగిన సూర్య తదితరులు పాల్గొన్నారు.

# తాడేపల్లిగూడెం ఉమ్మడి సభకు టీడీపీ నాయకులు

నర్సాపురం ప్రభాతావర్త : పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలం పత్తిపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ మాజి ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు మరియు జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్





ఉమ్మడి సభకు నర్సాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పొత్తూరి రామరాజు అద్వర్యంలో జండా ఊపి 110 కార్లు 24 టెంపోలో అంబేద్కర్ విగ్రహానికి పులమావేసి సభకు బయల్దేరినా తెలుగుదేశం పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు

## జాతీయ సైన్స్ దినోత్సవం

అత్తిలి - ఫిబ్రవరి 28( ప్రభాత వార్త ): బల్లిపాడు మదనగోపాల మోడల్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు ప్రదర్శనలు ఏర్పాటుచేశారు. ప్రిన్సిపాల్ తిరుపతి శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి ప్రపంచం మొత్తం సైన్స్ మీదే ఆధారపడి ఉందని అన్నారు. సివి రామన్ ను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన కలిగిఉండాలని కోరారు. హెచ్ ఎం . బాడిగ నాగేశ్వరరావు , ఇంచార్జి ఆకుల శ్రీనివాసరావు ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## సైన్స్ వల్లే దేశం ముందుకు దూసుకు పోతోంది

అత్తిలి - ఫిబ్రవరి 28( ప్రభాత వార్త ): సైన్స్ ద్వారా దేశం ఎంతో పురోభివృద్ధి సాధిస్తోందని అత్తిలి మండల విద్యాధికారి రమేష్ అన్నారు. లక్ష్మీనారాయణ పురం యూపీ పాఠశాలలో ఏర్పాటుచేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను అయన తిలకించారు. సైన్స్ ద్వారా దేశం నేడు అంతరిక్షం లోకి వ్యోమగాములను పంపించే స్థాయికి చేరుకుందని అన్నారు. ఎంఈఓ 2 ప్రసాద్ మాట్లాడుతూ సైన్స్ జీవన విధానంలో భాగమైనట్లు చెప్పారు. ఎగ్జిబిషన్ నిర్వాహకురాలు డి . రామప్రతిభ , ప్రధానోపాధ్యాయుడు ఎంవి సుబ్బరాజు నాగేశ్వరరావు , త్రివిక్రమరావు , ప్రసాద్ , కనకరాజు తదితరులు

## తాడేపల్లిగూడెం ఉమ్మడి పార్టీల బహిరంగ సభకు తరలివెళ్ళిన టిడిపి శ్రేణులు



ప్రభాతవార్త-ఏలూరు : పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం పట్టణంలో బుధవారం జరిగిన టిడిపి-జనసేన పార్టీల బహిరంగ సభకు ఏలూరు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బడేటి చంటి ఆధ్వర్యంలో టిడిపి నేతలు భారీగా తరలి వెళ్లారు. బుధవారం ఏలూరు నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో టిడిపి నేతలు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీని ఉమ్మడి పార్టీల ఏలూరు అసెంబ్లీ అభ్యర్థి బడేటి చంటి జండా ఊపి ప్రారంభించగా టిడిపి నాయకులు, కార్యకర్తలు అందరూ నగరంలో నినాదాలు చేస్తూ కలియ తిరిగారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి తాడేపల్లిగూడెంలో జరిగే ఉమ్మడి పార్టీల బహిరంగ సభకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ పూజారి నిరంజన్ తో పాటు టిడిపి నేతలు ఆర్ఎన్ఆర్ రాజేశ్వరరావు, ఇతర నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గంగానమ్మ పునః ప్రతిష్ట మహెూత్సవం.




ముదినేపల్లి. ఫిబ్రవరి 28( ప్రభాతవార్త). మండలంలోని అల్లూరు గ్రామంలో కొన్ని వందల సంవత్సరాల క్రితం స్వయంభుగా వెలసి కొలువైయున్న.శ్రీ గంగానమ్మ నూతన ఆలయ నిర్మాణం జరుపుకొని. బుధవారం వేద పండితులు నడుమ ఆలయ వ్యవస్థాపకులు రెడ్డి విటల్ ,రాధిక దంపతులచే ప్రతిష్ట మహెూత్సవ అంగరంగ వైభవ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కైకలూరు నియోజకవర్గం తెలుగుదేశం మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విట్టల్ రావు దంపతులు విచ్చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురాతన ఆలయాలను గుర్తించి నూతన ఆలయాలుగా తీర్చిదిద్దటంలో భారతదేశం మహెూన్నతమైన స్థానంలో ఉందని అదేవిధంగా రెడ్డి విట్టల్ ,రాధిక దంపతులు వంద సంవత్సరాలు చరిత్ర కలిగిన గ్రామాన్ని ఎల్లప్పుడు కాచి భక్తులకు వరాలు ఇచ్చే గంగానమ్మ అమ్మవారి నూతన ఆలయాన్ని నిర్మించుకోవడం గ్రామానికి ఎంతో శుభసూచకమని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు రెడ్డి సతీష్ బాబు, రెడ్డి శశిధర్, కోరిపల్లి రాము మరియు గ్రామస్తులు ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## గోడ కూలి చిన్నారి మృతి

అత్తిలి - ఫిబ్రవరి 28( ప్రభాత వార్త ):రోడ్డుపై నడిచి వెళు తుండగా ఆకస్మాత్తుగా గోడ కూలిన ఘటనలో ఐదేళ్ల చిన్నారి చిక్కా విజయలక్ష్మి మృతి చెందిన ఘటన తణుకు లో జరిగింది. ఇరగవరం మండలం పేకేరు గ్రామానికి చెందిన విజయలక్ష్మి తల్లి వేణితో పాటు బంధువుల ఇంటికి వచ్చారు. తిరిగి స్వగ్రామం వెళ్లే క్రమంలో 19వ వార్డులో రూట్స్ స్కూల్ సమీపంలో నడిచి వెళుతుండగా శిథిలావస్థకు చేరిన గోడ అకస్మాత్తుగా కూలిపోయింది. ఈ ఘటనలో చిన్నారి ఘటనా స్థలంలోనే మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# శిథిలావస్థకు చేరిన తమ్మిలేరు ప్రాజెక్టు

## - నిధులు ఉన్న మరమ్మతులకు నోచుకోని వైనం - జపాన్ బ్యాంకు నిధులు ఖర్చు చేయండి



ప్రభాతవార్త చాట్రాయి : తమ్మిలేరు రిజర్వాయర్ ప్రాజెక్టుకు గత 30 సంవత్సరాల నుండి ఎటువంటి మరమ్మతులు లేకపోవడంతో కాలవలు, రెగ్యులేటర్ గేట్లు శిథిలావస్థకు చేరినప్పటికీ పాలకులు పట్టించుకోక పోవడంపై ఆయకట్టు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ్మిలేరు రిజర్వాయర్ ప్రాజెక్టు ద్వారా సుమారు 36వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఈ ప్రాజెక్టు రెగ్యులేటర్ గేట్లు, జలాశయం కట్ట, తూములు, కాలవలు ఆయకట్టు చెరువులు కూడా శిథిలావస్థకు చేరినప్పటికీ పాలకులు గానీ అధికారులు కానీ పట్టించుకోవటం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో వీటి మరమ్మతుల కోసం కేంద్ర ప్రభుత్వానికి నివేదికను పంపగా 2016లో కేంద్ర బృందం ప్రాజెక్టును పరిశీలించి అవసరమని భావించి జపాన్ బ్యాంకు( జైకా) నిధులు మంజూరు కోసం ప్రతిపాదనలు పంపారు. దీని ఫలితంగా 2018 లో జపాన్ బ్యాంకు నుండి 16 కోట్లు నిధులు మంజూరు కాగా 2019లో ప్రాజెక్ట్ మరమ్మతులకు టెండర్లు పిలిచారు. టెండర్ తగ్గించుకున్న కాంట్రాక్టర్ పనులు ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తుండగా ఎన్నికల కోడ్ రావడంతోనే మరమ్మతులకు ఆదిలోనే హంస పాదు ఎదురయ్యింది. ఎన్నికల అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారులు రావడంతో రివర్స్ టెండరింగ్ పేరుతో పాత టెండర్లను రద్దు చేసింది. ఆ తరువాత టెండర్లు పిలిచిన వైసిపి ప్రభుత్వం సాంకేతిక కారణాలతో కాలయాపన చేసి ఏడాది క్రితం ఒక కాంట్రాక్టర్ కు పనులు అప్పగించింది. ఆ కాంట్రాక్టర్ చింతలపూడి మండలం పరిధిలో ఉండే ఎడమ కాలువ లో కొద్ది మేర పనులు చేసి బిల్లులు రాకపోవడంతో పనులు నిలిపివేసి బిషానా ఎత్తేసాడు. ఇప్పటికే నిధులు వినియోగించుకునేందుకు వీలున్నప్పటికీ పాలకులు అధికారుల నిర్లక్ష్యం కారణంగా తమ్మిలేరుకు మోక్షం లభించడం లేదు. భారీ తుఫానుల వల్ల వరదలు వచ్చినప్పుడు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఏటి ఒడ్డు ప్రజలు, జిల్లా కేంద్రమైన ఏలూరు ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అంతేకాకుండా ఆయిల్ కొట్టి చెరువులు మరమతులకు నోచుకోకపోవడం వల్ల పూడిక అధికమై నీటి సామర్థ్యం తగ్గిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిధులు ఉన్నప్పటికీ ఖర్చు చేసి ఆయకట్టును అభివృద్ధి చేయాలని ఆలోచన లేని ఈ ప్రభుత్వంపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రభుత్వం పూర్తిగా రైతు వ్యతిరేక ప్రభుత్వం మని అందువల్లే రైతులకు ఉపయోగపడే పనులపై శ్రద్ధ చూపటం లేదని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు అధికారులు నుంచి తమ్మిలేరు రిజర్వాయర్ ప్రాజెక్టుకు మరమ్మతులు చేయించి ఆయకట్టు రైతులకు అండగా నిలవాలని పలువురు కోరుతున్నారు. తమ్మిలేరు పై దృష్టి సారిస్తా: మాజీ ఎమ్మెల్యే రామకోటయ్య మంజూరైన నిధులు ఖర్చు చేయకుండా కాలయాపన చేసిన ఈ ప్రభుత్వ విధానంపై నూజివీడు మాజీ శాసనసభ్యులు డాక్టర్ చిన్నం రామకోటయ్య మండిపడ్డారు. కృష్ణ పశ్చిమగోదావరి జిల్లాలుగా ఉన్న సమయంలో తమ్మిలేరు రిజర్వాయర్ ప్రాజెక్టుకు జపాన్ నిధులు వచ్చినప్పటికీ పశ్చిమగోదావరి జిల్లాలో కాలువులకు మరమ్మతులు చేయించారని కృష్ణాజిల్లాలో పాలకులు పట్టించుకోకపోవడం శోచనీయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పరిశీలన చేశానని నిధులు మునిగిపోలేదని లైవ్ లోనే ఉన్నందున ఎన్నికలు అనంతరం తమ్మిలేరు ప్రాజెక్టుకు మరమ్మత్తులు చేయించి నీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయిస్తానని ఆయన చెప్పారు.

# సైన్సు దినోత్సవాన్ని ప్రతి ఒక్కరు జరుపుకోవాలని



చాట్రాయి, ఫిబ్రవరి28, ప్రభాతవార్త : సైన్సు దినోత్సవాన్ని ప్రతి ఒక్కరు ఘనంగా నిర్వహించవలసిన అవసరం ఉందని పోలవరం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు గొల్లమందల నాగేశ్వరరావు అన్నారు. పోలవరం జిల్లా పరిషత్ హైస్కూల్ నందు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్సు అభివృద్ధి చెందడం వల్ల మూఢనమ్మకాలు చాలా వరకు కనుమరుగయ్యాయని, సైన్స్ అభివృద్ధి చెందటం అంటే మానవాభివృద్ధి జరగటమేనని వివరించారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు ముఖర్జీ మాట్లాడుతూ కాంతి పరిక్షేపణం గురించి సివి రామన్ చేసిన ప్రయోగాలు ఫలితంగా 1930 సంవత్సరంలో నోబెల్ ప్రైజ్ లభించిందని, నోబెల్ బహుమతి పొందిన ఈ ప్రయోగం కోసం ఆయన కేవలం 200 రూపాయలు మాత్రమే ఖర్చు చేశారని చెప్పారు . ఇది ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయమని అన్నారు. సైన్స్ లో ఆయన చేసిన కృషి ఫలితంగా 1954లో భారతరత్న అవార్డు లభించింది అని చంద్రశేఖర్ వెంకట రామన్ ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు మరిన్ని ప్రయోగాల ద్వారా మానవాభివృద్ధి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సైన్స్ ఉపాధ్యాయులు బాలకృష్ణ, కేశవ రెడ్డి, పి రత్తయ్య, కృష్ణారావు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. కాట్రాయి మండలంలోని తుమ్మగూడెం ఉర్దూ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెంకట్రావు ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నోబుల్ బహుమతి సాధించిన సివి రామన్ చేసిన కృషిని విద్యార్థులకు ఆయన తెలియచెప్పారు. ముఖ్యంగా సైన్స్ విజ్ఞానం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని సమాజంలో ప్రతి మనిషి జీవన విధానం సైన్స్ మీద ఆధారపడి ఉందని ఆయన చెప్పారు.

## కేఆర్.పురంలో గిరిజన దర్బార్‌కు 38 అర్జీలు రాక



జంగారెడ్డిగూడెం – (ప్రభాతవార్త) : గిరిజన దర్బార్‌లో వివిధ సమస్యలపై గిరిజనులు అందజేసిన వినతులను వెంటనే పరిష్కరించాలని కేఆర్.పురం ఐటీడీఏ పీవో ఎం.సూర్యతేజ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుట్టాయగూడెం మండలం కేఆర్.పురంలోని ఐటీడీఏ కార్యాలయంలో బుధవారం గిరిజన దర్బార్‌ను నిర్వహించారు. గిరిజన దర్బార్‌లో వివిధ సమస్యల పరిష్కారం కోసం 38 వినతులు అందాయని పీవో సూర్యతేజ తెలిపారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు, ఇళ్లస్థలాల కోసం పలువురు దరఖాస్తులు అందజేశారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, నాగేశ్వరరావు, శ్రీనుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తాడేపల్లిగూడెం భారీగా తరలివెళ్లిన టీడీపీ, జనసేన శ్రేణులు

జంగారెడ్డిగూడెం – (ప్రభాతవార్త) : తాడేపల్లిగూడెంలో బుధవారం టీడీపీ, జనసేన ఆధ్వర్యంలో నిర్వహించే జెండా సభకు జంగారెడ్డిగూడెం పట్టణం, మండలం నుంచి చింతలపూడి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి రోషన్‌కుమార్ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో టీడీపీ, జనసేన శ్రేణులు ఆనందోత్సాహాలతో తరలివెళ్లారు. సుమారు 100 కార్లతో తరలివెళ్లారు. పట్టణ టీడీపీ అధ్యక్షుడు రావూరి కృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ, నాయకులు పరిమి సత్తిబాబు, చెరుకూరి శ్రీధర్, కూటికుంట రాము, రాజ్‌పాల్, రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 3న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల చలో విశాఖ, మహా గర్జన జయప్రదం చేయండి

## - రాష్ట్ర జేఏసీ చైర్మన్ దయామణి

నిడదవోలు ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త) :రాష్ట్రవ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి మూడవ తేదీన విశాఖలో నిర్వహించే మహా గర్జన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏపీఏసీ హెచ్ఎం జేఏసీ చైర్మన్ దయామణి పిలుపునిచ్చారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వివిధ విభాగాల వైద్య ఆరోగ్య శాఖ కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ ఉద్యోగులతో కలిసి మార్చ్ 3వ తేదీన విశాఖలో జరిగే కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ ఉద్యోగుల మహా గర్జన పోస్టర్లు ఆవిష్కరించిన అనంతరం ఆమె ప్రసంగించారు. పాలక ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం రెగ్యులర్ చేయటం అనేవి నేటికీ అమలు చేయకుండా కనీస వేతనాలు చెల్లించకుండా రాష్ట్రంలో పనిచేస్తున్న లక్షలాది మంది కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను మోసం చేసిందని ఆమె అన్నారు. ఈ నేపథ్యంలో రాబోయే ఎన్నికల్లో రాజకీయ పార్టీలు అన్ని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు రెగ్యులర్ చేస్తామని ,సమానపనికి సమాన వేతనం, కనీస వేతనం 26వేలు చెల్లించడం పై ఎన్నికల మేనిఫెస్టో నిర్దిష్టమైన హామీని పొందుపరచాలని డిమాండ్ చేస్తూ మార్చి మూడో తారీఖున విశాఖలోజరిగే కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగుల మహాగర్జనకు రాష్ట్రంలో వివిధ డిపార్ట్మెంట్ లు ,విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. లక్షలాది మంది కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ పార్ట్ టైం పీస్ రేట్ స్కీమ్స్ వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు ఓటు హక్కు ఉందని ప్రతి రాజకీయ పార్టీ గుర్తుపెట్టుకుని ఎన్నికల మేనిఫెస్టోలో కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై నిర్దిష్టమైన హామీలను



పొందుపరచాలని ఎన్నికల అనంతరం ఏర్పడే ప్రభుత్వం అమలు చేయాలని ఏపీ స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ టీచర్స్ వర్కర్స్ జేఏసీ డిమాండ్ చేస్తుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ ల్యాబ్ టెక్నీషియన్స్ ,ఆప్తాల్మిక్ టెక్నీషియన్ 108 సిబ్బంది , ఆరోగ్య మిత్ర, అటెండర్స్ తదితర వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారులకు క్రమం తప్పకుండా వ్యాక్సినేషన్ వేయించాలి



నిడదవోలు ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త): చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న వ్యాక్సినేషన్ను క్రమం తప్పకుండా వేయించి చిన్నారుల ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కౌన్సిలర్ గోవిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. బాలాజీ నగర్ సచివాలయం సెంటర్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రాం ను ఆయన ప్రారంభించారు. ఈ శిబిరంలో పలువురు చిన్నారులకు వ్యాక్సినేషన్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ కార్యదర్శి డి శాంతిప్రియ సచివాలయ సిబ్బంది చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్య స్కూల్ లో ఘనంగా నేషనల్ సైన్స్ డే సెలబ్రేషన్స







(ప్రభాతవార్త నరసాపురం) : శ్రీ సూర్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో నేషనల్ సైన్స్ డే ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సృజనాత్మకతతో ఆవిష్కరించిన ఎన్నో ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి, ముఖ్యంగా యాసిడ్ రెయిన్, మూత్రపిండాల వ్యవస్థ, హైజీనిక్, సాయిల్ ఎరోజన్, లైఫ్ సైకిల్ ఆఫ్ ఫ్రాగ్ మొదలైన ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో శ్రీ సూర్య విద్యా సంస్థల సెక్రటరీ %&% కరస్పాండెంట్ శ్రీ ఘంటసాల బ్రహ్మాజీ గారు మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న సృజనాత్మకత ఇలాంటి కార్యక్రమాల ద్వారా మెరుగుపడుతుందని, తద్వారా వారు భవిష్యత్తులో సైంటిస్టులుగా, ప్రొఫెసర్లుగా ఎదిగే అవకాశం ఉంటుందని, నేటి పోటీ ప్రపంచానికి అవసరమైన శిక్షణ ఇవ్వడంలో శ్రీ సూర్య విద్యా సంస్థలు తమ వంతు బాధ్యతను నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ డైరెక్టర్ శ్రీమతి ఘంటసాల హేమవల్లి, స్కూల్ ఇంచార్జ్ డి. శ్రీకళ పి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు కె.నాగ శ్రీను, సి హెచ్. అనిల్, ఎమ్. రాజేష్, ఆర్. సతీష్, లక్ష్మి, కార్యాలయ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ డే వేడుకలు



భీమవరం టౌన్ ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త) :(శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో పియస్ యమ్ గర్ల్స్ హైస్కూల్ లో హైస్కూల్ ఇన్ ఛార్జ్ హెడ్మాస్టర్ వారణాసి రాధాకృష్ణ అధ్యక్షత వహించి 11 రోజులుగా శ్రీవిజ్ఞానవేదిక మా పాఠశాలలో సైన్స్ డే వేడుకలు నిర్వహించారని, ముగింపు వేడుకలు నిర్వహించారని, విద్యార్థులు తయారు చేసిన సైన్స్ పరికరాలు అందరినీ ఆకట్టుకున్నాయని తెలిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన పర్యావరణ శాస్త్రవేత్త, యూత్ హాస్టల్స్ జిల్లా చైర్మన్ డా? మట్లపూడి సత్యనారాయణ మాట్లాడుతూ మూఢనమ్మకాలు పారద్రోలి, కాంతి మార్గంలో నడిపిన సి.వి. రామన్ గుర్తుగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారని 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ కనుక్కోవటం జరిగిందని, విద్యార్థులు ఇటువంటి విషయాలు తెలుసుకో- వలసిన బాధ్యత ఎంతైనా ఉందని తెలిపారు. పి.యస్.యమ్. సైన్స్ టీచర్ సుధ సర్ సి.వి.రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ విషయాలను సోదాహరణంగా వివరించారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ రెండు రోజులుగా పి.యస్.ఎమ్ ఈ వేడుకలు నిర్వహిస్తున్నామని, 34 మంది విద్యార్థులు సైన్స్ ఫెయిర్ లో పాల్గొన్నారని, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు మరియు ఫిజికల్ సైన్స్ టీచర్ ఎమ్.డి. అహ్మద్ ఉన్నీసా, కె.శ్రావణి, శ్రీమతి సుధ ఎమ్. భాగ్యలక్ష్మిలను ప్రముఖ కళాకారులు రెడ్డెర్ల ప్రభుత్వ ఉద్యోగి ఎస్.కె.చాంద్ బాషా సౌజన్యంతో సత్కరించామని తెలిపారు. కార్యక్రమములో ఎస్.కె.చాంద్ బాషా ఇన్ ఛార్జ్ హెడ్ మాస్టర్ వారణాసి రాధాకృష్ణ మరియు ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు

## తాడువాయిలో మహాశివరాత్రి ఉత్సవాలు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం తాడువాయిలో దక్షిణ కాశీగా పేరొందిన శ్రీభద్రకాళీ సమేత వీరేశ్వరస్వామివారి ఆలయంలో మహాశివరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించడానికి ఉత్సవ కమిటీ చైర్మన్ పాపోలు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. మార్చి 8 నుంచి 12వ తేదీ వరకు ఆరు రోజులు వివిధ పూజా కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మహాశివరాత్రి పర్వదినం శుక్రవారం రోజున ఉదయం బ్రాహ్మీ ముహూర్తం నుంచి వివిధ పూజా కార్యక్రమాలు జరుగనున్నాయి. రెండవ రోజు శనివారం శ్రీభద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి వారి గ్రామోత్సవం మూడవ రోజు ఆదివారం కళ్యాణం, అనంతరం భారీ అన్నసమారాధన జరుగనున్నది. సాయంత్రం శ్రీఅష్ట సమేత అనంతేశ్వర స్వామివారి ఆలయంలో వివిధ పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. నాల్గవ రోజు సోమవారం స్వామివారి దివ్య కళ్యాణం, 5వ రోజు వీరభద్రస్వామి వారికి శ్రీపుష్పయాగం జరుగనున్నాయి. ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులుగా పాలా రామకృష్ణ, చీదిరాల ప్రతాప్, కలపాల శారదాదేవి, మాదాను పద్మావతి ఉన్నారు. ఈ మహాశివరాత్రి ఉత్సవాలకు రాష్ట్ర మంత్రి కొట్టు సత్యనారాయణ, ఏలూరు ఎం.పీ కోటగిరి శ్రీధర్, ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజాలతో పలువురు ప్రజాప్రతినిధులు సహాయ, సహకారాలతో పలువురు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## సమాజ సేవలో తపన ఫౌండేషన్



గణపవరం ప్రభాతవార్త ఫిబ్రవరి 28: పదవోళ్లగా సమాజ సేవ చేస్తున్న గారపాటి చౌదరిని ఎంపీగా ఎన్నుకుంటే ఏలూరు ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందటం ఖాయమని ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ అన్నారు. గణపవరం మండలం గణపవరం, అర్ధవరం , పిప్పర, మొయ్యేరు గ్రామాల్లో బిజెపి నేత గారపాటి చౌదరి తరుపున జబర్దస్త్ కళాకారులు, సినీ గాయకులు పర్యటించి సందడి చేశారు. మోదీ నేతృత్వంలోని కేంద్ర బీజేపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, తపన ఫౌండేషన్ ద్వారా గారపాటి చౌదరి చేస్తున్న సేవలను వివరిస్తూ జబర్దస్త్ టీమ్, సినీ గాయకులతో కూడిన బృందం విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించింది. జబర్దస్త్ కళాకారులు అదిరే అభి, అప్పారావు, బాబీ, వినోదిని, ఇమ్మాన్యుయేల్ హాస్య భరిత ప్రదర్శనలు చేయగా, సినీ గాయకులు లాస్య ప్రియ, అరుణ్ కౌండిన్య లు సినీ పాటలను స్థానికులను ఉర్రూతలూగించారు. ప్రముఖ సినీగేయ రచయిత అనంత శ్రీరామ్ మాట్లాడుతూ కేంద్రంలో ముచ్చోసారి బిజెపి ప్రభుత్వం రావడం ఖాయమని అదే పార్టీకి చెందిన గారపాటి చౌదరిని ఎంపీగా గెలిపించుకుంటే అభివృద్ధి వేగవంతం అవుతుందని అన్నారు. చదువు విలువ తెలిసిన ఒకరైతు బిడ్డగా తపన ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థుల చదువుకు స్కాలర్షిప్ లను అందించడం, నీటి ఎద్దడి ప్రాంతాలకు మంచినీటి ట్యాంకర్లను అందించడం, మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాల ఏర్పాటు వంటివి ఎన్నో సేవా కార్యక్రమాలు సొంత నిధులతో చేస్తున్న గారపాటి చౌదరిని వచ్చే ఎన్నికల్లో పార్లమెంటు సభ్యునిగా ఎన్నుకున్నట్లయితే అభివృద్ధి చేసి చూపిస్తారని సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ అన్నారు. మోడీ ప్రభుత్వ పథకాల గురించి, గారపాటి చౌదరి సేవా కార్యక్రమాల గురించి పలు ప్రశ్నలను స్థానికులను అడిగి సమాధానం చెప్పిన వారికి బహుమతులను అందజేశారు. పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై వీక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

పోడూరు, ఫిబ్రవరి-28, (ప్రభాతవార్త):మండలంలోని తూర్పుపాలెంలో నిర్వహించిన ప్రజల వద్దకు వితాని కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలే వైసిపి కార్యకర్తలని చెప్పి 50 మంది తెదేపా పార్టీ లో చేరారని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గుబ్బల వీర బ్రహ్మం బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వీరబ్రహ్మం మాట్లాడుతూ గతంలో టిడిపి పార్టీలో కొనసాగుతున్న నాయకుల్ని మరల టిడిపిలో చేరికలుగా ప్రచారం చేస్తున్నారని ఈ విషయాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారని తెలిపారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని విమర్శించారు. ఈ విషయాన్ని ఖండించిన వారిలో వైసిపీ నాయకులు గుబ్బల శ్రీనివాస్, ఇలంకి శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు గొట్టుముక్కల ఏసురత్నం, మేడిచర్ల పండు, దిగమర్తి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## నరసాపురం పురపాలకసంఘం పరిధిలో టైలర్ హైస్కూలు




నరసాపురం పురపాలకసంఘం పరిధిలో టైలర్ హైస్కూలు గ్రౌండు లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర మీటింగ్ లో మాట్లాడుతున్న నరసాపురం మున్సిపల్ కమీషనర్ కె వెంకటేశ్వరరావు. ప్రభాతవార్త. నర్సాపురం





## అభివృద్ధిపాలన అందించిన జగన్మోహన్ రెడ్డి. శాసన సభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు.



ఆగిరిపల్లి ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త. :మండలంలో బుధవారం నూజివీడు శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప అప్పారావు ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. సూరవరంలో జలజీవన్ మిషన్లో 20. 9 లక్షలతో ఇంటింటికి కులాయిలు, 16 లక్షలతో సిసి రోడ్లు 42 లక్షలతో సచివాలయాన్ని ప్రారంభించారు. కొమ్మూరులో ఎనిమిది లక్షలతో సిసి రోడ్ల శంకుస్థాపన చేశారు. కృష్ణవరంలో 26.10 లక్షలతో పైపులైను కొళాయిలు ప్రారంభం. ఈదర గ్రామం గూడెంలో 54.7 లక్షలతో జలజీవన్ మిషన్లో 16 లక్షలతో సిసి రోడ్ల శంకుస్థాపన చేశారు. తోటపల్లిలో పది లక్షల తో సిసి రోడ్డు శంకుస్థాపన చేశారు. చిన్నగిరిపల్లిలో 30 లక్షల తో జలజీవన్ పైపైన్ ప్రారంభించారు. మల్లె బోయినపల్లి కొత్త ఈదర గ్రామాల మధ్య నాలుగు కోట్లు తో బీటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి అందించే విధంగా జగన్మోహన్ రెడ్డి పాలన ఉందని జరగబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రజలందరూ గెలిపించాలని కోరారు. సునీల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ 175 స్థానాలకు వైఎస్ఆర్సిపి అభ్యర్థుల గెలిపించి జగన్ ప్రమాణస్వీకారం చేస్తారని అన్నారు. 25 ఎంపీ స్థానాలు గెలిచి మన సత్తా చాటి మన రాష్ట్రానికి రావలసిన అన్ని నిధులు తీసుకువస్తామని ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అనూష, జడ్పీటీసీ వీరబాబు మండల వైసిపి చైర్మన్ నరసింహారావు, జిల్లా అధ్యక్షులు హరిబాబు, పలువురు మండల నాయకులు పార్టీ ప్రెసిడెంట్లు కార్యకర్తలు తదిత ర నాయకులు పాల్గొన్నారు.

## ఉమ్మడి పార్టీల తెలుగుదేశం జనసేన మహాసభకు తరలి వెళ్లిన టిడిపి శ్రేణులు



చింతలపూడి ప్రభాతవార్త ఫిబ్రవరి28 : చింతలపూడి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి తాడేపల్లిగూడెంలో జరుగుతున్న తెలుగు విజయకేతనం జండా మీకోసం మీ వెంటే నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సొంగా రోషన్ కుమార్ ఆధ్వర్యంలో వేలాదిగా సమావేశానికి తరలి వెళ్తున్న టీడీపీ శ్రేణులు మాజీ కన్వీనర్, మాజీఎంపిపి చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి జెండా ఊపి కార్ ర్యాలీ ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మాటూరి వెంకటరామయ్య, నగర పంచాయతీ అధ్యక్షుడు పక్కాల వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బోడ నాగభూషణం, ఐటీడీపీ చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడా అనీష్ కుమార్ , జనసేన సైనికులు ఏజ తదితరులు పాల్గొన్నారు

## తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు




కామవరపుకోట, ఫిబ్రవరి 28, (ప్రభాతవార్త). : తాడేపల్లిగూడెంలో బుధవారం జరిగిన నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ల బహిరంగ సమావేశానికి కామవరపుకోట మండలం నుండి తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. కామవరపు కోటలో చింతలపూడి మాజీ ఏఎంసీ చైర్మన్ కోనేరు వెంకట సుబ్బారావు స్వగృహం నుండి తెదేపా నాయకులు, కార్యకర్తలు తాడేపల్లిగూడెం సమావేశమునకు ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నెక్కలపు సూర్యనారాయణ, నూతి రాటాలు, ఏలూరి హరి, వాన్ భాష, కనుమత రెడ్డి సరేందర్ రెడ్డి, కోనేరు జయకృష్ణ,తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగు జన విజయ కేతనం జెండాకు తరలివెళ్లిన టిడిపి, జనసేన కార్యకర్తలు...

ఉండి .ఫిబ్రవరి28. (ప్రభాత వార్త: తాడేపల్లిగూడెం పత్తిపాడు లో తెలుగుదేశం జనసేన పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో జరిగే తెలుగు జన విజయకేతనం జెండాకు ఉండి నియోజకవర్గం నుండి తెలుగు తమ్ముళ్లు జనసైనికులు భారీగా తరలి వెళ్లారు. కార్లు, మోటార్ సైకిల్, బస్సులు, వివిధ వాహనాలపై బయలుదేరిన కార్యకర్తలకు స్థానిక ఎమ్మెల్యే మంతెన రామరాజు జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ జుత్తుగా నాగరాజు జెండా ఊపి కార్యక్రమానికి తరలించారు. ఈ సందర్భంగా రామరాజు, నాగరాజు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏర్పడటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## ఇసుక లారీ అదుపుతప్పి ఒకరు మృతి





పాలకోడేరు ప్రభాతవార్త ( ఫిబ్రవరి 28): పాలకోడేరు మండలం పాలకోడేరు గ్రామంలో బుధవారంనాడు జరిగిన ఇసుక లారీ అదుపుతప్పి తోట వెంకటేష్ (45) అదే గ్రామానికి చెందిన లారీ ఢీకొని అక్కడ అక్కడే మృతి చెందారు. మృతుడికి ఇద్దరు ఆడపిల్లలు. లారీ డ్రైవరు పరారీలో ఉన్నాడు. తోట వెంకటేష్ మృతి చెందడంతో పాలకోడేరు గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. కుటుంబ సభ్యులు లారీ డ్రైవర్ ఓనర్ వచ్చేవరకు మృతుని డెడ్ బాడీ తీయనని ఆందోళన చేస్తున్నారు.

## లక్కవరంలో సీసీ డ్రెయిన్‌కు శంకుస్థాపన



జంగారెడ్డిగూడెం – (ప్రభాతవార్త) : చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా సుదీర్ఘకాలం తర్వాత ప్రభుత్వ పథకాలు, ప్రజాసంక్షేమ కార్యక్రమాలు, శంకుస్థాపనలు వంటి కార్యక్రమాలను బుధవారం నుంచి పునఃప్రారంభించారు. మండలంలోని లక్కవరంలో బుధవారం 10లక్షలు అంచనాతో నిర్మాణం జరుగనున్న సీసీ డ్రెయిన్‌కు ఎమ్మెల్యే ఎలీజా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొడమ జ్యోతి, సర్పంచ్ గెల్లా వెంకటరమణ, మండల వైసీపీ అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, వైసీపీ నాయకులు పండు జగదీష్, సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా, ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, కొందరు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొనకపోవడం విశేషం. తెలుగు నిత్యం వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



నరసాపురం పురపాలకసంఘం పరిధిలో టైలర్ హైస్కూలు గ్రౌండు లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర మీటింగ్ లో మాట్లాడుతున్న నరసాపురం మున్సిపల్ కమీషనర్ కె వెంకటేశ్వరరావు. ప్రభాతవార్త, నర్సాపురం

## మార్చి 1 నుంచి మార్చి 20వ వరకు ఎంఎస్ఎంఇ సర్వే నిర్వహణ : పరిశ్రమల కేంద్రం జిఎం వెల్లడి

ప్రభాతవార్త–ఏలూరు : చిన్న, మధ్యతరహా పరిశ్రమల పనితీరును మెరుగుపరచి దేశా జీడీపీ వృద్ధికి పరిపుష్టి చేయనున్నట్లు మార్చి 1 నుంచి మార్చి 20వ తేదీ వరకు సోర్స్ మొబైల్ యాప్ తో జిల్లా వ్యాప్తంగా సర్వే నిర్వహించడం జరుగుతుందని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఆదిశేషు తెలిపారు. విజయవాడలోని ఏపీఎంఎస్ఎంఇ డెవలప్ మెంట్ కార్పొరేషన్ సిఇఓ ఆదేశాలతో చేపట్టిన ఈ సర్వే కోసం నియమించిన బృందాలకు ఎంఎస్ఎంఇ అసోసియేషన్లు, ఇతర పరిశ్రమల అసోసియేషన్ల వర్తక, వాణిజ్య సంఘాలు సహకరించి సర్వేకు అవసరమైన వివరాలు అందించి సర్వేను విజయవంతం చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు, అర్బన్ డెవలప్ మెంట్ కమీషనర్లు, పట్టణ ప్రాంతాల్లో వార్డు అమెనిటీ సెక్రటరీలు ఈ సర్వే చేస్తారన్నారు. ఎంఎస్ఎంఇ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఈ సర్వే పురోగతిని జిల్లా కలెక్టర్, జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో పర్యవేక్షిస్తుందన్నారు.

## చింతలపూడి లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ ప్రారంభం



చింతలపూడి ప్రభాతవార్త ఫిబ్రవరి 28 : ఆం.ప్ర ప్రదేశ్ లో ఎన్నికలు సమీపిస్తున్నతరుణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చింతలపూడి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి కంభం.విజయరాజు మరియు ప్రస్తుత పార్లమెంటు సభ్యుడు ఆయిన కోటగిరి శ్రీధర్ లు నియోజకవర్గ కేంద్రమైన చింతలపూడి లో పార్టీ ఆఫీస్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్,విజయరాజులు మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి నియోజక వర్గ స్థాయిలో అభ్యర్థి నీ గెలిపించి జగనన్న ను మరల ముఖ్యమంత్రిని చేసి రాష్ట్ర అభివృద్ధికి పాటు పడాలని , ఇక్కడ అభ్యర్థి విజయరాజ్ ను గెలిపించి నియోజక వర్గ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎంసి చైర్మన్ జగ్గవరపు జానకీ రెడ్డి, జడ్పీటీసీ ములుగుమాటి.నీరజ పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి పెద్దపీటం.



నిడమర్రు ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : నిడమర్రు మండలం ,డి.గోపవరం గ్రామంలో 47.60 లక్షలు అంచనా వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయం ప్రారంభోత్సవం జిల్లాపరిషత్ నిధులతో పైకోర్ వాటర్ ఫిల్టర్ శంకుస్థాపన చేసిన ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల వాసుబాబు ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ పాలనే అనేది గ్రామ ప్రజలందరికీ అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో మన వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆలోచించి, సచివాలయం అనేది హైదరాబాదు మరియు అమరావతిలనే పరిమితం కాకూడదన్న ఉద్దేశంతోనే గ్రామ ప్రజల అవసరాలను సచివాలయాల ద్వారా గుర్తించి పరిష్కరించా లనే ఉద్దేశంతోనే రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. భారతదేశ చరిత్రలో ఈ తరహా ఆలోచించిన ఏకైక ముఖ్యమంత్రి మన వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ఆయన అన్నారు.గత ప్రభుత్వాలు గ్రామాలను పూర్తిగా విస్మయం చేశాయని,గ్రామాల అభివృద్ధి చెందితేనే,రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని గ్రహించిన రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గ్రామాలలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.అత్యంత పారదర్శకంగా,నిష్పక్షపాతంగా పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న దేశ వ్యాప్తంగా ఏదైనా ఉందంటే అది ఒక్క ఆంధ్ర ప్రదేశ్ మాత్రమే నని ఆయన స్పష్టం చేశారు.ఈ ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. అడగకుండానే సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా పాలను జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో డేవిడ్ గోపవరం గ్రామ సర్పంచి కమ్మూరి సత్యవతి నివాస్ సత్యవతి పైవైస్సార్ మండల అధ్యక్షుడు సంకు సత్య కుమార్ జడ్పీటీసీ కోడె కాశీ గ్రామ సర్పంచులు కార్యదర్శులు వైఎస్ఆర్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

# గున్నం వారి పెళ్ళికి వచ్చిన సి ఎం జగన్

భీమవరం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :భీమవరంలో వివాహా వేడుక కార్యక్రమానికి హాజరయిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి కి ఘన స్వాగతం లభించింది. బుధవారం కాళ్ళ మండలం పెదఅమిరం రాధాకృష్ణ కన్వెన్షన్ లో స్థానిక నాయకుడు గుణ్ణం నరసింహ నాగేంద్రరావు (నాగబాబు) కుమారుడు వివాహానికి ముందు ఏర్పాటు చేసిన రిసెప్షన్ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి, తొలుత తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి భీమవరం పెదఅమిరంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు మధ్యాహ్నం గం.3.42 గం.లకు చేరుకున్నారు. హెలి ప్యాడ్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి కి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషెన్ రాజ్, రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు, రాష్ట్ర ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్, ఏలూరు రేంజ్ డీఐజీ డివివి అశోక్ కుమార్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ, జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, మాజీ మంత్రి చెరుకువాడ శ్రీ రంగనాథరాజు, ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు), గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, డి సి సి బి ఛైర్మన్ పి వి ఎల్ నరసింహ రాజు, ఎంబీసీ చైర్మన్ పెంద్ర వీరన్న, ఏపీ క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు, ఏపీ







ఎస్సీ కమిషన్ మెంబరు చెల్లెం ఆనంద ప్రకాష్, అటవీ శాఖ డైరెక్టర్ మంతెన యోగేంద్ర బాబు, అల్లూరి సేవాసమితి ప్రెసిడెంట్ గాదిరాజు సుబ్బరాజు, మాజీ శాసనసభ్యులు అల్లు సత్యనారాయణ, ఆకివీడు జెడ్పిటిసి వేజ్ఞేశ వెంకటరాజు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రఘురాం, స్థానిక నాయకులు గూడూరి ఉమాబాల, గూడూరి శ్రీనివాస్, చీర్ల రాదా కృష్ణయ్య, ఎడ్ల తాతాజీ, గుడాల గోపి, తదితరులు పుష్ప గుచ్చాలను అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం వివాహా రిసెప్షన్ కు చేరుకుని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. తిరిగి హేలీ ప్యాడ్ కు చేరుకున్న రాష్ట్ర ముఖ్య మంత్రి సాయంత్రం 4.30 గం.లకు హేలీ కాప్టర్ లో బయలు దేరి తాడేపల్లి క్యాంప్ కార్యాలయం కు వెళ్లారు. ముఖ్య మంత్రి పర్యటన సంధర్భంగా భీమవరం ఆర్డీవో కె.శ్రీనివాసులు రాజు పర్యవేక్షణలో చేసిన ఏర్పాట్లతో ముఖ్య మంత్రి పర్యటన విజవంతంగా ముగిసింది. ఆకస్మికంగా ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి హెలిప్యాడ్ సిద్ధం చేయడం, పారిశుధ్యం పనులు నిర్వహణ, బాందోబస్తు తదితర ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడం జరిగింది.

**ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఘన స్వాగతం**

పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో వివాహా వేడుకకు హాజరయ్యేందుకు పెదఅమిరం హేలీ ప్యాడ్ కు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డికి మంత్రులు, జిల్లా అధికారులు ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషెన్ రాజ్, రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు, రాష్ట్ర ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్, ఏలూరు రేంజ్ డీఐజీ డివివి అశోక్ కుమార్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ, జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, మాజీ మంత్రి చెరుకువాడ శ్రీ రంగనాథరాజు, ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు, నిడదవోలు ఎమ్మెల్యే తల్లారి వెంకట్రావు, డి సి సి బి ఛైర్మన్ పి వి ఎల్ నరసింహ రాజు, ఎంబీసీ చైర్మన్ పెంద్ర వీరన్న, ఏపీ క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు, ఏపీ ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనంద ప్రకాష్, అటవీ శాఖ డైరెక్టర్ మంతెన యోగేంద్ర బాబు, అల్లూరి సేవాసమితి ప్రెసిడెంట్ గాదిరాజు సుబ్బరాజు, మాజీ శాసనసభ్యులు అల్లు సత్యనారాయణ, ఆకివీడు జెడ్పిటిసి వేజ్ఞేశ వెంకటరాజు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రఘురాం, స్థానిక నాయకులు గూడూరి ఉమాబాల, గూడూరి శ్రీనివాస్, చీర్ల రాదా కృష్ణయ్య, ఎడ్ల తాతాజీ, గుడాల గోపి, తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.గున్నం వారి వివాహ వేడుకలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వధూవరులను ఆశీర్వదించి. బొకే అందించారు.

# మావుళ్ళమ్మ అన్నప్రసాదానికి విరాళం

భీమవరం టౌన్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :భీమవరం ఇలవేల్పు మావుళ్ళమ్మ అమ్మవారికి స్వర్గీయ అల్లు వెంకాయమ్మ జ్ఞాపకార్థం కుమార్తె అల్లు రాజరాజేశ్వరి మావుళ్ళమ్మ అమ్మవారి నిత్య అన్నప్రసాదానికి 1,01,116 అక్షరాలా విరాళంగా ఇచ్చారు. దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ ఈ విషయం తెలిపారు.అంతేగాక అల్లు రాజారాజేశ్వరి పురంధరదాసు కీర్తనల ప్రముఖ గాయకురాలు అని చెప్పారు. ఈమె తిరుమల తిరుపతి దేవస్థానం తరుపున కూడా ఈ కీర్తన కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. ఈ



కార్యక్రమం లో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మానేపల్లి నాగేశ్వరరావు ధర్మకర్తలు పాల్గొన్నారు.



# పాలకోడేరు లో ఘోర ప్రమాదం..

పాలకోడేరు (భీమవరం )-ప్రభాతవార్త : పాలకోడేరు గ్రామం మాగొల్లు రోడ్డు కొత్తపేట వద్ద.. లారీ కొబ్బరి చెట్టును ఢీ కొట్టడంతో కొబ్బరి చెట్టు విరిగిపడి అక్కడే రాళ్లు పై కూర్చున్న తోట వెంకన్న 40 సంవత్సరాల వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.. దీంతో లారీ డ్రైవర్ లారీని అక్కడే వదిలి పరారయ్యాడు.

# చలో తాడేపల్లిగూడెం సభకు తరలివెళ్లిన ప్రజలు

## భీమవరం నుంచి 10 బస్సులు .. 6 కారులు 25 బైక్ లపై ర్యాలీ

భీమవరం టౌన్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో చంద్రబాబు - పవన్ కళ్యాణ్ నిర్వహిస్తున్న జెండా మహాసభకు భీమవరం జిల్లా నుండి వందలాది మంది తరలివెళ్లారు. కృష్ణ బలిజ సేవా సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి, టిడిపి బిసి సాధికారిత కమిటీ డైరెక్టర్ గంటా త్రిమూర్తులు అధ్వర్యంలో స్థానిక శ్రీనివాస థియేటర్ సెంటర్ నుంచి 10 బస్సులు, 6 కారులు, 25 మోటార్ బైక్ లపై వందలాది మంది చలో తాడేపల్లిగూడెం సభకు తరలివెళ్లారు. త్రిమూర్తులు మాట్లాడుతూ భీమవరం నుంచి వందలాది మంది టిడిపి, జనసేన నాయకులు అభిమానులు, కార్యకర్తలు తరలివెళ్తున్నామని, రానున్నది టిడిపి జనసేన ప్రభుత్వమని, చంద్రబాబు పవన్ కళ్యాణ్ నాయకత్వమే ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. జగన్ రానున్న ఎన్నికల ప్రజక్షేత్రంలో ఓడిపోతారని అన్నారు.



అనంతరం ర్యాలీగా చలో తాడేపల్లిగూడెం సభకు ప్రజలు బయలుదేరారు. కార్యక్రమంలో గంటా నాగలక్ష్మి, తిప్పా ముత్యం, గంటా దుర్గారావు, బొక్కా అప్పారావు, యలమంచిలి శ్రీను, విన్నకోట వినాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు అసెంబ్లీ అభ్యర్థిగా జనసేన నేతను ప్రకటించాలని డిమాండ్

## -తాడేపల్లిగూడెం సభను బహిష్కరించి నిరసన వ్యక్తం చేసిన జనసేన నేతలు

ప్రభాతవార్త-ఏలూరు :ఏలూరు నియోజకవర్గం అసెంబ్లీ సీట్ కేటాయింపు పై టిడిపి-జనసేన అధినేతలు పునరాలోచించి ఉమ్మడి పార్టీల అభ్యర్థిగా జనసేన నాయకుడిని ప్రకటించాలని జనసేన పార్టీ ఏలూరు నగర అధ్యక్షుడు నగిరెడ్డి కాశి నరేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం నగరంలోని పార్టీ కార్యాలయంలో కాశీ నరేష్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు పెట్టుకుని జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలతో నిరశన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నగిరెడ్డి కాశీనరేష్ మాట్లాడుతూ బుధవారం తాడేపల్లిగూడెంలో నిర్వహించే జనసేన-టిడిపి ఉమ్మడి బహిరంగ సభను ఏలూరు జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు బహిష్కరించి నిరసన వ్యక్తం చేయడం జరిగిందన్నారు. పవన్ కళ్యాణ్ పునరాలోచన చేసి ఏలూరు నియోజకవర్గానికి జనసేన పార్టీకి సీటును కేటాయించాలని డిమాండ్ చేస్తున్నామని, ఏలూరు నియోజకవర్గంలో జనసేన పార్టీ కార్యకర్తలు 2014 నుంచి అనేక అవమానాలు పడుతూ కూడా నేటి వరకు పార్టీని విడవకుండా పనిచేసిన కార్యకర్తల మనోభావాలను గౌరవించాలని పవన్ కళ్యాణ్



కి విన్నవించుకుంటున్నట్లు చెప్పారు. ఏలూరు అసెంబ్లీ సీటును జనసేన పార్టీకి కేటాయించాలని ఏలూరు నియోజవర్గ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు డిమాండ్ చేస్తున్నారని, రానున్న రోజుల్లో ఖచ్చితంగా ఏలూరు నియోజకవర్గ సీట్ ని గెలిపించి కానుకగా ఇవ్వడానికి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉన్న సమయంలో పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయం తమను ఎంతో ఆవేదనకు గురిచేసిందన్నారు. ఈ నిరశన కార్యక్రమంలో ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, నగర కమిటీ సభ్యులు, కార్యకర్తలు, వీర మహిళలు, డివిజన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


# వైయస్సార్ రైతు భరోసా కింద జిల్లాలోని 2,04,642 మంది రైతులకు రూ.41.30 కోట్లు జమ : కలెక్టర్ వెంకటేష్



ప్రభాతవార్త-ఏలూరు : ఏలూరు జిల్లాలో ఇంతవరకు జిల్లాలో పెట్టుబడి సాయం కింద 2,08,073 మంది రైతులకు రూ. 1234 కోట్లు అందించినట్లు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. బుధవారం వైఎస్ఆర్ రైతు భరోసా - పిఎం కిసాన్" పథకం మరియు వడ్డీ రాయితీ "వైఎస్ఆర్ సున్న వడ్డి పంట రుణాలు" పథకం కింద తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుండి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి రైతులకు ఆర్థిక సహాయం వర్చువల్ ద్వారా రైతు బ్యాంకు ఖాతాలకు జమ చెయ్యడం జరిగింది. జిల్లా స్థాయి కార్యక్రమంలో బుధవారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జిల్లా వ్యవసాయ సలహామండలి అధ్యక్షులు వెజ్జు వెంకటేశ్వరరావు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి షేక్ హబీబ్ భాషా, పలువురు రైతులు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైయస్సార్ రైతు భరోసా పిఎం కిసాన్ పథకం కింద జిల్లాలోని 2,04,642 మంది రైతులకు రూ.41.30 కోట్లు, మరియు 2023-24 ఏడాది సున్నా వడ్డీ రాయితీగా 36,965 మంది రైతుల ఖాతాలకు రూ.8.16 కోట్లు మెగా చెక్కులను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో పిఎమ్ కిసాన్ - వైఎస్ఆర్ రైతు భరోసా కింద 5 వ విడత లో మూడవసారి గా జిల్లాలో 2,04,642 మంది రైతుల ఖాతాలకు రూ.41.30 కోట్లు ఆర్థిక సహాయం అందించడంతో పాటు వైఎస్ఆర్ సున్న వడ్డీ రాయితీ కింద 36,965 మంది రైతులకు రూ.8.16 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందని పేర్కొన్నారు

# ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో బాలలను వినియోగించవద్దు : డిఆర్ఓ వెల్లడి

ప్రభాతవార్త-ఏలూరు : రానున్న సాధారణ ఎన్నికల నేపద్యంలో ఎన్నికల సమావేశాలు, ప్రచారం, ర్యాలీలు, తదితర ఏ రూపంలో కూడా బాలలను ఎట్టి పరిస్థితుల్లో వినియోగించరాదని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాలు జారీచేశారని జిల్లా రెవిన్యూ అధికారి డి. పుష్పవాణి చెప్పారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ డిఆర్వో ఛాంబర్ లో ఓటర్ల జాబితా ప్రచురణపై మరియు పోలింగ్ స్టేషన్లలో మౌలిక సదుపాయాలు, పోలింగ్ శాతం పెంపు వంటి అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో డిఆర్వో పుష్పవాణి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులైన దేవరపల్లి రత్నబాబు (బిఎస్పీ), నెరుసు నెలరాజు (బిజేపి), పి.ఆదిశేషు (సిపిఎం), ఎస్పీ ప్రసాద్ (కాంగ్రెస్), ఎస్.అచ్యుతబాబు (టిడిపి), కలెక్టరేట్ పరిపాలనాధికారి కె. కాశీవిశ్వేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్వో పుష్పవాణి మాట్లాడుతూ ఫారం-7 కింద అందిన ధరఖాస్తులను పరిశీలించేందుకు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ వాటిని క్షుణంగా పరిశీలించడం జరిగిందన్నారు. ఈ మేరకు ఇప్పటి వరకు జిల్లా ప్రధాన ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ అనుమతితో ఫారం-7 కింద 1,595 తొలగింపులకు, రాష్ట్ర ప్రదాన ఎన్నికల అధికారి వారు 6,066 తొలగింపులకు అనుమతించారన్నారు. అదే విధంగా ఫారం-ఎ, ఫారం-బికి సంబంధించి రాష్ట్ర ప్రధాన ఎన్నికల



అధికారి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారన్నారు. పారం-ఎను సిఇఓకి సమర్పించడంతో పాటు ఫారం-ఎ, బిలను సంబంధిత రిటర్నింగ్ అధికారులకు అందించాల్సిన బాధ్యత సంబంధిత పార్టీ లేదా అభ్యర్థులపై ఉందని పేర్కొనడం జరిగిందన్నారు. ఫారం-ఎను సిఇఓకి మాత్రమే సమర్పించడం సమ్మతించదని పారం-ఎ, బి రెండూ సంబందిత ఆర్వోలకు సమర్పించినట్లయితే తప్పా సంబంధిత అభ్యర్థులు రాజకీయ పార్టీ ఏర్పాటు చేసిన అభ్యర్థులుగా పరిగణించబడరని వివరించారు. అనుబంధ పోలింగ్ స్టేషన్లకు సంబంధించి మార్పులు, చేర్పులు ప్రతిపాధనలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో బుధవారం వరకు 16,24,939 మంది ఓటర్లు వున్నారన్నారు. గత నెల 6వ తేదీ నుంచి ఈ నెల 28 వరకు వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటి వరకు ఫారం-6 క్రింద 1224, ఫారం- 7 కింద 1777, ఫారం-8 కింద 861 దరఖాస్తులను పరిష్కరించామన్నారు. మరో 3862 ధరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని వివరించారు.

# ఉమ్మడి పార్టీల తెలుగుదేశం జనసేన జెండా మహాసభకు తరలి వెళ్లిన జన సైనికులు

లింగపాలెం ప్రభాతవార్త ఫిబ్రవరి28 :లింగపాలెం నుండి తాడేపల్లిగూడెంలో జరుగుతున్న తెలుగు విజయకేతనం జండా మీకోసం మీ వెంటే నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సొంగా రోషన్ కుమార్ ఆధ్వర్యంలో వేలాదిగా సమావేశానికి తరలి వెళ్తున్న టీడిపి శ్రేణులు జన సైనికులు జనసేన మండల పార్టీ అధ్యక్షులు పంది మహేష్ ఉపాధ్యక్షులు పఠాన్ వలి గౌరవ అధ్యక్షులు మాధసు కృష్ణ ఇతర సైనికులు రామ్ కుమార్ మాజీ ఎంపీపీ మోరంపూడి మల్లికార్జునరావు టిడిపి నాయకులు మోరంపూడి ప్రసాద్ చెరువుగట్టు రామ్మోహన్రావు అసలేటి అజయ్ పాతూరి శ్రీనివాసరావు నాయుడు మహేష్ పల్లి శ్రీను సంగీత తదితరులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



# పోలవరం. పట్టిసీమ పనులు వేగవంతం చేయండి జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి

పోలవరం ప్రభాతవార్త.. 28 పట్టిసీమ మహా శివరాత్రి సంబంధించిన పనులు మార్చి 4 తేదీ నాటికి పూర్తిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి అధికారులను ఆదేశించారు. పట్టిసీమలో భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి కి శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్ల పై పట్టిసీమలోని వీరేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ఉత్సవ కమిటీ చైర్ పర్సన్ మరియు ఆర్డీఓ అద్దయ్య, జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాధ్, ఆలయ అధికారులు, వివిధ శాఖల అధికారులతో జేసీ సమీక్షించారు. ఈ సందర్భంగా జేసీ లావణ్యావేణి మాట్లాడుతూ పట్టిసీమలో భద్రకాళీ సమేత వీరేశ్వర్స్వామి మహా శివరాత్రి ఉత్సవాలు మార్చి , 7, 8, 9 వ తేదీలలో అంగరంగ వైభవంగా జరుగుతాయని, ఈ సందర్భంగా పట్టిసీమ కు 2 లక్షలకు పైగా భక్తులు స్వామిని దర్శించుకునే అవకాశం ఉందని, అందుకు తగిన విధంగా అధికారులు ఏర్పాట్లను చేయాలన్నారు. భక్తులు గోదావరి నదిని దాటి దేవాలయంలో స్వామిని దర్శించుకుంటారని, భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని, అందుకు తగిన విధంగా పంట్లు, లాంచీలను ఏర్పాట్లు చేయాలనీ, సామాన్య భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగని రీతిలో ఏర్పాట్లు ఉండాలన్నారు. గోదావరి నది దాటిన తరువాత ఇసుకలో ఎక్కువ దూరం నడవవలసి ఉంటుందని, వృద్దులు, దివ్యాంగులు స్వామివారిని దర్శించుకునేందుకు వీలుగా 'డోలీ ' లు వంటివి ఏర్పాటు చేసేందుకు పరిశీలించాలన్నారు. గోదావరి నది తీరం వెంబడి కొన్ని ప్రదేశాలలో లోతు ఎక్కువగా ఉంటుందని, యువత కొంతమంది ఆ విషయం తెలియక స్నానానికి దిగి ప్రమాదాలను గురవుతున్నారన్నారు. గతంలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, అనుమతించిన ప్రదేశాలలో మినహా ఇతర ఏ ప్రాంతంలోనూ ప్రజలు గోదావరి నదిలోకి దిగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలనీ, ఇందుకు వాచ్ టవర్లు, ప్రమాద హెచ్చరిక బోర్డులు, సెక్యూరిటీ పోస్టు, పెట్రోలింగ్ బృందాలను ఏర్పాట్లు చేయాలన్నారు. అంతేకాక అత్యవసర పరిస్థితిలో వినియోగార్థం స్పీడ్ బోట్లు, ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలన్నారు. అంతమంది ప్రజాసమూహంలో గుర్తించేందుకు వీలుగా గజ ఈతగాళ్ళకు ప్రత్యేకంగా రేడియం జాకెట్లు ధరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉత్సవ సమయంలో వేసవి తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉన్న దృష్ట్యా ఇసుక తిన్నెలపై టెంట్లు, ఇసుకపై నడిచేందుకు వీలుగా గోనెసంచులు ఏర్పాట్లు చేయాలన్నారు. రెండు లక్షల వరకు తాగునీటి ప్యాకెట్లు పంపిణీ చేయాలనీ, దాంతో పాటు అన్ని చోట్ల తాగునీరు డ్రమ్ములు ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవి దృష్ట్యా విద్యుత్ ఏర్పాట్లు 'షాక్ ప్రూఫ్' గా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. దేవాలయం పరిసర ప్రాంతాలలో తాత్కాలిక టాయిలెట్లు ఏర్పాటు చేయాలనీ, పూర్తి పారిశుధ్య పరిస్థితులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. క్యు లైన్లు లో భక్తులను ఎక్కువ సమయం వేచి ఉండేలా చేయకుండా , అవసరమైతే కంపార్ట్మెంట్లు ఏర్పాటు చేయాలనీ, భక్తులు స్వామివారిని త్వరితగతిన దర్శించుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 7వ తేదీ రాత్రి లింగోద్భవ సమయంలో భక్తులు రద్దీ ఎక్కువగా ఉంటుందని, ఆ సమయంలో తొక్కిసలాట జరగకుండా క్యు లైన్ల నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలని పోలీసు, దేవాలయ అధికారులను జేసిఆదేశించారు. ఉత్సవాల మూడు రోజులలో గోదావరి నదిలో భక్తులను తరలించేందుకు భక్తుల సంఖ్య ను దృష్టిలో ఉంచుకుని పంట్లు, లాంచీలను ఏర్పాటు చేయాలనీ, వాటి సామర్థ్యానికి మించి ప్రజలను ఎక్కించకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఉచిత ప్రసాద కౌంటర్లను ఆలయం వెలుపల ఉండేలా చూడాలన్నారు. ఉత్సవాలకు వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకుని అందుకు తగిన విధంగా బస్సులు ఏర్పాటు చేయాలనీ ఆర్టీసి అధికారులను జేసీ



ఆదేశించారు. ఆటోలలో సామర్థ్యానికి మించి ప్రజలు ప్రయాణించకుండా చూడాలన్నారు. ట్రాఫిక్ కు ఎటువంటి ఇబ్బంది లేకుండా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలనీ, ఎక్కడైనా వాహనం మరమత్తులు గురై ట్రాఫిక్ కు అంతరాయం కలిగితే వెంటనే ఆ వాహనాన్ని తొలగించేందుకు అవసరమైన వాహనాన్ని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. గజ ఈతగాళ్లు, స్పీడ్ బొట్లు, 108, 104, అంబులెన్స్ వాహనాలు 24 గంటలూ అందుబాటులో ఉండేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాద రహిత ఉత్సవాల నిర్వహణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో మార్చి , 3వ తేదీ లోగా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. అనంతరం ఆలయంలో క్యూ లైన్లు ఏర్పాట్లు జేసి అధికారులతో కాళీ పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టిసీమ మహాశివరాత్రి ఉత్సవాలపై ముద్రించిన గోడ పత్రికను జేసి ఆవిష్కరించారు. సమావేశంలో ఆర్డీఓ అద్దయ్య, జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాధ్, రవాణా శాఖ ఉప కమీషనర్ ఎస్. శాంతకుమారి, డిఎస్పీ సురేష్ కుమార్ రెడ్డి, ఆలయ ఈ ఓ ఎస్. సంగమేశ్వర శర్మ, ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొచ్చెర్ల కోట వెంకట జగన్నాధం , దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ రంగారావు, మండలాధ్యక్షులు వెంకటరెడ్డి, తహసీల్దార్ ప్రసాద్, ఎంపిడిఓ శ్రీను, సర్పంచ్ శ్రీరామమూర్తి, ప్రభృతులు పాల్గొన్నారు.

# వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన రెడ్డి

కాళ్ల ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త) :రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం సాయంత్రం3.42 నిమిషాలకు పెదఅమిరం హెలిప్యాడ్ కు చేరుకున్నారు. హేలి ప్యాడ్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి కి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషెన్ రాజు, రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు, రాష్ట్ర ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్, ఏలూరు రేంజ్ డీఐజీ డి.వి.వి. అశోక్ కుమార్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ, జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి, డి.సి.సి.బి. ఛైర్మన్ పి.వి. ఎల్. నరసింహ రాజు, ఆంధ్రప్రదేశ్ క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, మాజీ మంత్రి చెరుకువాడ శ్రీ రంగనాథరాజు, ఉంగుటూరు, గోపాలపురం శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు, తల్లారి వెంకట్రావు, ఎం.బీ.సీ. చైర్మన్ పెంద్ర వీరన్న, ఏపీ ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనంద ప్రకాష్, అటవీ శాఖ డైరెక్టర్ మంతెన యోగేంద్ర బాబు,



అల్లూరిసీతారామరాజు సేవాసమితి ప్రెసిడెంట్ గాదిరాజు సుబ్బరాజు, మాజీ శాసనసభ్యులు అల్లు సత్యనారాయణ, ఆకివీడు జెడ్పిటిసి వేజ్ఞేశ వెంకటరాజు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రఘురాం, స్థానిక నాయకులు గూడూరి ఉమాబాల, గూడూరి శ్రీనివాస్, చీర్ల రాదా కృష్ణయ్య, ఎడ్ల తాతాజీ, గుడాల గోపి, తదితరులు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి పెదఅమిరంలోని రాధాకృష్ణ కన్వెన్షన్ లో గుణ్ణం నరసింహానాగేంద్ర రావు ( నాగబాబు), రాజరాజేశ్వరి దంపతుల కుమారుడి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## తెలుగుదేశం జనసేన ఉమ్మడి పార్టీల జెండా మహాసభకు జనసైనికులు టిడిపి శ్రేణులు

లింగపాలెం ప్రభాతవార్త ఫిబ్రవరి 28... తెలుగుదేశం జనసేన ఉమ్మడి పార్టీల జెండా సభకు చింతలపూడి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ అభ్యర్థి సొంగా రోషన్ కుమార్ ఆధ్వర్యంలో జన సైనికులు టిడిపి శ్రేణులు భారీ సంఖ్యలో తాడేపల్లిగూడెం తరలి వెళ్లారు మాజీ ఎంపీపీ మోరంపూడి మల్లికార్జునరావు చెరువు గట్టు రామ్మోహన్రావు పాతూరు శ్రీనివాసరావు గజ్జ వెంకటేశ్వరరావు నాయుడు మహేష్ సర్వయ్య పల్లి శ్రీను మాజీ ఎంపీటీసీ భూపతి సాంబశివరావు మహిళా నాయకురాలు సంగీత మండలజనసేన పార్టీ అధ్యక్షులు పంది మహేష్ ఉపాధ్యక్షులు పఠాన్ వలి గౌరవ అధ్యక్షులు మదాసు కృష్ణ జనసైనికులు రామ్ కుమార్ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో తల్లి వెళ్లారు





# వికసిత్ భారత్ లక్ష్యాల స్వదేశీ పరిజ్ఞానంతోనే సాధించాలి !

భీమవరం టౌన్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : వికసిత్ భారత్ 2047 లక్ష్యాలను సాధించాలంటే స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతోనే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల సాధనకు కృషి చేయాలని అంతర్జాతీయ పరిశోధకుడు డాక్టర్ సిహెచ్ శ్రీకాంత్ అన్నారు. భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో సైన్స్ డే సందర్భంగా ఇంజనీరింగ్ కెమిస్ట్రీ, ఇంజనీరింగ్ ఫిజిక్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ వర్షపు నీటిని ఆదా చేయడంతో పాటు సేంద్రీయ సాగును కూడా ప్రోత్సహించాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా పరిశీలిస్తే భారతదేశంలో ప్లాస్టిక్ ఎక్కువ స్థాయిలో తయారవుతుందని, దాన్ని మరింత తగ్గించాల్సిన అవశ్యకత ఉందన్నారు. ప్లాస్టిక్ రోడ్ల నిర్మాణం మరింతగా పెంచాలని సూచించారు. ప్రతి పల్లెలోనూ వాటర్ మేనేజ్మెంట్ ప్లాంట్స్ ఏర్పాటు చేసి త్రాగునీరు అందించే విధంగా చూడాలని కోరారు.






## బ్యాడ్మింటన్‌కోచ్‌తో తాప్సీ మూడుముళ్లు!

**ముంబయి:** బాలివుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న తాప్సీ పన్ను పెళ్లిపీటలెక్కుతోంది. ఎల్లలు దాటిన ప్రేమతో తాప్సీ డెన్మార్క్ బ్యాడ్మింటన్‌ప్లేయర్ మథియస్ బోతో ప్రేమలో పడింది. 2014లో బో ఇండియా ఓపెన్ ఆడేందుకు వచ్చినపుడు స్టాండ్స్‌లో కూర్చుని ఆతడిని చీర్‌చేసింది. అప్పటికే వీరిపై గుసగుసలు వచ్చాయి. అయితే గోప్యత అంతా కూడా తాప్సీ తమ బంధంపై అధికారిక ప్రకటనచేసింది. రాజ్‌షమాని పాడ్‌కాస్ట్‌లో తమ బంధంపై వెల్లడించింది. పదేళ్లుగా మథియస్‌బోతో తాను రిలేషన్‌లో ఉన్నట్లు తెలిపింది. ఇప్పుడిక ప్రేమను పెళ్లిపీటలు ఎక్కించేందుకు సిద్ధం అయ్యారు. ఉదయ్‌పూర్ పేలస్‌లో అతికొద్దిమంది తెలిసిన బంధువులు, సన్నిహతుల సమక్షంలోనే వీరు పెళ్లిపీటలెక్కుతున్నట్లు చెపుతున్నారు. మథియస్‌బో 1980 జులై11న డెన్మార్క్‌లో జన్మించాడు. 1998లో అంతర్జాతీయ బ్యాడ్మింటన్‌లో ప్రవేశించి అనతికాలంలోనే ప్రపంచ నంబర్‌వన్ స్థానానికి వచ్చాడు. రెండుదశాబ్దాలపాటు విజయవంతమైన ఆటగాడిగా కొనసాగిన మథియస్‌బో 2020లో రిటైర్మెంట్‌ప్రకటించాడు. ఆ క్రమంలోనే బ్యాడ్మింటన్‌స్టార్ చిరాగ్‌శెట్టి సూచనమేరకు కోచ్‌గా వచ్చాడు. చిరాగ్‌శెట్టి, సాత్విక్‌సాయిరాజ్‌రంకిరెడ్డి సహా భారత బ్యాడ్మింటన్ డబుల్స్ టీమ్‌కు మార్గనిర్దేశంచేస్తున్నాడు. తనప్రేయసి తాప్సితో కలిసి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం మథియస్‌కు అలవాటు. ఇటీవలే వీరిద్దరూ నన్హీకాలి ప్రాజెక్టులోభాగమైన బాలికా విద్య ఆవశ్యకతను చాటి చెప్పేప్రచారంచేస్తున్నారు.

## ఆర్సీబీ శ్రేయాంకకు ప్రపోజల్!




**బెంగళూరు:** మహిళల ఐపిఎల్ 2024 లో భాగంగా గుజరాత్‌జెయింట్స్ రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య జరిగిన మ్యాచ్ సందర్భంగా ఒక ఆసక్తికరపరిణామంచోటు చేసుకుంది. ఆర్సీబీ ప్లేయర్ టీమిండియా బౌలింగ్‌ఆల్‌రౌండర్ శ్రేయాంక పాటిల్‌కు స్టాండ్స్‌లో ఉన్న ఓ అభిమానినుంచి పెళ్లిప్రపోజల్ వచ్చింది. ఆర్సీబీ ఇన్నింగ్స్ ఏడో ఓవర్ సందర్భంగా ఈఘటన చోటుచేసుకుంది. స్టాండ్స్‌లో ఉన్న ఒక వ్యక్తి విల్‌యుమ్యారీమీ శ్రేయాంక అంటూ రాసి ఉన్న ప్లకార్డునుప్రదర్శించాడు. ఆ ప్లకార్డ్‌పై హార్ట్ సింబల్‌తోపాటు ఆతనిపేరు కన్నడలో రాసి ఉంది. ఈ సీన్‌లైవ్‌లోకి రాగానే డగౌట్‌లో ఉన్న ఆర్సీబీ ప్లేయర్లు నవ్వుకున్నారు. క్రీడాప్రాంగణాల్లో ఇలా జరగడం కొత్తేమీ కాదు.
గతంలో చాలాసందర్భాల్లోక్రీడాకారులు ఇలాంటి ప్రపోజల్స్ అందుకున్నారు. గతంలో మాజీ టెన్నిస్‌క్రీడాకారిణిని స్టెఫీ గ్రాఫ్ అందుకున్న పెళ్లిప్రపోజల్ బాగా హైలైట్ అయింది. బెంగళూరుకు చెందిన శ్రేయాంక ఆర్సీబీతోపాటు కర్ణాటక, టీమిండియా, గయానా అమెజాన్ వారియర్స్‌కుప్రాతినిధ్యం వహిస్తోంది. ఈ యువతి టీమిండియా తరపున రెండు వన్డేలు నాలుగు వికెట్లుతీసింది. ఆరు టి20ల్లో ఎనిమిది వికెట్లు తీసింది. గుజరాత్‌తోజరిగిన మ్యాచ్‌లో కూడా ఆమె కీలకంగానిలిచింది.

## ఒకే మ్యాచ్‌లో బాబాయ్ అబ్బాయ్‌ల ఇన్నింగ్స్




**దుబాయి:** అంతర్జాతీయ క్రికెట్‌లో బాబాయ్ అబ్బాయి కలిసి టోర్నీ ఆడుతున్న వైనం ఇపుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఐర్లాండ్ ఆఫ్ఘనిస్తాన్‌మధ్య జరుగుతున్న ఏకైక టెస్టులో ఈ అద్భుతం ఆవిష్కరించారు. ఆఫ్ఘన్ తరపున స్టార్ బ్యాటర్‌గా ఉన్న ఇబ్రహీం జద్రాన్, తన బాబాయ్ అయిన నూర్ అలి జద్రాన్‌తో కలిసి ఆఫ్ఘనిస్తాన్ ఇన్నింగ్స్‌ను షురూచేసాడు. ఇబ్రహీం వయసు 22 ఏళ్లుకాగా నూర్ ఆలీకి 35 ఏళ్లు. ఐర్లాండ్‌తో అబూదాబి వేదికగా జరుగుతున్న తొలి టెస్టు వేదిక అయింది. నూర్ ఆలీజద్రాన్ 2009లోనే ఆఫ్ఘన్ తరపున వన్డేలు ఆడినా తర్వాత జాతీయ జట్టుకు దూరం అయ్యాడు. ఇటీవలే దేశవాళీల్లో రాణించి మళ్లీ టెస్టుజట్టులోకి వచ్చాడు. శ్రీలంకతో జరిగిన ఏకైక టెస్టులో నూర్ ఆలీ తన అల్లుడయిన ఇబ్రహీం జద్రాన్‌చేతినుంచే అరంగేట్రక్యాప్ అందుకున్నాడు. తాజాగా ఐర్లాండ్‌తో సిరీస్‌లో ఇదనదరూ కలిసి ఆఫ్ఘన్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించారు. ఈ ఇద్దరూ కలిసి ఆడుతున్న ఫోటోలు విడియోలు ఇపుడు వైరల్ అవుతున్నాయి. లేటు వయసులో జాతీయ జట్టులోకి వచ్చిన అల్లుడితోకలిసి మ్యాచ్ ఆడుతున్న నూర్ ఆలీ తొలిమ్యాచ్‌లో ఆకట్టుకోలేదు. 27 బంతులు ఎదుర్కొన్న ఆతడు ఏడు పరుగులేచేసి ఔట్ అయ్యాడు. ఇబ్రహీం జద్రాన్‌మాత్రం అర్థశతకం దాటి 53 పరుగులుచేసిరాణించాడు.



## మూడోసారి త్రండి అయిన కేన్‌విలియమ్సన్

**వెల్లింగ్టన్:** న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ ఆతడి సతీమణి సారా రహీమ్ మరోసారి తల్లితండ్రులయ్యారు. తాజాగా తన చిన్నారిని ఎత్తుకుని ఉన్న ఫోటోను కేన్ సోషల్‌మీడియాలో పోస్టుచేసాడు. దంపతులకు అంతకుముందు ఇద్దరు పిల్లలు, మూడేళ్లకుమార్తె, ఒకటిన్నరేళ్ల కుమారుడున్నారు. ప్రపంచంలోనే అందమైన చిన్నారికి స్వాగతం సురక్షితమైన రాకకోసం ఎదురుచూసాం. మున్ముందు ప్రయాణం అద్భుతంగా ఉండనుంది అని కేన్ తన పోస్టుకు క్యాప్షన్ ఇచ్చాడు. కేన్ విలియమ్సన్ ఈ పోస్టుపెట్టగానే ఆతడికి శుభాకాంక్షలు చెపుతూ వస్తున్న ట్వీట్లు వేలల్లో ఉన్నాయి. 2015నుంచి రిలేషన్‌షిప్‌లో ఉంటున్న కేన్ సారాలు ఇప్పటివరకూ తమ పెళ్లిని అధికారికంగా ధృవీకరించలేదు. 2020లో ఈ జోడీకి పాప పుట్టింది. 2022మేలో బాబు పుట్టాడు. తాజాగా స్వదేశంలో ఆసీస్‌తో ముగిసిన టి20 సిరీస్‌కు మిస్ అయిన విలియమ్సన్ ఫిబ్రవరి 29 నుంచి మొదలుకాబోయే రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు మాత్రం వస్తాడు.

## బిసిసిఐ సెంట్రల్ కాంట్రాక్టు కోల్పోయిన ఇషాన్, అయ్యర్!




**న్యూఢిల్లీ:** భారత క్రికెట్‌ఫాన్స్ అంచనావేసిందే నిజం అయింది. రంజీల్లో ఆడమని ఎంతచెప్పినా వినకుండా ఉనక్న ఇషాన్‌కిషన్, శ్రేయస్ అయ్యర్‌లు బిసిసిఐ సెంట్రల్‌కాంట్రాక్టును నష్టపోయారు. తాజాగా ప్రకటించిన బోర్డు సెంట్రల్ కాంట్రాక్టు ఆటగాళ్ల జాబితాలో వీరిద్దరిపేర్లు లేవు. ప్రస్తుతం బిసిసిఐ సెంట్రల్ కాంట్రాక్టు ఉన్న ఆటగాళ్లలో రోహిత్; కోహ్లి, బుమ్రా, జడేజా ఏప్లస్‌స్థానాల్లో ఉంటే బికేటగిరినుంచి శ్రేయస్; సి కేటగిరినుంచి ఇషాన్‌కిషన్‌ను తొలగించారు. జట్టులో కొంతకాలంనుంచి లేకపోయినాహార్థిక్ పాండ్యా ఏగ్రేడ్ కాంట్రాక్టును నిలుపుకోగా కెఎల్‌రాహుల్, శుభ్‌మన్‌గిల్‌లకు ప్రమోషన్ వచ్చి బినుంచి ఏకేటగిరికి వచ్చారు. గత ఏడాది బిసిసిఐ సెంట్రల్ కాంట్రాక్టులో లేని యశస్వి జైస్వాల్‌ప్రస్తుత ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్‌లో వరుస డబుల్‌సెంచరీలతో రాణించడంతో ఆతనికి నేరుగా బిగ్రేడ్ కాంట్రాక్టు దక్కింది. ఏప్లస్ కేటగిరీలోనిఆటగాళ్లకు వార్షిక వేతనం కింద ఏటా ఏడు కోట్లు దక్కుతాయి. ఏకేటగిరీలోనివాళ్లకు ఐదు కోట్లు, బికేటగిరిలోని వారికి మూడు కోట్లు, సికేటగిరిలోని క్రికెటర్లకు కోటిరూపాయలు వార్షిక వేతనం లభిస్తుంది. ప్రస్తుతం ఏప్లస్ కేటగిరీలో రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లి, జస్‌ప్రీత్‌బుమ్రా, రవీంద్రజడేజాలు ఉంటే ఏ కేటగిరీలో అశ్విన్‌షమీ, సిరాజ్, కెఎల్‌రాహుల్, శుభ్‌మన్‌గిల్; హార్థిక్‌పాండ్యాలుంటారు. బికేటగిరిలో సూర్యకుమార్‌యాదవ్; రిషబ్‌పంత్, కుల్దీప్ యాదవ్, అక్షర్‌పటేల్; యశస్విజైస్వాల్, సికేటగిరీలో రింకూ సింగ్, తిలక్‌వర్మ, రుతురాజ్‌గైక్వాడ్, శార్దూల్‌ఠాకూర్, శివమ్‌దూబే, రవిబిష్ణోయ్, జితేష్‌శర్మ, వాషింగ్టన్‌సుందర్, ముకేష్‌కుమార్; సంజూశాంసన్, అర్ష్‌దీప్‌సింగ్; కెఎస్‌భరత్, ప్రసిద్‌కృష్ణ, ఆవేశ్‌ఖాన్, రజత్‌పాటిదార్‌లు ఉన్నారు.



## విహారికి ఆకాశ్‌చోప్రా మద్దతు

**ముంబయి:** హనుమవిహారి కెప్టెన్సీ తొలగింపు ఇపుడు చర్చనీయాంశంగా మారింది. రంజీట్రోఫీలో ఆంధ్రా జట్టుకు సారథిగా ఉన్న తోటి సహచరడిని అసభ్యపదజాలంతో మందించాడనే ఆరోపణలతో ఏకంగా



కెప్టెన్సీ నుంచి తప్పించడం గమనార్హం. అధికారపార్టీకిచెందిన కార్పొరేటర్ కుమారుడిని అనడమే దీనికి కారణమని విమర్శలు వచ్చాయి. విహారి ఇకపై ఆంధ్రాజట్టుకు ఆడేదిలేదని చెప్పాడు. భారత మాజీక్రికెటర్ విశ్లేషకుడు ఆకాశ్‌చోప్రా ఈ వ్యవహారంపై స్పందిస్తూ ఇదంతా బురదచల్లేప్రయత్నంగా కనిపిస్తోంది. ఇరువైపులా ఒకరిపై ఒకరు ఆరోపణలుచేసుకుంటున్నారు. సోదరభావంతో ప్లేయర్లకు ఒక విషయం చెపుతున్నా. సహచరులపై ఎప్పుడూ నమ్మకం ఉంచాలి. హనుమ విహారి సాధారణ ఆటగాడిగానే కాకుండా గతంలో ఆంధ్రాకోసం, టీమిండియా కోసం ఒంటిచేత్తో మ్యాచ్‌లు ఆడిన ట్యాలెంట్ ఉన్న టగాడు. ఆతడికెరీర్ అద్భుతంగా ఉంద. ఇ రంజీట్రోఫీలో ఆంధ్రాజట్టును సెమీస్‌కు క్వాలిఫైచేయడంలో కీలకంగా నిలిచాడు. సిడ్నీ టెస్టులో గాయమైనా సరే క్రీజులో పాతుకుపోయిన తీరుచూసిన తర్వాత ఆతడిపై గౌరవం పెరిగింది. అందుకే తాను హనుమవిహారి వాదనను నమ్ముతున్నట్లు ఆకాశ్‌చోప్రా తెలిపాడు.

## వాణిజ్యం

# రిటైల్ ఇన్వెస్టర్లకు సెబి వార్నింగ్!

**ముంబై, ఫిబ్రవరి 28:** భారతదేశంలో స్టాక్ మార్కెట్లను రెగ్యులేట్ చేసే సంస్థ సెబి. అక్రమ ట్రేడింగ్ విధానాలను అరికట్టడంతో పాటు పెట్టుబడిదారుల సంరక్షణను ఇది చూసుకుంటుంది. వారిని ఎప్పటికప్పుడు మోసాల నుంచి కాపాడేందుకు హెచ్చరిస్తూనే ఉంటుంది. విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ మార్గం ద్వారా స్టాక్ మార్కెట్లో ట్రేడింగ్‌ను సులభతరం చేస్తామని




చెబుతున్న ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్‌లకు వ్యతిరేకంగా కేపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబి పెట్టుబడిదారులను హెచ్చరించింది. ఈ ప్లాట్‌ఫామ్‌లు పూర్తిగా మోసంలో భాగస్వాములేనని రెగ్యులేటర్ తెలిపింది. దీనికి తోడు ఆన్‌లైన్ ట్రేడింగ్ కోర్సులు, సెమినార్‌లు మొదలైన వాటి ద్వారా మోసగాళ్లు ప్రజలను స్టాక్ మార్కెట్లోకి రప్పిస్తున్నారనే వాస్తవాన్ని సెబి గుర్తించింది. సెబీలో రిజిస్టర్ అయిన ఎఫ్‌పిఐలు లేదా ఎఫ్‌ఐఐల ద్వారా స్టాక్ మార్కెట్‌కు యాక్సెస్‌ను అందచేస్తామంటూ సోషల్ మీడియా సందేశాలు, వాట్సాప్ గ్రూపులు, టెలిగ్రామ్ ఛానెల్‌లు లేదా యాప్‌లకు దూరంగా ఉండాలని సెబీ ఇన్వెస్టర్లను హెచ్చరించింది. మోసగాళ్లు పెట్టుబడిదారులకు గ్యాలం వేసేందుకు వాట్సాప్ లేదా టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగిస్తున్నారు. దీని కోసం ఎలాంటి డీమ్యాట్ ఖాతా కూడా అవసరం లేదని వారు చెబుతున్నట్లు సెబి గుర్తించింది. మోసగాళ్లు తమ స్కీమ్‌లను ఆపరేట్ చేయడానికి వారు తరచూగా తప్పుడు పేర్లతో రిజిస్టర్ చేయబడిన మొబైల్ నంబర్‌లను ఉపయోగిస్తున్నారని మార్కెట్ రెగ్యులేటర్ పేర్కొంది. మోసపూరిత ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్‌లపై ఇప్పటికే సెబీకి అనేక ఫిర్యాదులు అందాయి. ఆ తర్వాత రెగ్యులేటర్ దీనిపై ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్‌లపై ఇప్పటికే సెబీకి అనేక ఫిర్యాదులు అందాయి. ఆ తర్వాత గ్యులేటర్ దీనిపై ఇన్వెస్టర్లను హెచ్చరించింది. ప్లాట్‌ఫారమ్‌లు ఎఫ్‌పిఐతో అనుబంధంగా ఉన్నాయని తప్పుడు క్లెయిమ్స్ చేస్తున్నట్లు వెలుగులోకి రావడంతో సెబి ఇన్వెస్టర్లను వీటికి దూరంగా ఉండాలంటూ అప్రమత్తం చేస్తోంది. భారతీయ ఇన్వెస్టర్లకు సెక్యూరిటీస్ మార్కెట్‌లో పెట్టుబడులకు సంబంధించి ఎఫ్‌పిఐలకు ఎలాంటి సడలింపు ఇవ్వలేదని రెగ్యులేటర్ స్పష్టం చేసింది.

## డెట్ మార్కెట్లోకి రూ.18,500 కోట్ల ఎఫ్‌పిఐలు


**ముంబై, ఫిబ్రవరి 28:** ఫిబ్రవరి నెల 23వ తేదీ నాటికి చూపించిన డేటా ఆధారంగా భారత్ డెట్ (రుణ) మార్కెట్లోకి విదేశీ పెట్టుబడిదారులు రూ.18,500 కోట్లకుపైగా పెట్టుబడులు పెట్టారు. త్వరలో భారత ప్రభుత్వ బాండ్లను జెపి మోర్గాన్ ఇండెక్స్‌లో చేర్చనున్న నేపథ్యంలో ఎఫ్‌పిఐల విలువ పెరిగినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. దీంతో 2024లో ఎఫ్‌పిఐల మొత్తం పెట్టుబడి రూ.38,426 కోట్లకు చేరుకుంది. జనవరిలో భారత డెట్ మార్కెట్లోకి రూ.19,836 కోట్ల పెట్టుబడులు రాగా, ఇది ఆరు సంవత్సరాల కంటే ఎక్కువ నెలవారీ ఇన్‌ఫ్లోగా నిలిచింది. గతంలో 2017జూన్‌లో ఇన్‌ఫ్లో రూ.25,685 కోట్లుగా నమోదైంది. అలాగే సమీక్ష కాలంలో విదేశీ ఇన్వెస్టర్లు ఈక్విటీల నుంచి రూ.424 కోట్లను వెనక్కి తీసుకున్నారు. దీనికి ముందు జనవరిలో రూ.25,743 కోట్లను ఉపసంహరించుకున్నట్లు డేటా చూపించింది. జూన్ 2024నుంచి జెపి మోర్గాన్ ఎమర్జింగ్ మార్కెట్ ఇండెక్స్‌కు భారతప్రభుత్వ బాండ్లను యాడ్ చేస్తుందని గత యేడాది ప్రకటించింది. దీంతో భారతీయ బాండ్‌లను విదేశీ పెట్టుబడిదారులకు మరింత అందుబాటులోకి తెస్తుందని,




రూపాయిని బలపరిచే అవకాశం ఉందని, తద్వారా ఆర్థిక వ్యవస్థకు బలం చేకూరుతుందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. అలాగే భారత మార్కెట్ వృద్ధి కూడా సానుకూలంగా ఉండడంతో విదేశీపెట్టుబడిదారులు దేశీయడెట్ మార్కెట్లలో డబ్బును ఇంజెక్ట్ చేస్తున్నారు. గత యేడాది డిసెంబరులో డెట్ మార్కెట్లో ఇన్‌ఫ్లో రూ.18,302కోట్లు, నవంబర్‌లోరూ.14,800 కోట్లు, అక్టోబర్‌లో రూ.6,381 కోట్లుగా ఉంది. 2023లో మొత్తం ఎఫ్‌పిఐల ప్రవాహాలు ఈక్విటీలలో రూ.1.71లక్షల కోట్లుగా, డెట్ మార్కెట్లలో రూ.68,663 కోట్లుగా నమోదయ్యాయి. వీరంతా కలిసి కేపిటల్ మార్కెట్లోకి 2.4 లక్షల కోట్ల రూపాయలను ఇన్వెస్ట్ చేశారు.

## ఒకటి కంటే ఎక్కువ డీమ్యాట్ ఖాతాలు ఉండొచ్చు..

**ముంబై, ఫిబ్రవరి 28:** స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టేందుకు డీమ్యాట్ తప్పనిసరి. అయితే ఓ వ్యక్తి ఎన్ని ఖాతాలు కలిగి ఉండాలి అని చాలా మందికి డౌట్ వస్తుంది. ఇలా చేయడం వల్ల తారసపడే లాభనష్టాలు గురించి అంతగా అవగాహన ఉండదు. ఈ విషయంపై పూర్తి వివరాలు తెలుసుకుందా. విపరీతంగా పుట్టుకొస్తున్న ఇన్వెస్ట్‌మెంట్ యాప్‌లు, సులభతర ఇంటర్నెట్ యాక్సెస్ కారణంగా స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ చాలా సింపుల్‌గా మారిపోయింది. తద్వారా డీమ్యాట్ ఖాతా ద్వారా ఆన్‌లైన్‌లోనే స్టాక్‌లు, ఇతర సెక్యూరిటీలను కొనుగోలు చేసేందుకు అవకాశం లభించింది. దీంతో మార్కెట్లో పెట్టుబడి పెట్టే రిటైల్ ఇన్వెస్టర్ల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. ఓ వ్యక్తికి ఒకటి కంటే ఎక్కువ బ్రోకర్లతో డీమ్యాట్ ఖాతాలు ఉండవచ్చు. అయితే ఒక డిపాజిటరీ పార్టిసిపెంట్‌కు ఒక డీమ్యాట్ ఖాతాను మాత్రమే నిర్వహించే అధికారం ఉంటుంది. ఒకే ఖాతా ఉంటే స్టాక్‌లు, మ్యూచువల్ ఫండ్‌లు, ఇటిఎఫ్‌లు, బాండ్స్‌లో ట్రేడింగ్ సహా పెట్టుబడి పెట్టడానికి ఒకేచోట అవకాశం లభిస్తుంది. ఒక వ్యక్తి ఒక పాన్ కార్డ్ కలిగి ఉండడానికి అనుమతి ఉంది. అయితే దాన్ని ఉపయోగించి రెండు లేదా అంతకంటే ఎక్కువ డీమ్యాట్ ఖాతాలను తెరవవచ్చు. కొనుగోలుచేసే లేదా విక్రయించే అన్ని సెక్యూరిటీలు పాన్‌కార్డ్‌కి కనెక్ట్ చేయబడతాయి. ఎక్కువ సంఖ్యలో డీమ్యాట్ ఖాతాలు ఉండడంవల్ల అనేక లాభాలు, నష్టాలు కూడా ఉన్నాయి. ఎక్కువ ఖాతాలు ఉండడం




వల్ల సమర్థవంతమైన పోర్ట్‌ఫోలియో విభజనకు అవకాశంలభిస్తుంది. దీర్ఘకాలిక, స్వల్పకాలిక పెట్టుబడుల కోసం ప్రత్యేక అకౌంట్స్ వినియోగించుకోవచ్చు. తరచూ జరిపే ట్రేడింగ్ వంటి విభిన్న కేటగిరీలు, పెట్టుబడిల కోసం సపరేట్ పోర్ట్ ఫోలియోను క్రియేట్ చేసుకోవచ్చు. ఐపిఒల కేటాయింపు వంటి సందర్భాల్లో ఇవి ఎంతగానో ఉపయోపడతాయి. వివిధ బ్రోకర్లు అందించే పరిశోధన నివేదికల ప్రయోజనాన్ని పొందవచ్చు. వార్షిక ఖాతా నిర్వహణకు ఎక్కువ ఛార్జీలు వెచ్చించాల్సి రావడం ప్రధాన నష్టంగా చెప్పుకోవచ్చు.

## విప్రో నోకియా నుంచి 5జి ప్రైవేటు నెట్‌వర్క్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** సాఫ్ట్‌వేర్‌సేవల్లో అగ్రశ్రేణి కంపెనీగా ఉన్న విప్రో, ఫిన్‌ల్యాండ్ టెలికాం గేర్‌మేకర్ నోకియాకంపెనీలు రెండూ కూడా దేశంలోఏ ప్రైవేటు వైర్‌లెస్ నెట్‌వర్క్ ఏర్పాటుకు ఒప్పందంచేసుకున్నాయి. ఈ రెండు కంపెనీల సౌజన్యంతో 5జి ప్రైవేటు వైర్‌లెస్ నెట్‌వర్క్ ఏర్పాటవుతుంది. సంస్థాలు, వాణిజ్య కార్పొరేట్‌లకు 5జి ప్రైవేటు వైర్‌లెస్‌ను సరఫరాచేయడంతోపాటు అందుకు అనుగుణమైన వాణిజ్యవ్యవస్థను కూడా ఏర్పాటు చేసుకుంటాయి. నోకియా నెట్‌వర్క్ నైపుణ్యం విప్రో వ్యూహాత్మ వాణిజ్యం టెక్నాలజీ, కనెక్టివిటీ సామర్థ్యాలు ఈ టైఅప్ ద్వారా మరింత బలపడతాయని విప్రో విభాగం దళపతి జో డేబెక్కర్ అన్నారు. ప్రాథమికంగా వివిధ రంగాల పారిశ్రామిక యాజమాన్యాలకు పరిమిత నెట్‌వర్క్‌లను ఏర్పాటుచేస్తామని రెండుకంపెనీలు సంయుక్తంగా ప్రకటించాయి. భారత్‌లో 5జి నెట్‌వర్క్‌ను ప్రయోగాత్మకంగా రెండు కంపెనీలు ప్రారంభించాయి.




రెండు కూడా ప్రైవేటు నెట్‌వర్క్‌లోనే ఉన్నాయి. ఇపుడు వీటికి తోడు విప్రో నోకియా టైఅప్ అయి మొత్తం రంగ ప్రవేశం చేస్తే రానున్న కాలంలో ఈ రెండు కంపెనీల జాయింట్ 5జి మార్కెట్ లీడర్ అవుతుందన్న అంచనాలు ఎక్కువగా ఉన్నాయి.

## సిబ్బంది నైపుణ్యాలపై కంపెనీల ఫోకస్: లింక్డ్‌ఇన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** భారత కంపెనీలు తమ ఉద్యోగుల నైపుణ్యాల పెంపుదలపై దృష్టిసారించినట్లు లింక్డ్‌ఇన్ పేర్కొంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వర్క్‌ప్లేస్‌లను పునర్నిర్మించడంతో 90శాతం భారతీయ కంపెనీలు 2024లో తమ ఉద్యోగుల నైపుణ్యాలను పెంచడానికి ప్లాన్ చేస్తున్నాయని లింక్డ్‌ఇన్ 'వర్క్‌ప్లేస్ లెర్నింగ్ రిపోర్ట్' పేర్కొంది. సర్వేలో పాల్గొన్న 50శాతం కంటే ఎక్కువ కంపెనీలు తమ ఉద్యోగుల కోసం ఆన్‌లైన్ శిక్షణ, అభివృద్ధి కార్యక్రమాలను అందచేస్తామని చెప్పాయి. అలాగే దేశంలోని 48శాతం నిర్వాహకులు తమ ఉద్యోగులకు కెరీర్ పురోగతిని సాధించడానికి అవసరమైన అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఉద్యోగ భద్రత కోసం దాదాపు 54శాతం సంస్థలు జెన్ ఏఐ సాధనాలతో ప్రయోగాత్మకంగా చేసే అవకాశాలను అందిస్తున్నాయి. నివేదిక ప్రకారం, కంపెనీలు ఏఐ నైపుణ్యం మాత్రమేకాకుండా సాఫ్ట్ స్కిల్స్ నేర్చుకునే సామర్థ్యం ఉన్న అభ్యర్థులకు విలువ ఇస్తున్నాయి. ముఖ్యంగా కంపెనీలకు మేనేజర్లను నియమించుకోవడంలో సాఫ్ట్ స్కిల్స్ చాలా కీలకంగా ఉంది. ప్రస్తుతం అన్ని వ్యాపారాల్లో కూడా ఏఐని తీసుకొస్తుండడం వల్ల టెక్ నైపుణ్యాల కోసం డిమాండ్ పెరుగుతుంది. నివేదిక



పేర్కొన్న దాని ప్రకారం, నైపుణ్యాలపరంగా సాంకేతిక, సాఫ్ట్ స్కిల్స్ రెండింటికీ స్పష్టమైన అవకాశాలు ఉన్నాయి. ఏఐ యుగంలో ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగాల నైపుణ్యాలు 2030 నాటికి 68శాతం మార్పులు చెందుతాయని, సంస్థల్లో విజయం సాధించడానికి టెక్నికల్, సాఫ్ట్ స్కిల్స్ రెండింటినీ నేర్చుకోవడంపై ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు.

## అయిదు కంపెనీల ఇన్వెస్టర్లకు ఇపిఎస్ అలర్ట్!

**ముంబై, ఫిబ్రవరి 28:** గడచిన యేడాది కాలంగా అంతర్జాతీయ రాజకీయ, ఆర్థిక పరిస్థితులు ఐటి సేవల రంగంలో పెను భూకంపాన్ని సృష్టించింది. ఈ రంగంలో ఉపాధి పొందుతున్న లక్షల మంది ప్రత్యక్షంగా, కోట్ల మంది పరోక్షంగా ప్రభావితం అవుతున్నారు. ఈ క్రమలో దేశీయ దిగ్గజ ఐటి కంపెనీల్లో కూడా మందగమనం ఆవరించింది. చాలా కంపెనీలు కొత్త ప్రాజెక్టులు లేక మార్జిన్ల ఒత్తిడిని ఎదుర్కొంటుండగా, మరో పక్క వాటికి ఉన్న పాత ప్రాజెక్టులు సైతం చేజారిపోతున్నాయి. దీంతో కంపెనీలు కొత్త రిక్రూట్‌మెంట్లను దాదాపుగా నిలిపివేశాయి. ఉన్న టెక్కీలను ఎలా తగ్గించాలా అని ఆలోచిస్తున్నాయి. పైగా వేల మంది ప్రాజెక్టులు లేక కొత్త అవకాశాలు రాక బెంచ్‌పై బిక్కుబిక్కుమంటూ ఉద్యోగాల వేట కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో టిసిఎస్, విప్రో, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్, టెక్ మహీంద్రా కంపెనీల షేర్లలో పెట్టుబడులు పెట్టిన వారిలో కూడా గుబులు మొదలైంది. దేశంలోని ఈఐదు అగ్రశ్రేణి టెక్ కంపెనీల ఈక్విటీ షేర్లకు ఎర్నింగ్ ఫర్ షేర్ల గత 12 నెలల కాలంలో 4-27శాతం తగ్గడం చాలా మందిలో ఆందోళనలు కలిగిస్తున్నాయి. ప్రస్తుత డౌన్‌గ్రేడ్ సైకిల్ ప్రారంభంలో ఉన్న అధిక అంచనాలు, ఇప్పటికే అంతర్నిర్మిత రికవరీ ఆశల కారణంగా ప్రస్తుత 12 నెలల ఫార్వర్డ్ ఎర్నింగ్ వృద్ధి అంచనాలు గత ఇన్‌ఫ్లెక్షన్ పాయింట్ల కంటే ఎకునకవగా 11-55 శాతం వద్ద ఉన్నాయని జెఎం ఫైనాన్షియల్ తెలిపింది. దీనికి తోడు ప్రస్తుత ఆదాయ వృద్ధి గత సంవత్సరం ఫార్మార్డ్ అంచనాల కంటే చాలా తక్కువగా ఉంది. ఇది




టిసిఎస్, విప్రోలకు 2013-17 కాలం మాదిరిగానే కనిపిస్తోందని, నిరంతర ప్రతికూల ఆదాయాలు ఆశ్చర్యకరంగా తక్కువ స్టాక్ రిటర్న్‌కి దారితీసిందని బ్రోకరేజ్ సంస్థ తెలిపింది. ఇన్ఫోసిస్ ఎర్నింగ్ పర్ షేర్ 12 నెలల ఫార్వర్డ్ ఎర్నింగ్స్ వృద్ధి అంచనా ప్రస్తుతం 11శాతంగా ఉందని కూడా తెలిపింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.